


రష్యా విప్లవం
భారత స్వాతంత్ర్య సంగ్రామం
రూ॥160/- పేజీలు:195
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


జిఎస్‌టి ప్రక్షాళన చేయమని ఏనాడో చెప్పాం
గుజరాత్ సిఎం హోదాలో మోదీ జిఎస్‌టిని వ్యతిరేకించారు
చివరకు మా సలహాలే పాటించాల్సి వచ్చింది
ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడి

05


సంపుటి 28, సంచిక: 76 | శుక్రవారం | 5-09-2025 | హైదరాబాద్

Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12 | వెల రూ. 5.00


## తెలంగాణలో వర్షనష్టం
# రూ.5018 కోట్లు

**జాతీయ విపత్తుగా పరిగణించి తక్షణ ఆర్థిక సాయం చేయండి**

- కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం వినతి
- కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలో వరదలు భారీ విధ్వంసం సృష్టించాయని వివరణ



ప్రజాపక్షం/హైదరాబాద్

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రాథమిక సర్వే ప్రకారమే రూ. 5018.72 కోట్ల మేర చోటు చేసుకున్న భారీ నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరింది. న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిఅమిత్ షా అధికారిక నివాసంలో కలసి పూర్తి వివరాలతో

తరువాయి 2లో

## 2027 డిసెంబర్ 9లోగా
# ఎస్ఎల్‌బిసి పూర్తి



- అదే రోజు రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలి
- గ్రీన్ ఛానల్ ద్వారా నిధులిచ్చేందుకు సిద్ధం
- ఒక్కరోజు కూడా పనులు ఆలస్యం కావొద్దు
- పనుల పునరుద్ధరణపై సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఎస్ ఎల్ బి సి కేవలం నల్లగొండ జిల్లాకే కాకుండా తెలంగాణకు అత్యంత కీలకమని, 2027 డిసెంబరు 9వ తేదీ లోగా ఎస్ఎల్‌బిసిని పూర్తి చేయాలని, అదే రోజు తెలంగాణ ప్రజలకు ఎస్ఎల్‌బిసిని అంకితం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బిసి పనులకు గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావడానికి వీలు లేదన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్ల ఇవ్వడానికి ఎస్ఎల్‌బిసిలో అవకాశం ఉందని, శ్రీశైలం నుంచి అక్కంపల్లి రిజర్వాయర్ వరకు ఉన్న సమస్యలపై తక్షణమే సంచారం ఇవ్వాలని, ఒక్క సమావేశం లోనే

తరువాయి 2లో

## 47 శాతం మంత్రులపై
# క్రిమినల్ కేసులు



- దేశంలో 643 మంది మంత్రుల్లో 174 మందిపై తీవ్రమైన నేరారోపణలు
- మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు
- దేశంలోని అత్యంత ధనిక మంత్రి టిడిపికి చెందిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**న్యూఢిల్లీ :** దేశంలోని దాదాపు 47 శాతం మంది మంత్రులు క్రిమినల్ కేసులు ఉన్నాయి. వాటిలో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫారమ్స్ (ఎడిఆర్) తన విశ్లేషణలో తెలిపింది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, తీవ్రమైన నేరారోపణలపై 30 రోజులు అరెస్టు చేయబడిన మంత్రులను తొలగించాలని కోరుతూ కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వాత ఎడిఆర్ ఈ నివేదికను బహిర్గతపర్చడం గమనార్హం. అదే విధంగా దేశంలోని 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు అని తెలిపింది. 30 అసెంబ్లీలలో 11 మంది మంత్రులు బిలియనీర్‌గా ఉన్నారు. దేశంలోని అత్యంత ధనవంతుడైన మంత్రిగా టిడిపికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని నిలిచారు. ఆయన లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తనకు

తరువాయి 12లో

# అండగా ఉంటాం

- వరద బాధితులకు న్యాయం చేస్తాం
- చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డిలో వరద రావడం దురదృష్టకరం : సిఎం రేవంత్‌రెడ్డి
- కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో పర్యటన

ప్రజా పక్షం/ నిజామాబాద్/కామారెడ్డి

వరద బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డి జిల్లాను వరద ముంచెత్తిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల వరద బీభత్సంతో ప్రజలు కోలుకోలేనంతగా దెబ్బతీసిందని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,

తరువాయి 2లో



## చెట్ల నరికివేత వల్లే
# విపత్తులు

- అభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యం పాటించాలి
- ఆకస్మిక భారీ వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో 'మీ వైఖరి' స్పష్టం చేయండి
- కేంద్రం, ఎన్‌హెచ్ఎఐ, ఇతరులకు 'సుప్రీం' నోటీసులు




**న్యూఢిల్లీ :** హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలలో గతంలో మునుపెన్నడూ లేనిరీతిలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడినటువంటి సంఘటనలను పరిగణనలోనికి తీసుకున్న సుప్రీంకోర్టు గురువారం వీటి నివారణ విషయంలో కేంద్రం, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, ఇతరుల వైఖరిని కోరింది. 'అక్రమంగా చెట్లను నరికివేయడం వల్లే విపత్తులకు దారితీసింది' అని వ్యాఖ్యానించింది. అభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను పాటించాలని ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ), హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, పంజాబ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసింది. 'ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో మునుపెన్నడూ లేని రీతిలో కొండచరియలు విరిగిపడటం, వరదలను చూశాం. మీడియా కథనాల ప్రకారం వరదల్లో భారీ మొత్తంలో కలప ప్రవహిస్తున్నట్లు కనిపిస్తోంది. అక్రమంగా చెట్ల నరికివేత జరిగిందని అర్థం అవుతోంది. అందువల్ల ప్రతివాదులకు నోటీసులు జారీచేయండి' అని ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ చెప్పారు. పిటిషనర్ అనామిక రాణా తరపున వాదనలు వినిపించేందుకు న్యాయవాదులు ఆకాష్ వశిష్ఠ, శుభం ఉపాధ్యాయ్‌లకు ధర్మాసనం

తరువాయి 12లో

## ఎఫ్ఆర్‌ఎంబి నిధుల్లో
# మినహాయింపునివ్వండి

- తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం చేయండి
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్, దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఎఫ్ఆర్‌బిఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. న్యూఢిల్లీలో గురువారం కేంద్రమంత్రిని వారు కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30 వేల కోట్లు, ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9 వేల కోట్లు అంచనా వేశామన్నారు. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని, ఈ ప్రోగ్రాంను పరిశీలించి మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని వారు కోరారు. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారని, ఎస్ఈఈపిఈసి డేటా ప్రకారం 56.33 శాతం మంది వెనుకబడిన తరగతులు, 17.43 శాతం మంది

తరువాయి 2లో



## బిజెపిని గద్దె దించేందుకు
# ఏకమవుదాం

**సిపిఐ ఒడిశా రాష్ట్ర మహాసభల్లో డి.రాజా**

**భువనేశ్వర్:** సిపిఐ ఒడిశా రాష్ట్ర మహాసభలు గురువారం రాజధాని భువనేశ్వర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. భారీ ర్యాలీతో, బహిరంగ సభతో మహాసభల వేదిక అరుణ శోభను సంతరించుకుంది. సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ బిజెపిని గద్దె దించేందుకు ఏకమవుదామని పిలుపునిచ్చారు. ప్రజల హక్కులు, జీవనోపాధి, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం పోరాటాలను ఉధృతం చేయాలని వక్కాణించారు. బిజెపి కబంధ హస్తాల నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలని... రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడుకోవాలని రాజా పిలుపునిచ్చారు. బీజేపీ దుష్పరిపాలనకు తెర దించేందుకు ప్రజలు ఏకం కావాలని, ఒడిశాలో నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించాలని వక్తలు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు విజయ్ జీనా బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్‌జీత్ కౌర్, పల్లబీ సేన్ గుప్తా, రామకృష్ణ పాండా, రాష్ట్ర కార్యదర్శి ఆశీష్ కనుంగో, సీనియర్ నేత నారాయణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు భారీ ర్యాలీని నిర్వహించారు.

## రోబోటిక్ టెక్నాలజీతో
# వరదలకు చెక్



- వరద నీటి కాలువల్లో పూడికతీత
- సర్కిల్ - 12 మెహిదిపట్నంలో ప్రయోగత్మకంగా ప్రారంభం
- త్వరలోనే అన్ని సర్కిళ్లలో అమలుకు సన్నహాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

వర్షాకాలంలో హైదరాబాద్ మహానగరంలో తరచుగా తలెత్తే వరదలు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు మహానగర పాలక సంస్థ (జిహెచ్‌ఎంసి) వినూత్నమైన రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి డ్రెయిన్‌ల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ నేతృత్వంలో సర్కిల్12లో ప్రారంభించారు. నగరంలో పెరుగుతున్న మౌలిక వసతుల నిర్వహణకు సాంకేతికతను జోడించి ఈ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని జిహెచ్‌ఎంసి లక్ష్యంగా నిర్దేశించుకుంది. వరదనీటి కాలువల్లో చెత్తాచెదారం, పూడిక నిలిచిపోవడం వల్ల వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను అధునాతన సాంకేతికతతో పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి నిర్ణయించింది. ఈ కొత్త విధానం ద్వారా మనుషులు దిగకుండానే డ్రెయిన్‌లను శుభ్రం చేయవచ్చు, దీనివల్ల కార్మికుల భద్రత కూడా పెరుగుతుంది. అధునాతన సిసిటివి కెమెరాలున్న రోబోటిక్ యంత్రాలు ఈ పనులను సమర్థంగా నిర్వహిస్తాయి. మెహిదిపట్నం ఎన్‌ఎండిసి జంక్షన్‌లో బుధవారం రాత్రి జరిగిన ఈ పైలట్ ప్రాజెక్ట్ పనులను చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ)

తరువాయి 2లో

## మణిపూర్‌లో
# త్రైపాక్షిక ఒప్పందం

- ప్రభుత్వంతో కుకీ-జో గ్రూపులు అవగాహన ఇకపై పరస్పర దాడులు,హత్యలకు పాల్పడకూడదు
- శిబిరాలు తరలింపు,ఆయుధాల స్వాధీనం
- హైవే-2 తెరిచేందుకు కెజెడ్‌సి నిర్ణయం

**వచ్చేవారం మణిపూర్‌లో మోదీ పర్యటన!**

**న్యూఢిల్లీ:** తెగలమధ్య హింసాకాండ,గృహదహనాలతో అట్టుడికిపోయిన మణిపూర్‌లో 27 నెలల తర్వాత శాంతి సాధన యత్నాల్లో భాగంగా ప్రధానమైన కుకీ-జో గ్రూపులమధ్య రాష్ట్ర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. కేంద్ర హోంవ్యవహారాలశాఖాధికారుల సమక్షంలో ఒప్పందంపై గురువారం సంతకాలు జరిగాయి. మణిపూర్ ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు, దానిని యదాతథంగా కొనసాగించేందుకు ఈ ఒప్పందంలో నిబంధనలు

తరువాయి 12లో

# రెండు రోజుల్లో జిపిఒ సేవలు


**శుక్రవారం నియామకపత్రాలు అందజేత : మంత్రి పొంగులేటి**

ప్రజాపక్షం/హైదరాబాద్

రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించేందుకు గ్రామపాలనాధికారుల (జిపిఒ) సేవలు ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జిపిఒలకు నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార

తరువాయి 2లో

చలో చండీఘడ్



**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)**
**25వ కాంగ్రెస్**
**21-25 సెప్టెంబర్, 2025**
**చండీఘడ్ (పంజాబ్)**

(సిపిఐ మొదటి కాంగ్రెస్ – 6వ పేజీలో)

# ప్రపంచం
WORLD NEWS

## జమైకాలో వరుసగా మూడోసారి 'లేబర్‌పార్టీ' విజయం



**కింగ్‌స్టన్:** ఉత్తర అమెరికా కరేబియన్ సముద్ర ద్వీపదేశం జమైకాలో లేబర్‌పార్టీ నాయకుడు, ప్రధానమంత్రి ఆండ్రూ హోల్నెస్ వరుసగా మూడోసారి ఎన్నికల్లో విజయం సాధించారు. సామ్రాజ్యవాద దాదులమధ్య అవినీతి, అసమానతలు, ఆర్థిక సమస్యలతో అతలాకుతలమవుతున్న జమైకాలో గురువారం ఎన్నికల ప్రాథమిక ఫలితాలు వెలువడ్డాయి. అధికార లేబర్‌పార్టీకి 34 సీట్లు లభించాయి. ప్రతిపక్ష పీపుల్స్ నేషనల్ పార్టీ 28స్థానాలు దక్కించుకుంది. దేశంలో 20 లక్షలమంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. సెనేట్‌లో ఉన్న మొత్తం 21స్థానాలకుగాను 13మందిని అధికారపార్టీ నాయకులు ఎంపిక చేస్తే మిగిలిన ఎనిమిదిమందిని ప్రతిపక్షం ఎంపిక చేసుకుంటుంది. లేబర్‌పార్టీ పాలనలో గతంకంటే హింస తగ్గింది. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని లేబర్‌పార్టీ ప్రజలకు, కార్మికులకు హామీ ఇచ్చింది.

# చైనా విక్టరీ డే పరేడ్ చూశా

అమెరికాపై జిన్‌పింగ్ కుట్ర చేస్తున్నారు : ట్రంప్ ఆరోపణ

రష్యా-చైనా ఖండన

**వాషింగ్టన్:** చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి అమెరికాపై కుట్ర చేస్తున్నారని డోనాల్డ్‌ట్రంప్ ఆరోపించారు. చైనా తియాన్‌మెన్‌స్క్వేర్‌వద్ద జరిగిన 80వ వార్షికోత్సవ వేడుకలను తాను చూశానని ధ్రువీకరించారు. ట్రంప్ ఆరోపణలను రష్యాప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ కొట్టిపారేసింది. ట్రంప్ వ్యాఖ్యలు పరిహాసాస్పదంగా ఉన్నాయని, నవ్వుపుట్టిస్తున్నాయని తోసిపుచ్చింది. అమెరికాపై కుట్రచేసేంత పర్యలేమీ తమ రెండు దేశాలమధ్య లేవని స్పష్టం చేసింది. బుధవారం బీజింగ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన చైనా 80వ విజయోత్సవ వేడుకల గురించి అంతకు ముందురోజు పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు. ఆ తర్వాత తన సొంత ట్రూత్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, రెండో ప్రపంచయుద్ధం ముగింపదంలో మద్దతు ఇచ్చిన అమెరికాకు చైనా ఎలాంటి క్రెడిట్ ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రష్యా, ఉత్తర కొరియా దేశాల నాయకులు పుతిన్, కిమ్ సహ ఇతర దేశాల నాయకుల సమక్షంలో చైనా ప్రదర్శించిన ఆయుధ,సైనికశక్తిని తాను పట్టించుకోవడంలేదని, తనకు అదేమీ ఆందోళన కలిగించలేదని అన్నారు. పుతిన్, కిమ్‌లతో కలిసి జిన్‌పింగ్ అమెరికాపై కుట్ర చేస్తున్నారన్నారు. "మీరు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నందువల్ల వారికి (పుతిన్,కిమ్) కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయండి" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. బీజింగ్‌కు వేలమైళ్లదూరంలో వేరే ఖండంలో ఉన్న ట్రంప్ చైనా సైనిక బలప్రదర్శన పరేడ్‌పై పూర్తి దృష్టి పెట్టారు. ఇదే విషయం ఆయన సోషల్ మీడియాలో చెబుతూ, "నేను ఈ పరేడ్‌ను చూశానని వారు (చైనా) ఆశపడ్డారు, నేను ఈ పరేడ్ చూశాను" అని మాత్రమే చెప్పారు తప్ప పరేడ్‌పై ఎలాంటి వర్ణనలూ చేయలేదు. గడచిన వంద సంవత్సరాలుగా అమెరికా మద్దతుతో కొనసాగిన ఆధిపత్యానికి విరుద్ధంగా మరో సరికొత్త ప్రపంచశక్తి ఎదుగుతోంది" అని ఈ సందర్భంగా అమెరికా మీడియా వ్యాఖ్యానించింది. చైనాలో ఈనెల మూడోతేదీ జరిగిన జపాన్ ఫాసిజంపై విజయోత్సవ వేడుకలకు ఉత్తర కొరియా, రష్యా అధ్యక్షులను ఆహ్వానించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఆగస్టు 31వ తేదీ నుండి వరుసగా నాలుగురోజులపాటు చైనాలో పలుదేశాల నాయకులు ఎస్‌సిఒ సదస్సులో, చైనా 80వ విజయోత్సవ వేడుకల్లో పాల్గొని సందడి చేయడం అమెరికాకు కంటగింపుగా మారింది. ఇప్పటివరకు అన్ని దేశాలపై సుంకాలభారాలు మోపి భారత్ సహా అనేకదేశాలను ట్రంప్ దూరం చేసుకుంటున్నారని స్వదేశంలోనే ట్రంప్‌కు ఎదురుగాలి మొదలైంది. వారం క్రితం చేసిన ఒక సర్వేలో ట్రంప్ సుంకాలు, వలస విధానాన్ని 60 శాతం ప్రజలు వ్యతిరేకించారు. ఎన్నికల తర్వాత పదవీకాల ఆరంభంలో ట్రంప్‌కు ఈ విషయాల్లో ప్రజానుకూలత ఇప్పటికంటే తలకిందులుగా ఉండేది. అమెరికా అపీల్స్ కోర్టు కూడా ఇటీవల ట్రంప్‌కు ఇష్టానుసారంగా దేశాలపై సుంకాలు విధించే న్యాయపరమైన హక్కులేదని స్పష్టం చేసింది. దీనికితోడు సుప్రీంకోర్టులో ఈ తీర్పును సవాలు చేయడానికి, తాత్కాలికంగా ఈ సుంకాలను కొనసాగించడానికి కూడా వెసులుబాటు కలిగించింది. కానీ ట్రంప్ మాత్రం విదేశీ శక్తులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే కోర్టులో తనపై కేసులు విచారణకు వచ్చాయని విమర్శించారు.



**దౌత్యబంధాల వృద్ధికి తృతీయపక్షాన్ని లక్ష్యంగా చేసుకోం : చైనా వివరణ**

ప్రపంచదేశాలతో దౌత్యసంబంధాలను వృద్ధి చేసుకోవడానికి మూడోపక్షాన్ని తామెప్పుడూ లక్ష్యంగా పెట్టుకోమని చైనా ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి చైనా తమ దేశంపై కుట్ర చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ చేసిన విమర్శలపై చైనా విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ స్పందించారు. బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా చైనా ప్రజాప్రతిఘటన విజయం, ఫాసిస్టు వ్యతిరేక ప్రపంచ విజయం 80వ వార్షికోత్సవాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా పలుదేశాల నాయకులను చైనా ఆహ్వానించిందని ఆయన వివరణ ఇచ్చారు. గతచరిత్రను జ్ఞాపకం చేసుకోవడానికి, ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడానికి, శాంతిని మరింత వెలికితీసేందుకు వీలుగా శాంతికాముక దేశాలను, ప్రజలను ఈకార్యక్రమాల్లో పాల్గొనవల్సిందిగా ఆహ్వానించాం తప్పా, ఇతర దేశాలతో సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి తృతీయపక్షాన్ని ఏనాడూ చైనాదేశం లక్ష్యంగా చేసుకోదని జియాకున్ వివరణ ఇచ్చారు.

**పెంటగాన్ కేంద్రం పునర్వ్యవస్థీకరణ...** ఆయాలో అగ్రదేశాలు మూడూ ఒకే వేదిక మీదకు చేరడంతో ట్రంప్‌లో భయం ఏర్పడింది. అమెరికా రక్షణవ్యూహాలలో మార్పులు తీసుకురావాలని పెంటగాన్‌లోని సైనిక ప్రధాన కార్యాలయానికి ఆదేశాలు జారీచేశారు. అమెరికా రక్షణమంత్రి పీటర్ హెగ్సెత్ కూడా ఈవిషయం ధ్రువీకరించారు. ఐతే ఇవేమీ యుద్ధ సన్నాహాలు కాదని, వ్యవస్థీకృతమైన ఆధునిక మార్పులకు సంబంధించినవేనని చెప్పారు. పెంటగాన్ కేంద్రం వైఖరి ప్రపంచంలో అన్నిదేశాల పట్ల ఒకేవిధంగా ఉంటుందన్నారు.

## ట్రంప్ ప్రపంచాన్ని ఉద్ధరించడానికి రాలేదు

రష్యా దౌత్యవేత్త జఖరోవా విమర్శ



**వ్లాదివోస్టోక్:** డోనాల్డ్ ట్రంప్ ప్రపంచాన్ని కాపాడటానికి రాలేదని, పీకల్లోతు ఆపదల్లో కూరుకుపోయిన అమెరికాను కాపాడుకోవడానికే వచ్చాడని రష్యా విదేశీ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా విమర్శించారు. 'టాస్' వార్తా సంస్థకు గురువారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఇంతకు ముందు అమెరికాలో మనం ఒక నాయకుణ్ణి చూశాం, బరాక్ ఒబామా...ఆయనకు ఉచితంగా నోబెల్ బహుమతి లభించింది లేదా బహుమతిగా నోబెల్ లభించింది, అందువల్ల ఆయన ప్రపంచ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని ఇబ్బందుల్లో పడకూడదు, ఆయనకు ప్రపంచ రాజకీయాలపైన ఎలాంటి అవగాహనా లేదన్న విషయం వారికి తెలుసోలేదో లేకపోతే డ్రాగన్ శాంతిదూతచేయడం మంచిదని ఆయన ముందుగానే అనుకున్నారోగానీ ఆ తర్వాత ఇప్పుడు ట్రంప్ వచ్చారు, నిజంగా అమెరికా పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, వారి ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది, దీని గురించి ఇంకా ఎక్కువగా మాట్లాడాల్సిన అవసరం లేదు, అందుకే ట్రంప్ అమెరికాను కాపాడుకోవడానికే వచ్చాడు, అదే ఆయన ప్రధానమైన బాధ్యత తప్ప ప్రపంచ వ్యవహారాలను చక్కబెట్టడంకాదు" అని మరియా జఖరోవా అన్నారు. ఫిలడెల్ఫియా, డెట్రాయిట్‌లోనే కాదు, ఇప్పుడు లాస్‌ఏంజెల్స్‌లో కూడా వీధుల్లో ప్రజలు మరణిస్తున్నారు, ఇది అతిశయోక్తితో చెప్పిన విషయం కాదు, ఆ ఫుటేజీ నేను చూశాను, ఇప్పటికే ఈ విషయంమీద నేను చాలాసమయం కేటాయించా, దీనిపై నా అభిప్రాయాలు కూడా చెప్పేశా, అధికారంలోకి వచ్చాక ట్రంప్ ఉక్రెయిన్‌లో యుద్ధ నివారణను ప్రధాన ఎజెండాగా ప్రకటించారు. ఉక్రెయిన్‌లో పరిస్థితులను కూడా ఆయన చక్కబెడుతున్నాడు, ఆంక్షలు విధించడం, భౌతికంగా ఆయుధ దాడులు చేయడం, చిన్నచిన్న విధింపులు వంటి చర్యల్ని ప్రజాస్వామ్యరక్షణ చర్యలుగా, పెద్ద సాహసోపేత చర్యలుగా మారాయి" అని మరియా జఖరోవా వ్యాఖ్యానించారు. వ్లాదివోస్టోక్‌లో బుధవారం నుండి నాలుగు రోజులపాటు జరుగుతున్న ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆమె పాల్గొంటున్నారు. 70 దేశాల నుండి 4,700 ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

## థాయ్‌లాండ్‌లో రాజకీయ అనిశ్చితి



**బ్యాంకాక్ :** థాయ్‌లాండ్‌లో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది.అధికార ఫూథాయ్ పార్టీ కొత్తగా ఎన్నికలు జరపాలని కోరుతుండగా, ప్రతిపక్షం వ్యతిరేకిస్తున్నది. ప్రధానమంత్రి పేటోంగ్‌టార్న్ కోర్టు తీర్పుతో పదవీచ్యుతురాలు కావడంతో దేశంలో పాలనాశూన్యత భర్తీ చేసేందుకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం థాయ్‌లాండ్ రాజుకు విజ్ఞప్తి చేసింది. పార్లమెంటును రద్దుచేయాలని కోరింది. ఐతే ప్రతిపక్షాలు ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఈనేపథ్యంలో అధికార ఫ్యూథాయ్ పార్టీ 77 ఏళ్ళ వయసుగల మాజీ అటార్నీ జనరల్ చైకాసెమ్‌ను తాత్కాలిక ప్రధానమంత్రి పదవి కోసం రంగంలోకి దింపింది. చైకాసెమ్ గనుక తాత్కాలిక ప్రధానమంత్రిగా గెలిచి ఎన్నికైతే దేశంలో అనివార్యంగా తిరిగి ఎన్నికలు జరుపుతామని శపథం చేసింది. ప్రధాన ప్రతిపక్షం పీపుల్స్‌పార్టీ నాయకుడు నట్ట హఫోంగ్ మాట్లాడుతూ అధికారపార్టీ రెండేళ్ళపాలనలో విఫలమైందని విమర్శించారు. భూమ్‌జైథాయ్ పార్టీ నాయకుడు అనుతిన్ ఛర్న్‌విరకుల్‌ను కొత్త ప్రధానమంత్రిగా నియమించాలని అతిపెద్ద ప్రతిపక్ష పీపుల్స్‌పార్టీ చట్టసభ సభ్యులు కోరుతున్నారు. మరోవైపు పార్లమెంటును రద్దు చేయాలని అధికార ఫ్యూథాయ్ పార్టీ తాత్కాలిక ప్రభుత్వం రాజును కోరింది. ఐతే రాజు పార్లమెంటు రద్దుకు అంగీకరిస్తారా? లేక కొత్త ప్రధానమంత్రి ఎన్నికవైపు మొగ్గుచూపుతారా అనే విషయం ఇంకా తేలవలసి ఉంది. థాయ్‌లాండ్ రాజు మహా వజిరలోంగ్‌కోర్న్‌కు మాత్రమే పార్లమెంటును రద్దుచేసే అధికారం ఉంది.

# భూకంపంవల్ల 5 లక్షలమంది అఫ్గాన్లు నిరాశ్రయులు

బయటపడుతున్న మృతదేహాలు

**కాబూల్ :** అఫ్గానిస్థాన్‌లో సంభవించిన దారుణ భూకంపం తర్వాత నాలుగు రోజులుగా సహాయ బృందాలు కష్టపడి మృతదేహాలను వెలికి తీస్తున్నాయి. భూకంపం సంభవించిన ప్రాంతాలకు వెళ్ళడం కష్టంగా మారినప్పటికీ సహాయబృందాలు ఎలాగో అలా గగనమార్గంలో అక్కడకు చేరుకుని సహాయ చర్యలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి శరణార్థ విభాగం అధిపతి ఫిలిప్పోగ్రాండీ ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ ఈభూకంపంవల్ల దాదాపు 5,00,000 మందిపైగా నిరాశ్రయులైనట్లు తెలియజేశారు. ఇంకా అనేకమంది శిథిల్లాలోనే చిక్కుకుని ఉన్నట్లు భావిస్తున్నామని ప్రపంచ ఆరోగ్యసంస్థ అధికారులు ప్రకటించారు. వీరిలో సజీవులకోసం ముందు గా అన్వేషణ జరుగుతోంది. సహాయబృందాలు కొండరాళ్ళను ఒక్కొక్కటిగా తొలగించి శిథిలాను బయటకు తీస్తున్నాయి. మృతదేహాలు మెల్లగా బయటకు తీస్తూ ఉండటంతో మృతులసంఖ్య మ రింతగా పెరిగే అవకాశం ఉంది. గురువారంనాటికి మృతులసంఖ్య 1470కి చేరుకోగా, గాయపడినవారి సంఖ్య కూడా 3,700కు పెరిగినట్లు తాలిబన్ అధికార వర్గాలు తెలియజేశాయి. నార్‌గర్హర్, లఘ్మన్ రాష్ట్రాలలో కూడా ప్రజలు అధికసంఖ్యలో గాయపడ్డారు. గడచిన ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంటకు 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న అఫ్ఘానిస్థాన్ కునార్ రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. వేలాదిఇళ్ళు ధ్వంసమయ్యాయి.



## రెండు రోజుల్లో జిపిఒ సేవలు
(మొదటి పేజీ తరువాయి)

పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటి వారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని జిపిఒ నియామకంతో నిలబెట్టుకున్నామని ఆయన తెలిపారు. సచివాలయంలో రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఒలుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపిన విఆర్ఒ, విఆర్ఎలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని వివరించారు. జిపిఒల రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత మెరుగౌన సేవలు అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదనే అక్కసుతో విఆర్ఒ , విఆర్ఎ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్యల వల్లన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని వివరించారు.రెవెన్యూ,సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతంతోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని, అందుకే దీనిని దృష్టిలో పెట్టుకుని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. లైసెన్స్డ్ సర్వేయర్లకు మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి అర్హత పరీక్ష నిర్వహించామని, 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నదని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభిస్తామన్నారు.



## వరదలకు చెక్
(మొదటి పేజీ తరువాయి)

సహదేవ్ రత్నాకర్ స్వయంగా పరిశీలించారు.

**రోబోటిక్ డ్రైన్ క్లీనింగ్ ఎలా పని చేస్తుంది..**

ఈ సరికొత్త విధానంలో, అత్యాధునిక సిసిటివి కెమెరాలను అమర్చిన రోబోటిక్ యంత్రాలు ప్రధాన రోడ్ క్రాసింగ్‌లలోని డ్రైన్‌లను శుభ్రం చేస్తాయి. బుధవారం రాత్రి, మెహదీపట్నం ఎన్ఎమ్‌డిసి జంక్షన్‌లో చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) సహదేవ్ రత్నాకర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ యంత్రాలు డ్రైన్‌లలోని అడ్డంకులను ఖచ్చితంగా గుర్తించి, వేగంగా వాటిని తొలగిస్తాయి. దీనివల్ల బురద, చెత్త వంటివి పేరుకుపోకుండా డ్రైనేజ్ వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుంది.

**నగర ప్రజలకు భరోసా..**

ఈ రోబోటిక్ విధానం వల్ల కేవలం డ్రైన్‌ల శుభ్రత మాత్రమే కాకుండా, ప్రజలు, కార్మికుల భద్రతకు కూడా ప్రాధాన్యత లభిస్తుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మ్యాన్‌హోల్స్‌లోకి దిగి శుభ్రం చేసే పద్ధతిలో కార్మికుల భద్రతకు ముప్పు ఉండేది. కానీ ఈ కొత్త టెక్నాలజీతో ఆ ప్రమాదం తొలగిపోతుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిహెచ్‌ఎంసి పరిధిలోని అన్ని సర్కిల్‌లలోనూ ఈ పద్ధతిని అమలు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సాంకేతిక పరిష్కారం వల్ల వర్షాల సమయంలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గి, ట్రాఫిక్ జామ్‌లు, లోతట్టు ప్రాంతాల ముంపు వంటి సమస్యలు చాలావరకు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తులో నగర మౌలిక సదుపాయాల నిర్వహణలో ఒక ప్రధాన మార్పుకు నాంది పలుకుతుందన్నారు.

## అండగా ఉంటాం
(మొదటి పేజీ తరువాయి)

వరదల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, రహదారులు, ప్రాజెక్టులను పరిశీలించేందుకు గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహేడ్‌కు హెలిప్యాడ ద్వారా చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంత్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలంలో పర్యటించారు. ముందుగా లింగంపేట్ మండలం లింగంపల్లి ఖుర్ద్ వంతెన (కేకే వై హైవే)ను సందర్శించి, అక్కడ తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా శాశ్వత వంతెన నిర్మాణానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన బుర్గిద్ద నందు రైతుల పొలాలను పరిశీలించి మహిళా రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై రైతుల సమస్యలు వి ని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో సహాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.

వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, పంటలు, చెరువులు, వాగుల పరిస్థితిని ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా పరిశీలించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మొత్తం పరిస్థితిని సిఎం, మంత్రులకు వివరించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11,500 చొప్పున నష్ట పరిహారం చెల్లించినట్టు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విపత్తు సమయంలో పాలన యంత్రం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందన్నారు.

**తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం**

ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చామని, శాశ్వతపరిష్కా రం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల ను ఆదేశించామన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం అని తెలిపారు. భారీ వర్షాలకు నష్ట పోయిన రైతులకు పంట నష్టపరిహారం అందిస్తామన్నారు.

రోడ్డు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలన్నారు.



అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్టం, గృహ నష్టం, రహదారులు దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించిన కచ్చితమైన వివరాలు పూర్తిస్థాయిలో వరదనష్టాన్ని అంచనా వేయాలి అని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలని సీఎం సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాల కురిసిన భారీ వర్షాలు, వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎం ముందు వివరించారు. ఈ సమావేశాలలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర సలహాదారు షబ్బీర్ అలీ, ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినహాయింపునివ్వండి
(మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్ కులాలు, 10.45 శాతం మంది షెడ్యూల్ తెగల నుంచి ఉన్నారని వివరించారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి వివరించారు. చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయని, ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయని, సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని మల్లు భట్టివిక్రమార్క కేంద్రమంత్రికి తెలియజేశారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందన్నారు. దీంట్లో భాగంగా 105 అత్యాధునిక, సాంకేతికతఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఒక్కో స్కూల్లో 5 నుంచి 12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని, అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయని, తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను అందిస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోందని, ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బిఎం పరిమితుల నుంచి మినహాయించాలని భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే మానవవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయపడుతోందని భావిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసి పూర్తి
(మొదటి పేజీ తరువాయి)

అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి పనుల పునరుద్ధరణపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ జెపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని, కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకోబోమన్నారు. సొరంగం తొవ్వకం లో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవ్లాని సిఎం సూచించారు. ఎస్ ఎల్ బి సి పనులకు నిరంతరాయం గా విద్యుత్ సరఫరా జరగాలని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్ ఎల్ బి సి పూర్తి కావాలని, పనులు ఆగడానికి వీలు లేదని సిఎం సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

## రూ.5018 కోట్లు
(మొదటి పేజీ తరువాయి)

కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.' 2025 ఆగస్టు 25–28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని, ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. భారీ వర్షాలతో రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే 25 శాతం అధికంగా నమోదు కాగా, ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు ఇంకా కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు చోటుచేసుకుందని అని మంత్రులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్‌డిఆర్ఎఫ్, 15 ఎస్‌టిఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు.అయితే, గత 72 గంటల్లో కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు.ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల సర్వే కొనసాగుతోందని మంత్రుల బృందం కేంద్ర మంత్రికి వివరించారు. సర్వే పూరైతే మరింత నష్టం పెరిగే అవకాశాలున్నాయని తెలిపారు.

**గత ఏడాది నిధులను ఇప్పటి వరకు విడుదల కాలేదు :**

గత ఏడాది భారీ వర్షాల కారణంగా ఖమ్మం, పరిసర జిల్లాల్లో రూ.11,713 కోట్ల సహాయం కోరినా, ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి అమిత్‌షాకు తెలిపారు. ఇప్పటీ వరకు కేవలం సాధారణ నిధులే విడుదల కావడంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలనిరాష్ట్ర ప్రభుత్వ బృందం విజ్ఞప్తి చేసింది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని, త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అర్వింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

**మౌలిక సదుపాయాల నష్టాలు**
**(ప్రాథమిక అంచనాల ప్రకారం)**

- రోడ్లు (ఆర్అండ్ బి) – రూ.785.59 కోట్లు.
- ఇంధన శాఖ (విద్యుత్) – రూ.40.73 కోట్లు.
- పంట నష్టం –రూ.236 కోట్లు
- నీటిపారుదల – రూ.655.70 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.377.43 కోట్లు
- వైద్య, ఆరోగ్య శాఖ – రూ.14.84 కోట్లు
- పశుసంవర్ధక శాఖ – రూ.10 కోట్లు
- మున్సిపల్ పరిపాలన – రూ.1025 కోట్లు
- అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం – రూ.1500 కోట్లు
- ఇతర శాఖలు, ప్రభుత్వ ఆస్తులు –రూ.300 కోట్లు
- గృహనిర్మాణ శాఖ – రూ.25 కోట్లు
- మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం – రూ.23.43 కోట్లు.
- **మొత్తం (ప్రాథమిక అంచనాలు)– రూ.5018.72 కోట్లు**



# జనరల్
STATE & REGIONAL NEWS

## యువతను మత్తులోకి దించేలా 'మద్యంపాలసీ'

### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : యువతను మద్యం మత్తులోకి దించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ మద్యం పాలసీ ఉన్నదని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదాయం పెంచుకునే విధంగా విచ్చలవిడిగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వబోతున్నారని ఆరోపించారు. 'మైక్రో బ్రువరీ'ల ఏర్పాటు ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నీరా పాలసీని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. యువతను మద్యం మత్తులో దించి, ఇచ్చిన హామీలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నించేతత్వాన్ని చంపేందుకు ప్రణాళిక వేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు, సంతోష్‌రావులు కెసిఆర్‌ను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, కవిత ఆరోపణలు దురదృష్టకరమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# పేదల పక్షపాతిగా 'సురవరం' చెరగని ముద్ర

### సుధాకర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలి
### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి
### సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



ప్రజాపక్షం/కరీంనగర్ : పేద ప్రజల పక్షపాతిగా కమ్యూనిస్టు పోరాటాలతో సురవరం సుధాకర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గోల్కొండ పత్రికను స్థాపించిన సురవరం ప్రతాపరెడ్డి వారసత్వాన్ని సుధాకర్‌రెడ్డి కొనసాగించారని తెలిపారు. వందల ఎకరాల భూములను పేదవర్గాలకు దారాదత్తం చేసిన త్యాగాల కుటుంబమని కొనియాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్‌ఎఫ్ నాయకునిగా ప్రస్థానం సాగించిన సురవరం సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా రాష్ట్ర, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. కరువు ప్రాంతమైన హుస్నాబాద్‌లో అనేక పోరాటాల్లో ముందున్నారని, కమ్యూనిస్టు పార్టీ అంటేనే పేదల పక్షపాతి అని ఆయన రుజువు చేశారని తెలిపారు. 2017లో పుదుచ్చేరి జాతీయ మహాసభలో ఫాసిస్టు, నియంతృత్వ, మతోన్మాద బిజెపి అని ఆనాడే సుధాకర్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. 2జి స్పెక్ట్రమ్, 77వేల కోట్ల నల్లధనాన్ని స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న విషయాన్ని పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తడంతోనే వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు.

సమాజహితం కోసం పనిచేసిన సురవరం మాజీ ఎమ్మెల్సీ నారదాసు రాజకీయంలో సంపద కోసం కాదు సమాజ హితం కోసం అని భావించి ప్రజల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో బలమైన పోరాటాన్ని సురవరం సుధాకర్ రెడ్డి కొనసాగించిన గొప్ప మానవతావాది అని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. ఆస్తిని, దేహాన్ని దారాత్తం చేసిన గొప్ప కమ్యూనిస్టు మానవతావాది అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సురవరం నైతిక మద్దతు ఇచ్చిన తర్వాతనే మిగిలిన పార్టీలు మద్దతు పలికాయని గుర్తుచేశారు.

**కమ్యూనిస్టు పార్టీలకు సురవరం ఒక వరం :**
భారత కమ్యూనిస్టు పార్టీకి సురవరం సుధాకర్ రెడ్డి ఒక వరం లాంటి వారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. సుధాకర్ రెడ్డి 83 సంవత్సరాల జీవితంలో శ్రామిక, పేద, బడుగు వర్గాల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేశారన్నారు. తుది శ్వాస వరకు పార్టీ సైద్ధాంతికంగా సలహాలు, సూచనలు ఇస్తూ నిబద్ధతగల కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు.

**సురవరం ఆశయ సాధనకు కృషి : ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి**
సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సురవరం సుదాకర్‌రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. పేద ప్రజల కోసం పని చేసే సిపిఐ పార్టీకి బాసటగా ఎల్లప్పుడూ ఉంటానని పేర్కొన్నారు.

**కమ్యూనిస్టుల ఐక్యంతోనే హక్కుల సాధన : సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి**
కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ఉంటే హక్కులను సాధించుకోవచ్చని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్న తరుణంలో సురవరం పార్టీకి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు గొప్ప మానవతావాదులని పేర్కొన్నారు. కమ్యూనిజం కనుమరుగు కాలేదన్నారు. సైద్ధాంతిక వ్యతిరేకి బిజెపిని ఎదుర్కోవాలని, దోపిడీ లేని అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలన్నారు.

**పేద ప్రజల గొంతు సురవరం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**
పేద ప్రజల, పీడిత వర్గాల గొంతుకగా సురవరం సుధాకర్ రెడ్డి నిలిచారని పంజాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపోరాటాలలో పార్లమెంటరీ వ్యవస్థలను పేద ప్రజల పక్షాన నిలబడి నిబద్ధతగల కమ్యూనిస్టుగా పోరాడారని పేర్కొన్నారు. కమ్యూనిస్టుగా ఎదిగిన విధానం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. విద్యుత్‌పోరాటం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, కరీంనగర్‌తోనూ ఆయనకు ప్రత్యేక అనుబంధముందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ విప్లవ గేయాలు ఆలపించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి, బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, చొక్కల్ల శ్రీశైలం, పైడిపల్లి రాజు, చాడ శ్రీధర్ రెడ్డి, అందె చిన్న స్వామి, న్యాలపట్ల రాజు, బీర్ల పద్మ, కొట్టె అంజలి, బామండ్లపల్లి యుగేందర్, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, దొనికెన అనిల్, కాంతాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం-VII**
(చట్టం 30/2013 యొక్క సెక్షన్-19(1) మరియు రూల్ - 25 యొక్క సబ్‌రూల్ (1) ప్రకారం)
**డిక్లరేషన్**

భూ.సే.అ.&ఆర్.డి.ఓ., కోరుట్ల ఫైల్. నెం.E/32-2/2023 తేది: 21.08.2025
జిల్లా కలెక్టర్, జగిత్యాల ఫైల్ నెం.G1/292-2/2023 తేది: 01.09.2025

జగిత్యాల జిల్లా, కోరుట్ల డివిజన్, ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని భూమి విస్తీర్ణం ఎ.24.17గు. భూమి, ప్రజా ప్రయోజనార్థమై అనగా రుద్రంగి ట్యాంక్ (కలికోట సూరమ్మ చెరువు), శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజ్ -II ఫేజ్ -1 కెనాల్ నెట్‌వర్క్ ప్యాకేజీ-II వరకు ఎడమ ప్రధాన కాలువ కి.మీ. 2.225 నుండి కి.మీ. 3.550 నిర్మాణం కోసం చేయుట మరియు ఇతర పనుల కొరకు అవసరమున్నదని, తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు భావిస్తున్నారు.

కావున జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం మొత్తం ఎ. 24.17 గు. భూమి వివరములు, ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్ జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము: పోతారం మండలం: కథలాపూర్ జిల్లా: జగిత్యాల

| క్ర. సం. | [illegible] | [illegible] | [illegible] | [illegible] | ఆసక్తి గల వ్యక్తుల పేరు & వివరాలు | సరిహద్దులు | | | | చెట్లు / నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | [illegible] | [illegible] | [illegible] | [illegible] | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 24ఆ /2/1 | పట్టా | ఖుష్కి | 0.24 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | VB | 33 | 30 | 25 | మామిడి చెట్లు (16) |
| 2 | 24ఆ /1/1 | పట్టా | ఖుష్కి | 0.23 | సిరికొండ రాజారాం తండ్రి బాలయ్య | VB | 33 | 30 | 25 | |
| 3 | 27ఊ /3 | పట్టా | ఖుష్కి | 0.39 | పెండెం గణేష్ తండ్రి చిన్న గంగారాం | 26 | 25 | 32 | 31 | |
| 4 | 31ఇ | పట్టా | ఖుష్కి | 0.13 | పెంటల చిన్న కొమురయ్య తండ్రి రాజం | 19 | 32 | 25 | 37 | |
| 5 | 31ఉ /1 | పట్టా | ఖుష్కి | 0.13 | అన్నారపు నర్సయ్య తండ్రి భూమయ్య | 19 | 32 | 25 | 37 | |
| 6 | 32అ /1 | పట్టా | ఖుష్కి | 0.22 | అంబటి భూమయ్య తండ్రి లింగయ్య | 31 | 33 | 25 | 34 | మామిడి చెట్లు(43), నిమ్మచెట్లు (04), పైప్‌లైన్, డ్రిప్ పైప్ |
| 7 | 32అ /3 | పట్టా | ఖుష్కి | 1.05 | అరికిల్ల దేవయ్య తండ్రి గంగారం | 31 | 33 | 25 | 34 | |
| 8 | 32అ /2 | పట్టా | ఖుష్కి | 0.21 | అంబటి లక్ష్మి భర్త దేవయ్య | 31 | 33 | 25 | 34 | |
| 9 | 32ఆ /2 | పట్టా | ఖుష్కి | 0.38 | గొల్లపెల్లి గంగా రాజం తండ్రి రాజం | 31 | 33 | 25 | 34 | బోర్‌వెల్ |
| 10 | 32ఆ /1 | పట్టా | ఖుష్కి | 0.13 1/2 | పెంటాల చిన్న కొమరయ్య తండ్రి రాజ | 31 | 33 | 25 | 34 | |
| 11 | 32ఇ | పట్టా | ఖుష్కి | 1.12 | పెంటాల చిన్న కొమరయ్య తండ్రి రాజం | 31 | 33 | 25 | 34 | |
| 12 | 33/2 | పట్టా | ఖుష్కి | 2.00 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | 32 | VB | 27 | 32 | మామిడి చెట్లు (213), పైప్‌లైన్, డ్రిప్ పైప్ |
| 13 | 33/3 /1 | పట్టా | ఖుష్కి | 0.20 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | 32 | VB | 27 | 32 | |
| 14 | 34ఆ /2 | పట్టా | ఖుష్కి | 0.25 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 15 | 34ఇ /2 | పట్టా | ఖుష్కి | 0.03 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 16 | 34ఉ /2 | పట్టా | ఖుష్కి | 0.25 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 17 | 35ఇ | పట్టా | ఖుష్కి | 0.22 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 30 | 32 | 34 | 65 | |
| 18 | 35ఉ | పట్టా | ఖుష్కి | 0.18 | బండ దేవయ్య తండ్రి రాజమల్లు | 30 | 32 | 34 | 65 | బోర్‌వెల్ (01) |
| 19 | 35ఈ /1 | పట్టా | ఖుష్కి | 0.06 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | పాతబావి |
| 20 | 35ఈ /2 | పట్టా | ఖుష్కి | 0.06 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | పైప్‌లైన్ |
| 21 | 35ఈ /3 | పట్టా | ఖుష్కి | 0.12 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | |
| 22 | 35ఊ /1 | పట్టా | ఖుష్కి | 1.00 | బండ మల్లేశం తండ్రి రాజమల్లయ్య | 30 | 32 | 34 | 65 | |
| 23 | 60ఈ /4 | పట్టా | ఖుష్కి | 0.01 1/2 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 73 | 72 | 61 | 75 | |
| 24 | 62అ /1 | పట్టా | ఖుష్కి | 0.03 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 60 | 64 | 63 | 61 | |
| 25 | 64ఆ | పట్టా | ఖుష్కి | 0.24 | అంబటి లక్ష్మి భర్త దేవయ్య | 72 | 65 | 65 | 69 | |
| 26 | 64ఇ | పట్టా | ఖుష్కి | 0.07 | సిరికొండ రాములు తండ్రి నారాయణ | 72 | 65 | 65 | 69 | |
| 27 | 65ఉ /4 | పట్టా | ఖుష్కి | 0.11 | తొట్ల లింగం తండ్రి హన్మంతు | 64 | 47 | 36 | 53 | |
| 28 | 65ఇ /1 | పట్టా | ఖుష్కి | 0.34 | నాగెల్లి కేశవ్ తండ్రి మల్లయ్య | 64 | 47 | 36 | 53 | బోర్‌వెల్ (01), బావి(01), గుడి(01), నిమ్మచెట్లు(01), టేకుచెట్లు (01), పైప్‌లైన్ |
| 29 | 66ఊ | పట్టా | ఖుష్కి | 0.14 | గుగ్గిళ్ల మల్లయ్య తండ్రి రాజ లింగం | 67 | 65 | 37 | 65 | బోర్‌వెల్ (02), పైప్‌లైన్ |
| 30 | 66ఉ /2 | పట్టా | ఖుష్కి | 0.27 | గుగ్గిళ్ల మల్లయ్య తండ్రి రాజ లింగం | 67 | 65 | 37 | 65 | |
| 31 | 66ఉ /1 | పట్టా | ఖుష్కి | 0.13 | చల్లం లక్ష్మి భర్త వెంకటయ్య | 67 | 65 | 37 | 65 | |
| 32 | 66ఆ /2 | పట్టా | ఖుష్కి | 0.09 | చల్లం వెంకటి తండ్రి నర్సింలు | 67 | 65 | 37 | 65 | |
| 33 | 66ఈ /2 | పట్టా | ఖుష్కి | 0.08 | చల్లం వెంకటి తండ్రి నర్సింలు | 67 | 65 | 37 | 65 | బోర్‌వెల్ (01) |
| 34 | 71అ/ 2/1 | పట్టా | ఖుష్కి | 0.03 | బండ రాజం తండ్రి గంగ మల్లయ్య | 70 | 68 | 72 | 73 | |
| 35 | 72అ/ 2 | పట్టా | ఖుష్కి | 0.09 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 73 | 64 | 71 | 60 | |
| 36 | 72అ/ 2/1/2 | పట్టా | ఖుష్కి | 0.02 | తొట్ల మల్లయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | |
| 37 | 72అ/ 1 | పట్టా | ఖుష్కి | 0.11 | తొట్ల వెంకయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | టిన్ షెడ్డు |
| 38 | 72అ/ 2/2 | పట్టా | ఖుష్కి | 0.13 | తొట్ల వెంకయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | |
| 39 | 72 | పట్టా | ఖుష్కి | 0.23 | బర్ల మంద | 73 | 64 | 71 | 60 | |
| 40 | 72ఇ/ 1 | పట్టా | ఖుష్కి | 0.10 | సుంకరి బాలయ్య తండ్రి సాయబు | 73 | 64 | 71 | 60 | |
| 41 | 72ఇ/ 2 | పట్టా | ఖుష్కి | 0.10 | సుంకరి వెంకయ్య తండ్రి నడిపి రాజం | 73 | 64 | 71 | 60 | |
| 42 | 73ఆ/ 1 | పట్టా | ఖుష్కి | 0.22 | గుగ్గిళ్ల నడ్పి రాజం తండ్రి రాజలింగం | 113 | 60 | 72 | 112 | బోర్‌వెల్(01) |
| 43 | 73ఆ/ 2 | పట్టా | ఖుష్కి | 0.24 | గుగ్గిళ్ల మధు తండ్రి చిన్న రాజం | 113 | 60 | 72 | 112 | బావి (01) |
| 44 | 73ఇ/ 3 | పట్టా | ఖుష్కి | 0.14 | కుప్ప రాజలింగం తండ్రి నారాయణ | 113 | 60 | 72 | 112 | బోర్‌వెల్(01) |
| 45 | 73అ/ 2 | పట్టా | ఖుష్కి | 0.27 | గొర్ల లింగవ్వ భర్త చిన్న మల్లయ్య | 113 | 60 | 72 | 112 | |
| 46 | 113అ/ 2/2 | పట్టా | ఖుష్కి | 0.02 | మండేపల్లి రాజలింగం తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | |
| 47 | 113అ/ 2/3 | పట్టా | ఖుష్కి | 0.02 | మండేపల్లి రాజారాం తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్(01) |
| 48 | 113ఎ/ 8/1 | పట్టా | ఖుష్కి | 0.01 | మండేపల్లి రాజయ్య తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | |
| 49 | 113లు/ 4 | పట్టా | ఖుష్కి | 0.27 | పిల్లి నర్సింలు తండ్రి నర్సయ్య | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్, పైప్‌లైన్ |
| 50 | 113ఈ | పట్టా | ఖుష్కి | 1.02 | కల్లూరి కొమురయ్య తండ్రి రాజమల్లు | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్ (01) |
| 51 | 113అ/ 2/1 | పట్టా | ఖుష్కి | 0.23 | పోగుల హన్మంతు తండ్రి రాజ నర్సు | VB | 114 | 73 | 111 | |
| మొత్తం విస్తీర్ణం : 24.17 | | | | | | | | | | |

ప్రతి పాదిత భూసేకరణ చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని సెక్షన్ 15(1) అంశాల పై భూసేకరణ పై ఆసక్తి గల వ్యక్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు.

కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన వర్తించదు. భూసేకరణ తలపెట్టిన భూమిలో భోగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కోరుట్ల వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉంచనైనది.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి కోరుట్ల | సం/- అదనపు కలెక్టర్ జగిత్యాల | సం/- జిల్లా కలెక్టర్ జగిత్యాల

DIPR RO NO. 575/LA/PP/Advt/Pub/2025-26

# కనిపించే దేవుడు వైద్యుడు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



ప్రజాపక్షం/సంగారెడ్డి : గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని, ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని రూ.186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల నిర్మించడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కనిపించే దేవుడే వైద్యుడని మన పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని (వైద్యో నారాయణో హరి) రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డిలో రూ.273,4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియంలో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య వృత్తికి ఎందో పవిత్రమైన వృత్తిగా ప్రజలు భావిస్తారని, వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలు అయ్యేవారని, ఆలాంటి పరిస్థితిని మార్చేందు కోసం ప్రభుత్వం వైద్య శాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి సిద్ధంగాఉందని, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వం అధునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా నుండి ఒక్క రోగి కూడా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్లకుండా స్థానికంగా చికిత్స అందించేలా రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలుసంగారెడ్డి వైద్య కళాశాల ఆసుపత్రులో అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేలు చింతాప్రభాకర్, డా.సంజీవరెడ్డి, మాణిక్‌రావు, ఎంపి రఘునందన్‌రావు సురేష్ షెట్కార్ హెల్త్ సెక్రటరీ డా.క్రిస్టినా, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్‌రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం, రోడ్లు & భవనాల శాఖ**
జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.

CIN.NIT.NO. EE(R&B)/SRD/PAtoEE/DB/T1/04/2025-26/ తేది:01/09/2025

| క్ర.సం. | పని పేరు | అంచనా కాంట్రాక్ట్ విలువ (ఇసిఐ) రూ.లలో |
|---|---|---|
| 1 | సంగారెడ్డి జిల్లాలో 2025-26 సంవత్సరానికి (R&B) డివిజన్, సంగారెడ్డికి సంబంధించిన (03) అత్యవసర మరమ్మతుల రోడ్డు పనులు మరియు (23) వార్షిక నిర్వహణ పనులు | 184.40 |

పైన పేర్కొన్న పనికి బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 16.09.2025, సంప్రదించవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా. సెల్: 9440818095 / 7032303377. మరిన్ని వివరాలకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.

DIPR R.O. No. : 7631-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025

# ఎసిబి వలలో మత్స్యశాఖ అధికారిణి

### లంచం తీసుకుంటూ పట్టుబడిన చరిత



ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. చరిత రెడ్డి 20వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం హెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త సభ్యుల అనుమతుల కోసం మత్స్య శాఖ అధికారి చరిత రెడ్డి 70వేల రూపాయలు డిమాండ్ చేయగా 50 వేలు ఒప్పందం కుదిరించుకొని ఫిర్యాదుదారుడు ఏసీబీ శాఖను సాంప్రదించడంతో మత్స్యశాఖ అధికారి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడి చేసి ఆమెను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో తో పాటు వారి నివాసంలో కూడా సోదాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేసినట్లయితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.అదేవిధంగా వాట్సాప్ , ఫేస్ బుక్ తెలంగాణ ఏసీబీ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# అన్ని రంగాల్లో ఆకాశమే హద్దుగా మహిళలు ఎదుగాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




ప్రజాపక్షం/హైదరాబాద్ : అన్ని రంగాలలో ఆకాశమే సరిహద్దుగా మహిళలు ఎదగాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు మహిళలు వేసే ప్రతి అడుగులోను ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. హైదరాబాద్ మెహదీపట్నంలో గురువారం సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో మంత్రి ఇన్క్యుబేసిన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఇన్క్యు బేసిన్ కేంద్రాలు ఆర్థిక వ్యవస్థలకు వెన్నుముఖగా నిలబడతాయాన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యారంగం పరిశ్రమలతో కలిసి ఏర్పాటు చేస్తే ప్రపంచ స్థాయిలో వారికి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ ప్రక్రియలో మహిళలు అగ్రభాగాన ఉండాలని ఆయన చెప్పారు. జనాభాలో సగభాగంలో ఉన్న మహిళలు భాగస్వామ్యం లేకపోతే ఎంతో సామర్థ్యాన్ని కొల్పోపోయినవారమౌతన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు సెయింట్ ఆన్స్ ప్రారంభించిన ఇన్క్యుబేసిన్ ఫౌండేషన్ మార్గదర్శనంగా మారనుందన్నారు. హెల్త్ కేర్, విద్య, గ్రామీణాభివృద్ధి డిజిటల్ రంగాల అభివృద్ధిలకు దోహదపడుతుందన్నారు.

తెలంగాణా ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన చెప్పారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలు,కళాశాలల అధ్యక్షురాలు మదర్ అంతోనమ్మ, హైదరాబాద్ ప్రావిన్స్ పాఠశాల విద్యా సంస్థలకు చెందిన డాక్టర్ సిస్టర్ ఎ.విజయ రాణి, ఎన్.ఐఎంఎస్ యంఇ డైరెక్టర్ డాక్టర్ విజయ ఏరండి, టి.హబ్ సిఇఓ సీత పల్లచోల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, హాయత్‌నగర్ సర్కిల్-3, ఎంఆర్ఓ ఆఫీస్ ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్. ఇ-మెయిల్: eec3.ghmc@gmail.com

కొటేషన్ నోటీసు నం.EE/HYTNR/LBNZ/12/2025-26/157, **కొటేషన్ నోటీసు** తేదీ: 04.09.2025

ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనవి. వీటిని 08-09-2025న లేదా అంతకు ముందు కింద సంతకం చేసిన వారికి అందజేయాలి. కొటేషన్ 08-09-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందజేయబడుతుంది మరియు అది మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను కార్యాలయ వేళల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చు.

| క్ర.సం. | ఐటమ్‌ల వివరణ | పరిమాణం | యూనిట్ | అమౌంట్ |
|---|---|---|---|---|
| 1 | అద్దె ప్రాతిపదికన వాటర్ ప్రూఫ్ టెంట్ సరఫరా మరియు బిగింపు | 1 | చ.అడుగులు | |

**షరతులు:**
1. కొటేషన్లను 08-09-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందజేయాలి మరియు అదే మధ్యాహ్నం 3.30 గంటలకు హాయత్‌నగర్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-3లో తెరవబడుతుంది.
2. ఎటువంటి కారణం చూపకుండా కొటేషన్లను రద్దు చేసే హక్కు హాయత్‌నగర్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు కలదు.

**సంబంధిత అధికారి చిరునామా:** శ్రీ రమేష్ బాబు.కె, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హాయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హాయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 7658-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్

లేఖ నెం. 54/DD/KZ/GHMC/2025-26, తేదీ: 04.09.2025

జిహెచ్ఎంసి, ఖైరతాబాద్ జోన్, సర్కిల్-18, జూబ్లీ హిల్స్, జర్నలిస్ట్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ పార్క్‌లోని సహజ శిలలపై జలపాతం నిర్మాణం మరియు అభివృద్ధి కోసం ఈ క్రింది ధరల బిడ్లు / రేట్ల కోసం సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనవి. 08.09.2025 ఉదయం 10.30 నుండి 08.09.2025 సాయంత్రం 05.00 గంటల వరకు **డిప్యూటీ డైరెక్టర్ (చా-చా నెహ్రూ పార్క్, మసాబ్‌ట్యాంక్, హైదరాబాద్), అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, ఖైరతాబాద్ జోన్, జిహెచ్ఎంసి** కార్యాలయానికి అవి చేరుకోవాలి. బిడ్ ప్రారంభం 09.09.2025న ఉదయం 11.00 గంటలకు జరుగుతుంది.

| క్ర.సం. | ఐటెమ్‌ల వివరణ | ప్రతిదానికి రేటు |
|---|---|---|
| 1 | జర్నలిస్ట్ కాలనీ పార్క్‌లో ఉన్న ప్రస్తుత రాతి నిర్మాణాలకు 15' ఎత్తు మరియు 30' పొడవు గల రాళ్లను తయారు చేయడానికి RCC కళాత్మక నీటి క్యాస్కేడ్‌ను ఏర్పాటు చేయడం, ఓవర్‌ఫ్లో నీటి పంపిణీని పొందడానికి పైభాగంలో రాతి శైలిలో తయారు చేసి విలీనం చేయబడిన కృత్రిమ చెరువును ఏర్పాటు చేయడం ద్వారా, ట్యాంకులు సిమెంట్ మరియు పెయింట్ పనుల ద్వారా ఇప్పటికే ఉన్న రాతి నిర్మాణాలకు కళాత్మకంగా విలీనం చేయబడ్డాయి, అలాగే పొడవునా 3' లోతులో దిగువ చెరువు నిర్మాణం, సిమెంట్ ముగింపుతో, దిగువ చెరువు నుండి ఎగువ చెరువు వరకు దాచిన పైపులను ఏర్పాటు చేయడం, ఎగువ మడతకు నీటి పంపిణీ మానిఫోల్డును ఏర్పాటు చేయడం, 2 x 10 HP మోటార్లు మరియు స్టార్టర్లను ఏర్పాటు చేయడం, అవసరమైన సైట్ ప్రకారం అవసరమైన ప్లంబింగ్ మరియు విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయడం. | |

| ఈవెంట్ | తేదీలు |
|---|---|
| కొటేషన్ సమర్పణ ప్రారంభ తేదీ | 08.09.2025 ఉదయం 10.30 గంటల నుండి |
| కొటేషన్ల సమర్పణ చివరి తేదీ | 08.09.2025 సాయంత్రం 5.00 గంటల వరకు |
| ధర బిడ్ ప్రారంభ తేదీ | 09.09.2025 ఉదయం 11.00 గంటలకు |

వివరాల కోసం డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్, GHMC సెల్ నంబర్: +91 8125967109 ను సంప్రదించవచ్చు.

సం/- డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, కెజెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 7650-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025

తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రా ఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

Gaz. No. 129/2025
సంఖ్య: G2/636/2025 తేది: 21.08.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలములోని లట్టుపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.3.28 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా కర్నె తాండ లిఫ్ట్ లట్టుపల్లి కెనాల్ యొక్క మైనర్ 2ఎల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 3.28 గు.** భూమి కర్నె తాండ లిఫ్ట్ లట్టుపల్లి కెనాల్ యొక్క మైనర్ 2ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: లట్టుపల్లి మండలం: బిజినేపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | [illegible] | పట్టా / ఇనాం etc., | [illegible] | [illegible] | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 449 | పట్టా | మెట్ట | 1.08 | ఆర్. మీట్య తండ్రి సేవ్య (0.07) ఆర్. బాల్య తండ్రి జగురాం (0.20 1/2 ) ఆర్. సూర్య తండ్రి జగురాం (0.20 1/2) ఆర్. కాల తండ్రి సేవ్య ఆర్. కాల్య తండ్రి సేవ్య యం. ముత్యాలి భర్త కాల్య | 479 | 452 | 436 | 450 | లేవు | లేవు | బోర్ పైప్ లైన్ | 1 2 |
| 2 | 450 | పట్టా | మెట్ట | 0.14 | యం. సూర్య తండ్రి జగురాం (0.07) యం. బాల్య తండ్రి జగురాం (0.07) ఆర్. మీట్య తండ్రి సేవ్య యం. జహంగీర్ తండ్రి సూర్య | 479 | 479 | 479 | 479 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 479 | పట్టా | మెట్ట | 1.37 | ఆర్. జాంగీరమ్మ భర్త ధూద్య (0.10) ఆర్. ధూద్య తండ్రి తుల్య (0.10) యం. శారద భర్త హనుమంతు (0.18) యం. యస్య తండ్రి లచ్య (0.10) యం. మాను తండ్రి జకలియా (0.10) యం. మారోని భర్త బుచ్య (0.12) రోడ్ (0.02) ప్రభుత్వ భూమి (0.05) యు. పీక్లీ తండ్రి లచ్య యు. లక్ష్మణ్ తండ్రి మోత్య మాల కృష్ణయ్య తండ్రి వెంకన్న యం. రవి తండ్రి రాములు యం. శ్రీను తండ్రి రాములు ఎ. రాములు తండ్రి వెంకటయ్య ఎ. శ్రీశైలం తండ్రి ఎ.నాగయ్య ఎ. తిరుపతయ్య తండ్రి వెంకటయ్య హీర్య తండ్రి వాచ్య ఎ. శివయ్య తండ్రి వెంకటయ్య ఎ. అనంతమ్మ భర్త లక్ష్మ య్య యం. ధసిర్యా తండ్రి వాచ్య ఎస్. సక్రి భర్త సక్రు ఆర్. అంజి తండ్రి వాల్య ఎ. వెంకటయ్య తండ్రి సాయన్న ఆర్. భాష్య తండ్రి గాగ్య ఎ. శంకరమ్మ భర్త కృష్ణయ్య ఎస్. సక్రి భర్త సక్రు ఆర్. శ్రీను తండ్రి మీల్య యం. లక్ష్మి భర్త తావుర జె. వెంకటయ్య తండ్రి సాయన్న యం. హరి తండ్రి తవురు కృష్ణ తండ్రి తావురు యం. సురేష్ తండ్రి తవురు శాంతి భర్త హన్మ్య యం. రవి తండ్రి రాములు ఆర్. శంకర్ తండ్రి హర్య యం. శ్రీను తండ్రి రాములు వాల్య తండ్రి వాచ్య యం. అరుణ్ చౌహాన్ తండ్రి పాండు | 449 | 452 | 436 | 467 | లేవు | లేవు | బోర్ పైప్ లైన్ రేకు ల రూం | 3 1 1 |
| 4 | 487 | పట్టా | మెట్ట | 0.09 | యు. పీక్ల తండ్రి లచ్య (0.09) యం. హన్మంతు తండ్రి సక్రు ఆర్. దేవూజి తండ్రి పర్శ ఆర్. బాష్యా తండ్రి పర్శ ఆర్. కృష్ణాప్రసాద్ తండ్రి పర్శ ఆర్. ఐద్యా తండ్రి పర్శ ఇస్లావత్ గోపాల్ తండ్రి సేవ్య వి. రవిందర్ తండ్రి బొద్దు ఆర్. లిమిడి భర్త భీమ్లు యు. బాబుజి తండ్రి పీక్ల ఆర్. జాంగీరమ్మ భర్త ధూద్య | 490 | 479 | 449 | 479 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం : 3.28 | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 565/LA/PP/Advt/Pub/2025-26



# జనరల్
STATE & REGIONAL NEWS

## 29న హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాట, స్వీపర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలు ఈనెల 29న నిజామాబాద్‌లోని ఉమామహేశ్వర ఫంక్షన్‌హాల్(శ్రద్ధానంద్‌గంజ్)లో నిర్వహించనున్నట్లు హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తెలిపారు. ఈ మహాసభలో వ్యవసాయ మార్కెట్లను పెంచి అన్ని మార్కెట్లలో క్రయ విక్రయాలు జరపడంతో పాటు కార్మికులకు పనిభద్రత కల్పించాలని, రైతుల వ్యతిరేఖ నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, కార్మికుల ప్రమాద నష్టపరిహారం పెంపు, మార్కెట్లలో పనిచేస్తున్న వారికి లైసెన్సు, గుర్తింపుకార్డులు తదితర డిమాండ్లపై చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందించుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

## నల్లా నీరు వృథా చేస్తే కఠిన చర్యలు

### జలమండలి హెచ్చరిక



ప్రజాపక్షం/హైదరాబాద్ : తాగునీటిని దుర్వినియోగం చేస్తున్న వారిపై జలమండలి కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, ఇటీవల మంగల్‌హాట్ ప్రాంతంలో జలమండలి విజిలెన్స్ విభాగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో, బోర్డు సరఫరా చేస్తున్న తాగునీటిని తాగడానికి కాకుండా, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఇళ్లలో తాగునీటిని దుర్వినియోగం చేయడాన్ని బోర్డు నిబంధనలకు విరుద్ధంగా గుర్తించి, వాటి యజమానులపై జరిమానా విధించారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పు మళ్లీ జరిగితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. జలమండలి సరఫరా చేసే నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జలమండలి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఇంటి ఆవరణ కడగడానికి, వాహనాలు శుభ్రం చేయడానికి నల్లా నీటిని ఉపయోగిస్తే, ఆ వాటర్ కనెక్షన్‌ను తొలగించడంతోపాటు, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.



## జిఎస్‌టి రేట్ల తగ్గింపుతో సామాన్య ప్రజలకు ఊరట

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిఎస్‌టి మండలి సమావేశంలో సామాన్య ప్రజలు, రైతులు, మధ్యతరగతి వర్గాలకు మేలు కలిగేలా జిఎస్‌టి రేట్లను తగ్గించడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయాలను స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఆయన అభినందనలు తెలిపారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల వల్ల ప్రజలకు ఆర్థికంగా ఊరట లభిస్తుందన్నారు. ప్రధానంగా 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్‌లను పూర్తిగా రద్దు చేయడం ద్వారా అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5 శాతం స్లాబ్‌లోకి వస్తాయని, కొన్ని వస్తువులపై జిఎస్‌టిని సున్నా శాతానికి తగ్గించారని ఆయన తెలిపారు. పాలు, పనీర్, హెయిర్ ఆయిల్, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూ వంటి వాటిపై జిఎస్‌టి తగ్గించడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందన్నారు. వివిధ పండుగలకు ముందు ఈ నిర్ణయం తీసుకోవడం ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పండుగ కానుక అని ఆయన అభివర్ణించారు. ఈ నిర్ణయానికి కృతజ్ఞతగా, బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాంచందర్ రావు ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్‌లోని గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని రాంచందర్ రావు వెల్లడించారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలిపారు.

**కవితకు చోటు లేదు..**

అవినీతి పరులకు తమ పార్టీలో చోటు లేదని, కవిత అయిన భవిత అయినా అంతేనని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఒక్కటి కాదని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటని ఆరోపించారు. తమిళనాడులో స్టాలిన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ వెళ్లాయన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటై తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. కవిత కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పొరపాటువల్లే యూరియా కొరత ఏర్పడిందన్నారు.

## కెసిఆర్, కెటిఆర్ వల్లే బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చా

### బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : కెసిఆర్, కెటిఆర్ వల్లే తాను బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చానే కానీ కవిత చెప్పినట్లు హరీశ్ రావు వల్ల కాదని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్, కెటిఆర్ అహంకారం, అవినీతి వల్లే తను బిఆర్ఎస్‌ను వీడానన్నారు. కవిత ఇప్పుడు అమాయకురాలిలా మాట్లాడుతున్నారని, ఆమె మాత్రం అవినీతి చేయలేదా అని ప్రశ్నిం చారు. ఒకటే ఫ్యామిలీ ఈ రాష్ట్రాన్ని పాలిం చిందని, కాళేశ్వరం అవినీతి మొత్తం కెసిఆర్ ఫ్యామిలిదే అన్నారు. హరీశ్ రావు కేవలం సంతకాలకే పరిమితమయ్యారని అన్నారు. కవితను బిజెపి వైపు కూడా చూడనివ్వమన్నారు.



## గవర్నర్‌ను కలిసిన బిజెపి తెలంగాణ విమోచన కమిటీ బృందం

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ విమోచన కమిటీ సభ్యుల బృందం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని కలిసింది. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గూడూరు నారాయణ్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, పి. విక్రం రెడ్డి, నందకం దివాకర్, పాతూరి కరుణ పాల్గొన్నారు. సభ్యులు గవర్నర్‌కి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా, నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన రజాకార్ సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్‌లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని విమోచన కమిటీ చైర్మన్ అంజి రెడ్డి తెలిపారు.

# ఢిల్లీలో బిజిబిజీగా మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/హైదరాబాద్ : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో బిజి బిజీగా గడిపారు.మంత్రి తన పర్యటనలో భాగంగా రెండవరోజైన గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసానిలను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతులు, నేతన్నలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో ఖమ్మం జిల్లా రఘునాథపాలం మండలంలోని తండాలకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరుతూ మూడు కీలక లేఖలను అందజేశారు.

**వ్యవసాయం – యంత్రాలపై జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాలి :**

వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 శాతం జిఎస్‌టిని పూర్తిగా మినహాయించాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నా వ్యవసాయం, ఉద్యానవన రంగాల్లో రైతులకు ఆధునిక యంత్రాలు, నీటిపారుదల సాంకేతికత అందుబాటులో ఉంటే ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.ఇందుకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న రైతులపై ఆర్థిక భారం తగ్గించడానికి, ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా,చిన్న రైతులుకూడా సాంకేతికతను ఉపయోగించుకునేందుకు వీలుగా 12 శాతం జిఎస్‌టిని మినయించాలని కోరారు.

**నేతన్నల సమస్యలు – హ్యాండ్లూమ్ రంగానికి మినహాయింపు**

రెండవ లేఖలో రాష్ట్ర నేతన్నల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో లేఖను అందజేశారు. వ్యవసాయ రంగం తరువాత గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమని, తెలంగాణ నేతన్నలు తయారుచేసిన వస్త్రాలు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల పట్టు, నారాయణపేట్ పట్టు, గొల్లభామ చీరలు, వరంగల్ దుర్రీలు, కరీంనగర్ డబుల్ క్లాత్ బెడ్‌షీట్లు వంటి ప్రత్యేక జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు భారత వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 నేతన్నలు, 34,569 అనుబంధ కార్మికులు జీవనోపాధి కోసం హ్యాండ్లూమ్ రంగంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.ఖాదీ పరిశ్రమకు జిఎస్‌సి మినహాయింపు ఉన్నప్పటికీ, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై 5శాతం జిఎస్‌టిని విధించడం అన్యాయమని, దీనిని ఎత్తివేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

**ఆయిల్ పామ్ రైతుల రక్షణ – దిగుమతి సుంకం పునరుద్ధరణ**

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ (ఎన్‌ఎంఈఓపి) అమలు క్రమంలో తెలంగాణ చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో దాదాపు 72 వేల మంది రైతులు 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు. అయితే ఈ ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ (సిపిఓ) పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 శాతం నుంచి 16.5శాతానికి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని, దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2018లో ఉన్నట్లుగా 44శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**తండాల్లో డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు ఇవ్వండి :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలం మండలంలోని తండాలకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 110 కోట్ల మంజూరు చేయాలనికేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ



మంత్రి చంద్రశేఖర్ పెమ్మసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం కేంద్రమంత్రిని చంద్రశేఖర్ పెమ్మసానినీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రఘునాథపాలం మండలంలోని తండాల్లో డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులే కాకుండ రోగాల భారీన కూడ పడుతున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 110 కోట్ల మంజూరు చేయాలని కోరారు.

## వారిని అవినీతి నుండి తప్పించాలనే కవిత తాపత్రయం




టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం

ప్రజాపక్షం / హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, లక్ష కోట్లు దోచుకున్నది హరీష్ రావేనని, తన తండ్రి కెసిఆర్‌కు సంబంధం లేదని ఎంఎల్‌సి కవిత స్వయంగా చెబుతున్నారని, తద్వారా అవినీతి నుండి కెసిఆర్, కెటిఆర్ లను తప్పించాలని కవిత ప్రయత్నిస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సిబిఐ విచారణ చేసి మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై తగిన చర్యలు తీసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "మొత్తం దోపిడీ చేసింది సంతోష్ రావు అని కవిత అంటున్నారు. కెటిఆర్ సిరిసిల్లలో ఇసుక దందా చేసి వేల కోట్లు దోచుకుండు అని కవిత చెబుతున్నారు. సంతోష్ రావు, హరీశ్ రావు దోచుకున్న డాటా నా దగ్గర ఉంది బయట పెడతా అని కవిత అంటున్నారు. నేనే దగ్గర ఉండి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టానని అప్పటి కెసిర్ కెసిఆర్ అన్నారు. మొత్తం ప్రాజెక్టును కట్టింది కెసిఆరే. మొత్తం అవినీతి చేసింది తండ్రి కొడుకులు కెసిఆర్, కెటిఆర్ అని హరీష్ రావు అన్నట్లు రికార్డు కూడా బయట పడింది. మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంది కేసీఆర్ కుటుంబమే" అన్నారు.


## ఎన్ఐఆర్ఎఫ్-2025' ర్యాంకింగ్‌లో ఒయుకు 53వ స్థానం



ప్రజాపక్షం/హైదరాబాద్: నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్2025' ర్యాంకింగ్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం 53వ స్థానంలో నిలిచింది. ఒవరాల్ కేటగిరిలో 2024లో 70వ ర్యాంక్ పొందగా, ఈసారి 53వ స్థానానికి చేరుకుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ ర్యాంకింగ్‌లను గురువారం ప్రకటించింది. స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీలో ఉస్మానియా యూనివర్సిటీ 6వ స్థానం నుంచి ఏడవ స్థానానికి చేరుకున్నది. దే శ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,18వ ర్యాంక్, (స్కోర్ 61.83),ఉస్మానియా యూనివర్సిటీ 30వ ర్యాంక్,(స్కోర్ 57.94),జెఎన్‌టియు 81వ ర్యాంక్ (స్కోర్ 49.22),న్యాయ కళాశాల ర్యాంక్‌లో నల్సార్ యూనివర్సిటీ ఆప్ లా 3వ ర్యాంక్‌లో ఉన్నది. వ్యవసాయ, అనుబంధ విశ్వవిద్యాలయానికి సంబంధించి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ 24వ ర్యాంక్‌ను సాధించింది.

## గణేశ్ ఉత్సవాలలో అన్న ప్రసాద వితరణ అభినందనీయం

### తెలంగాణ టూరిజం ఇయు ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉప్పల్, చిలుకానగర్, గణేశ్ నగర్ రోడ్ నెంబర్ నాలుగులో ఉన్న కమిటీ హాల్ వద్ద కాలనీ వాసులు గణేశ్ ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కార్పొరేటర్ గీతా పన్నాల ప్రవీణ్, గౌరెలు, మేకల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, సీనియర్ జర్నలిస్ట్, ముఖ్యమంత్రి మాజీ సలహాదారుడు టంకశాల అశోక్, ఉప్పల్ పోలీస్ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పేదలకు భోజనం పెట్టే అవకాశం లభిస్తుందని, అలాగే కాలనీ వాసుల మధ్య స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. ఆ భగవంతుడు కాలనీ వాసులందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ టూరిజం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మాట్లాడుతూ కాలనీవాసుల పూర్తి సహకారం వల్లనే ఇంత పెద్ద కార్యక్రమం విజయవంతమైందని ప్రశంసించారు. ముఖ్యంగా గణేశ్ నగర్‌లోని మహిళలు, యువత, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాము, కళ్యాణ్, బాల్ రెడ్డి, పుష్ప, శైలజ, సునంద, చిలకమ్మ, మల్లేష్, సేతు, మనోహర్, లింగన్న, గణేశ్, మధుసూదన్ రెడ్డి, శివ, శ్రీనాథ్, అబ్బులు, షబ్బీ పాల్గొన్నారు.




## ఆపరేషన్ కగార్‌తో సంక్షోభంలో ప్రజాస్వామ్యం

### రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు ప్రశ్నార్థకం
### హింస లేని సమాజంకోసం కాల్పుల విరమణ ప్రకటించాలి
### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్వ విప్లవ విద్యార్థి వేదిక డిమాండ్

ప్రజాపక్షం / ఖైరతాబాద్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరిట మూకుమ్మడి హింసకు పాల్పడటంతో ప్రజాస్వామ్యం సంక్షోభంలో చిక్కుకున్నదని, రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు ప్రశ్నార్థకమయ్యాయని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ( తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఇదేక్రమంలో మావోయిస్టులతోపాటు సాధారణ ప్రజలు కూడా మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా కాల్పుల విరమణ ప్రకటన చేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వేదిక ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి శాఖ అమిత్ షా పదే పదే ప్రకటించి, హత్యాకాండకు పాల్పడటం భారత సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోందన్నారు. చట్టప్రకారం నేర విచారణ జరిగి, తగిన ఆధారాలుంటే న్యాయస్థానం మాత్రమే శిక్ష విధించాలని, కానీ, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా పెద్ద ఎత్తున సైనిక, అర్ధ సైనిక బలగాలను, పోలీసులకు మోహరించి మధ్య భారతదేశంలో ఆదివాసులను హత్య చేయ డం దారుణమన్నారు. అటవీ ప్రాంతంలోనే సహజ వనరులను కార్పొరేట్లకు ఇవ్వడానికే ఈ హత్యాకాండకు ప్రభుత్వం పాల్పడుతున్నదని ఆరోపించారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కోరుతున్నదన్నారు. మావోయిస్టు ఉద్యమం శాంతి భద్రతల సమస్య కాదని, అదొక సామాజిక రాజకీయ సమస్య అని, మావోయిజం ఒక ఐడియాలజీ అని రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి వేర్వేరు సందర్భాల్లో ప్రకటించారని గుర్తుచేశారు. ఇలాంటి రాజ్యాంగబద్ధ వైఖరి తీసుకొన్న రాష్ట్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటిస్తే బాగుంటుందని కోరారు. తెలంగాణలోని వివిధ రంగాల వందలాది మంది ప్రముఖులు హింసలేని తెలంగాణను కోరుకొంటున్నారని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక చేపట్టిన సంతకాల సేకరణలో స్పష్టంగా తేలిందని వివరించారు. కేంద్ర, బిజిపియేతర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి హింస జరగకుండా, జీవించే హక్కును కాపాడటానికి కాల్పుల విరమణ ప్రకటన చేయాలని కోరారు. సమావేశంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, జనంసాక్షి ఎడిటర్ రెహమాన్, కవి, రచయిత నరేశ్ కుమార్ సూఫీ, కవయిత్రి మెర్సీ మార్గరెట్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రంబల నాగయ్య, సామాజిక కార్యకర్త కె.సజయ, సీనియర్ పాత్రికేయులు భరద్వాజ, రచయిత్రి, సాహితీ విమర్శకులు ఎ.కె.ప్రభాకర్, ప్రహాద్ పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకుల అవార్డుల ఎంపిక

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల,ఎయిడెడ్, మాడల్ పాఠశాల అధ్యాపకులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపకుల అవార్డులను ప్రకటించింది. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ, వీరనారి చాకలి ఐలమ్మ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, విశ్వవిద్యాలయాల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడికి అవార్డులకు ఎంపిక చేశారు. పాఠశాల విద్యాకు సంబంధించి 49, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో జిహెచ్‌ఎం/ప్రిన్సిపాల్‌లు పది మంది, స్కూల్ అసిస్టెంట్లు, పిడిలు,ఎల్‌ఎఫ్‌ఎల్‌లు 21 మంది ,ఎస్‌జిటి, పిఇటి, లాంగ్వేజ్ పండిత్‌లు, టిజిటిలు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీచర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ నుంచి ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుంచి ఒక ఉపాధ్యాయున్ని ప్రభుత్వ ఎంపిక చేశారు.

# దళారీల చేతిలో మోసపోవద్దు

### నేరుగా సంప్రదించాలన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్


ప్రజాపక్షం/హైదరాబాద్ : దళారుల చేతిలో మోసపోవద్దు, నేరుగా తమను సంప్రదించాలని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య ఉంటే ప్రతి సోమవారం హైడ్రా కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హైడ్రా అధికారులు తమకు బంధువులు, మిత్రులు, బాగా తెలుసు అని చెప్పేవారిని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. హైడ్రాలో పనిచేసే ఉద్యోగులు ఎంతో నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్నారని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను సంప్రదించాలని కోరారు. గతంలో ఇలాంటి మోసాలకు పాల్పడినవారిపై కేసులు నమోదు చేశామని, తాజాగా మరో ముఠా ఇదే తరహాలో మోసాలకు పాల్పడినట్లు వెల్లడైందని తెలిపారు.

**తాజాగా వెలుగులోకి వచ్చిన మోసం**

ఇటీవల ఒక డిజిటల్ మీడియా రిపోర్టర్, మరో డిజిటల్ మీడియా ప్రతినిధి, అలాగే హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించబడిన ఒక వ్యక్తి కలిసి మోసానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ముగ్గురూ 'హైడ్రా అధికారులు తెలుసు' అని చెప్పి, బాధితుడి నుంచి రూ. 50 లక్షలు వసూలు చేసినట్లు హైడ్రాకు ఫిర్యాదు అందింది. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామంలోని సూరం చెరువును ఆక్రమించడంతో పాటు, కొత్త కుంటలో మట్టి పోసి డ్రైన్ నిర్మించారని వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థపై హైడ్రాకు ఫిర్యాదు అందింది. ఈ విషయమై విచారణ చేపట్టిన హైడ్రా, ఆ సంస్థపై రెండు కేసులు నమోదు చేసింది. ఇదే సమయంలో, వర్టెక్స్ సంస్థ తమ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు వేసిందని చైతన్య రెడ్డి అనే వ్యక్తి హైడ్రాను ఆశ్రయించారు. రోడ్డును తొలగించాలని ఆయన ఫిర్యాదు చేయగా, హైడ్రా ఇరుపక్షాలను పిలిచి విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా చైతన్య రెడ్డి ఒక వ్యక్తికి రూ. 50 లక్షలు ఇచ్చినట్లు తేలింది. హైడ్రా పేరు చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హైడ్రా, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టింది. చైతన్య రెడ్డి ఫిర్యాదు మేరకు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసింది. ఇలాంటి మోసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

**మోసం బయటపడింది ఇలా..**

వర్టెక్స్ సంస్థకు సంబంధించిన ఫిర్యాదుల మీద జరుగుతున్న నిష్పక్షపాత విచారణను చూసిన చైతన్య రెడ్డి, తాను దళారుల చేతిలో ఎలా మోసపోయారో హైడ్రా కమిషనర్ ముందు వివరించారు. ఇద్దరు డిజిటల్ మీడియా ప్రతినిధులు, అలాగే హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించిన న్యాయవాది ఈ మోసానికి పాల్పడినట్లు ఆయన వెల్లడించారు. ఈ ముగ్గురిలో న్యాయవాది ప్రధాన పాత్ర పోషించినట్లు తేలింది. వర్టెక్స్‌పై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఒక డిజిటల్ మీడియా ప్రతినిధి వార్త ప్రసారం చేయగా, మరో డిజిటల్ మీడియా ప్రతినిధి 'హైడ్రా అధికారులు తెలుసు' అని నాటకం ఆడినట్లు వెలుగులోకి వచ్చింది. చైతన్య రెడ్డిని, సదరు మీడియా ప్రతినిధిని ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించగా, మోసం నిజమని తేలింది. ఈ దళారులు వర్టెక్స్ నుంచి హైడ్రా అధికారులు లబ్ధి పొంది చైతన్య రెడ్డికి న్యాయం చేయడం లేదని ఆరోపణలు చేస్తూ వార్త ప్రసారం చేసేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది. ఈ కుట్రలో కీలక పాత్ర పోషించిన న్యాయవాది స్వయంగా మీడియా ప్రతినిధిని వర్టెక్స్‌కు తీసుకెళ్లి హైడ్రాపై ఆరోపణలు చేయిస్తున్నట్లు వీడియో సాక్ష్యాలు కూడా ఉన్నాయని తేలింది. నిష్పక్షపాతంగా జరిగిన ఈ విచారణను చూసిన చైతన్య రెడ్డి, తాను దళారుల చేతిలో మోసపోయానని గ్రహించి, పూర్తి వివరాలను హైడ్రా ముందు వెల్లడించారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## టక్కును ఢీకొన్న కారు : ఐదుగురు మృతి

**పాట్నా :** పాట్నాలోని పర్సా బజార్ ప్రాంతంలో కారు ట్రక్కును ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందినట్లు పోలీసులు గురువారం తెలిపారు. మృతులను పాట్నా నివాసితులు రాజేష్ కుమార్ (50), సంజయ్ కుమార్ సిన్హా (55), కమల్ కిషోర్ (37), సమస్తిపూర్‌కు చెందిన ప్రకాష్ చౌరాసియా (35), ముజఫర్‌పూర్‌కు చెందిన సునీల్ కుమార్ (38)గా గుర్తించారు. సంజయ్ కుమార్ సిన్హా కారు యజమాని. ఆయన తప్ప మిగతా వారందరూ బెంగళూరుకు చెందిన పురుగుమందుల సంస్థతో సంబంధం కలిగి ఉన్నారు. ఈ సంఘటన బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్వేతా మోడ్ సమీపంలో జరిగింది. సదర్2 సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రంజన్ కుమార్ పిటిఐతో మాట్లాడుతూ, 'కారు డ్రైవర్‌తో సహా ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. కారు డ్రైవర్ ట్రక్కును గుర్తించలేకపోయి ఢీకొట్టినట్లు తెలుస్తోంది' అని అన్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపామని, ట్రక్కును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

# జిఎస్‌టిని ప్రక్షాళన చేయమని ఏనాడో చెప్పాం

**గుజరాత్ సిఎం హోదాలో మోదీ జిఎస్‌టిని వ్యతిరేకించారు**


**ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడి**



**న్యూఢిల్లీ:** వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) లోపాలు సరిదిద్ది సంక్షిప్తీకరించాలని కాంగ్రెస్‌పార్టీ ఏనాడో చెప్పిందని, చివరకు ఆ సలహాలనే కేంద్ర ప్రభుత్వం పాటించాల్సి వచ్చిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జునఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ సారథ్యానగల యుపిఎ ప్రభుత్వం 14 ఏళ్ళ క్రితం లోక్‌సభ ప్రవేశపెట్టిన తెచ్చిన బిల్లును బిజెపి వ్యతిరేకించిందని విమర్శించారు. నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా జిఎస్‌టిని చాలా తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. పెరుగు, వంటల్లో ఉపయోగించే ధాన్యం పిండి, పిల్లలు వాడుకునే పెన్సిళ్ళు, పుస్తకాలు, ఆక్సిజన్, బీమా, ఆసుపత్రి వ్యయాలు వంటి రోజువారీ వినియోగాలపై మోదీ ప్రభుత్వం పన్నుల భారం మోపిందని, అందుకే కాంగ్రెస్‌పార్టీ ఈ మోదీ జిఎస్‌టికి ''గబ్బర్‌సింగ్ టాక్స్''గా నామకరణం చేసిందన్నారు. 1.0 అమలు లోపాలు సరిదిద్దుకున్న కేంద్ర ప్రభుత్వం నిజమైన జిఎస్‌టి 2.0 అమలును ఏ విధంగా ఆచరిస్తుందో, ఇంతకు ముందు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో వేచిచూద్దామని, కాలమే దీనికి తగిన పరిష్కారం చెబుతుందని కాంగ్రెస్‌పార్టీలో నాయకులు వ్యాఖ్యానించారు. ఈనెల 22వ తేదీ నుండి జిఎస్‌టి 2.0 అమలులోకి వచ్చిన తర్వాత రద్దయ్యే రెండు శ్లాబుల కారణంగా వాటిల్లే నష్టపరిహారాన్ని అన్ని రాష్ట్రాలకు ఐదేళ్ళపాటు కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పరిహారం చెల్లింపునకు 2024–25ను ప్రాతిపదికగా పరిగణించాలని కోరారు. రెండు శ్లాబుల విధానం అమలు, హేతుబద్ధీకరణ, రేటు కోతలవల్ల రాష్ట్రాలకు ఎలాంటి ఆదాయనష్టం, ప్రతికూల ఫలితాలు రాకుండా చూడాలన్నారు. ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన జిఎస్‌టి విధానంలో లోపాలు ఉన్నాయని, తప్పుల తడక అని తమపార్టీ నాయకులు రాహుల్‌గాంధీ ఏనాడో చెప్పారనీ, జిఎస్‌టికి అనేక మార్పులను ఆయన సూచించారని, చివరకు కేంద్ర ప్రభుత్వం అనివార్యంగా ఆ సలహాలను పాటించాల్సి వచ్చిందని అన్నారు. లోపభూయిష్టమైన జిఎస్‌టిని సంస్కరించాలని దాదాపు దశాబ్దం క్రితమే కాంగ్రెస్ పార్టీ కోరిందని ఖర్గే గుర్తుచేశారు. ''మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని ''ఒకే దేశం, తొమ్మిది పన్నులు''గా మార్చేసింది, జీరో, ఐదు, 12శాతం, 18 శాతం, 28శాతం శ్లాబులతోపాటు జీరో, 0.25 శాతం, 1.5 శాతం, 3 శాతం, 6 శాతాలుగా శ్లాబులు తీసుకువచ్చింది, జిఎస్‌టి 2.0 సంక్షిప్తంగా ఉండాలని, పన్నుల వ్యవస్థను హేతుబద్ధీకరించాలన్న డిమాండ్‌ను 2019, 2024 సంవత్సరాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రణాళికలలో పొందుపరచింది,సంక్లిష్టంగా ఉన్న జిఎస్‌టిని సంక్షిప్తీకరించాలని కోరింది, ఈ సంక్లిష్టతవల్ల దేశంలో సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పాం'' అని ఖర్గే గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానగల యుపిఎ ప్రభుత్వం 2005 ఫిబ్రవరి 28వ తేదీన లోక్‌సభలో లాంఛనపూర్వకంగా జిఎస్‌టిపై ప్రకటన చేసిందన్నారు. 2011లో ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ జిఎస్‌టి బిల్లును తీసుకువచ్చారని, ఆనాడు బిజెపి ఈ బిల్లును వ్యతిరేకించిందని,ఈనాడు అదే పార్టీ ప్రభుత్వం రికార్డుస్థాయిలో జరుగుతున్న జిఎస్‌టి ఆదాయాలు చూపించి ఉత్సవం చేసుకుంటోందని అన్నారు. దేశ చరిత్రలో మొదటిసారి భారతీయ రైతాంగంపై పన్నులభారం వేశారన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలో వ్యవసాయరంగంపై కనీసం 36 సార్లు జిఎస్‌టి విధించిందని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి , కమ్యూనికేషన్స్ విభాగాధిపతి జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. జిఎస్‌టి 2.0 నిజమైన స్ఫూర్తి ఆచరణలో ఎంతమేరకు నెరవేరుతుందో వేచిచూడాలని ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. ప్రైవేటు వినియోగం కొరవడిందని, ప్రైవేటు పెట్టుబడులు కూడా చాలా తక్కువగా ఉన్నాయి కొత్త విధానంలో ఈ సమస్యలు పరిష్కారమవుతాయో లేదో కాలమే పరిష్కరిస్తుందన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి పి.చిదంబరం మాట్లాడుతూ, ఇన్నాళ్ళూ తప్పుదోవలో వెళ్ళిన కేంద్ర ప్రభుత్వం చాలా ఆలస్యంగా యూ టర్న్ తీసుకుందని, ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని, పేదలు మధ్యతరగతి ప్రజలు నష్టపోయారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నాగానీ, మోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని చెవికి ఎక్కించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్‌ఖేరా స్పందిస్తూ, చివరకు మోదీ రాహుల్‌గాంధీ చెప్పిన సలహాలనే పాటించారన్నారు. ఈ సలహా పాటించేందుకు మోదీ ప్రభుత్వం ఎందుకింత ఆలస్యం చేసిందని ఆయన ప్రశ్నించారు.

## ద్రోహం చేస్తే మట్టి కరిపిస్తాం

**ఉద్యమనేత మనోజ్ జరంగే హెచ్చరిక**



**ఛత్రపతి సంభాజీనగర్ :** మరాఠాలకు రిజేర్వషన్ విషయంలో ద్రోహం చేస్తే పాలక పార్టీలను ఎన్నికల్లో మట్టికరిపిస్తామని మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ జరంగే హెచ్చరించారు. మరాఠా సామాజికవర్గానికి చెందిన వారందరినీ ఒబిసి వర్గంలోకి చేర్చుతారని పేర్కొన్నారు. కోటా ఉద్యమ నాయకుడు గురువారం ఛత్రపతి సంభాజీనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. మరాఠాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ఒత్తిడి చేస్తూ ముంబయిలో 5 రోజులుగా నిరాహార దీక్ష చేసిన విరమించారు. రాష్ట్రంలో ఇతర వెనుకబడిన తరగతి (ఒబిసి)గా వర్గీకరించబడిన కున్బి సామాజిక వారసత్వ చారిత్రక ఆధారాలతో మరాఠాలకు కున్బి కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత జరంగే మంగళవారం తన ఆందోళనను ముగించిన విషయం తెలిసిందే. కాగా హైదరాబాద్, సతారా గెజిట్‌లను ఒక నెలలో అమలు చేయకపోతే రానున్న ఎన్నికలలో వారిని (పాలక పార్టీలను) మట్టి కరిపించేలా చేస్తామని, దశలవారీగా, మొత్తం మరాఠాలను ఒబిసి వర్గంలోకి చేర్చేలా చూస్తానన్నారు. రిజర్వేషన్ల కోసం తాను చేస్తున్న పోరాటం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరాఠాల కోసమేనని ఆయన అన్నారు. అయితే కొంకణ్ ప్రాంతంలోని మరాఠాలు ఇంకా ఆందోళన కొనసాగిస్తున్నారు. కొంకణ్ ప్రజలు రిజర్వేషన్ ప్రయోజనాలను పొందాలని, లేకుంటే 40–50 సంవత్సరాల తర్వాత వారు చింతిస్తారన్నారు. వారి భవిష్యత్ తరాలను ప్రమాదంలో పడేయకూడదు అని ఆయన అన్నారు.

## మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతి

**రాంచీ :** జార్ఖండ్‌లోని పలము జిల్లాలో గురువారం నిషేధిత తృతీయ సమ్మేళన్ ప్రస్తుతి కమిటీ (టిఎస్‌పిసి), సిపిఐ (మావోయిస్ట్) చీలిక సంస్థ సభ్యులతో జరిగిన కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతి చెందగా, మరొకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మనటు పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కేదల్ గ్రామంలో భద్రతా దళాలు, టిఎస్‌పిసి సంస్థ సభ్యుల మధ్య తెల్లవారుజామున 12.30 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఒక సీనియర్ అధికారి తెలిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించగా, మరొకరు గాయపడ్డారు. గాయపడిన వారిని మేదినిరాయ్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో చేర్చారని పలము డిఐజి నౌషాద్ ఆలం పిటిఐకి తెలిపారు. మరణించిన వారిని శాంతన్ మెహతా, సునీల్ రామ్‌గా గుర్తించారు. నక్సల్స్ వైపు ప్రాణనష్టం ఇంకా నిర్ధారించబడలేదని ఆలం అన్నారు. కేదల్ గ్రామంలో టిఎస్‌పిసి కమాండర్ శశికాంత్ గంజు, అతని బృందం ఉన్నారనే సమాచారం ఆధారంగా, ఆపరేషన్ ప్రారంభించినట్లు పలము ఎస్‌పి రీష్మా రమేసన్ తెలిపారు. భద్రతా సిబ్బంది గ్రామానికి చేరుకునేలోపు, టిఎస్‌పిసి సభ్యులు వారిని గుర్తించి కాల్పులు జరిపారు. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో, ముగ్గురు భద్రతా సిబ్బందికి బుల్లెట్ గాయాలు అయ్యాయని, వారిని వెంటనే మేదినిరాయ్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారిలో ఇద్దరు మరణించారని, గాయపడిన పోలీసు చికిత్స పొందుతున్నాడని ప్రకటించారని ఆమె తెలిపారు. నక్సల్స్ సంఘటనా స్థలం నుండి తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని మరో పోలీసు అధికారి తెలిపారు. ఇద్దరు పోలీసుల మరణం పట్ల జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన పోలీసు అధికారికి వైద్య సంరక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## రికార్డుస్థాయికి తగ్గిన శిశుమరణాల రేటు

**న్యూఢిల్లీ :** దేశంలో శిశు మరణాల రేటు రికార్డు స్థాయికి తగ్గింది. 2013లో 40 పాయింట్ల నుంచి 2023లో 25 పాయింట్లకు తగ్గినట్లు శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం నివేదిక 2023 వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో దేశంలోనే అత్యధికంగా 37 పాయింట్లు, మణిపూర్‌లో అత్యల్పంగా మూడు పాయింట్ల ఐఎంఆర్ రేటు నమోదైంది. పెద్ద రాష్ట్రాల్లో కేవలం కేరళలో మాత్రమే సింగిల్ డిజిట్ (5) రేటు నమోదైంది. తెలంగాణలో ఇది 18, ఆంధ్రప్రదేశ్‌లో 19గా తేలింది. జాతీయస్థాయిలో జనన, మరణాల రేట్లు కూడా తగ్గాయి. శిశు మరణాల రేటు అనేది కీలకమైన ప్రజారోగ్య సూచిక. ఒక ఏడాదిలో ప్రతి 1,000 జననాలకు శిశు మరణాల సంఖ్య ఆధారంగా దీన్ని లెక్కగడతారు. గ్రామీణ ప్రాంతాల్లో శిశు మరణాల రేటు తగ్గుదల 44 నుంచి 28కి చేరగా, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి తగ్గింది. జననాల రేటు (ప్రతి వెయ్యి మంది జనాభాకు) జాతీయస్థాయిలో 18.4 మేర నమోదైంది. 2013 ఇది 21.4గా ఉంది. బిహార్‌లో (25.8) అత్యధిక జననాల రేటు నమోదు కాగా, అండమాన్ నికోబార్ దీవుల్లో (10.1) అత్యల్పంగా నమోదైంది. తెలంగాణలో 15.8, ఆంధ్రప్రదేశ్‌లో 15గా ఉంది. మరణాల రేటు (ప్రతి వెయ్యిమంది జనాభాకు) జాతీయస్థాయిలో 6.4గా నమోదైంది. 2013లో ఇది 7గా ఉంది. ఛత్తీస్‌గఢ్ (8.3) అత్యధికంగా, చండీగఢ్ (4.0) అత్యల్పంగా మరణాల రేటు నమోదైంది. తెలంగాణలో 6.3, ఆంధ్రప్రదేశ్‌లో 6.9గా ఉంది.

## 'గ్రేట్ నికోబార్'లో ఎఫ్ఆర్ఎ ఉల్లంఘన : రాహుల్


**న్యూఢిల్లీ :** గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరులో అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘన జరిగిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ మేరకు గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరామ్‌కు లేఖ రాశారు. చట్టం ప్రకారం సూచించబడిన తగిన ప్రక్రియకు కట్టుబడి ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఓరామ్‌కు రాసిన లేఖలో ప్రాజెక్టుపై గిరిజనమండలి, స్థానిక సామాజిక వర్గం లేవనెత్తిన ఆందోళనలను పరిశీలించాలని కోరారు. ఏవైనా అభివృద్ధి చర్యలు న్యాయం, సమానత్వం, మానవ గౌరవాన్ని గౌరవించడం అనే రాజ్యాం గ విలువలపై ఆధారపడి ఉండాలని ఆయన నొక్కి చెప్పారు.గ్రేట్‌నికోబార్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరులో అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘనకు సంబంధించి తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేశారు. నికోబారీస్, షోంపెన్స్‌తో సహా గిరిజన సమాజాలను ఎఫ్ఆర్ఎ కింద సరిగ్గా సంప్రదించలేదని లిటిల్ నికోబార్,గ్రేట్ నికోబార్ గిరిజన మండలి తన దృష్టికి తీసుకువచ్చిందని రాహుల్ తెలిపారు. అసంపూర్ణ సమాచారం తో బలవంతంగా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఒసి) పొందారని ఆరోపణలు వచ్చాయని, ప్రాజెక్ట్ వివరాలు తెలుసుకున్న కౌన్సిల్ దానిని ఉపసంహరించుకుందని మాజీ కాంగ్రెస్ చీఫ్ అన్నారు. '2004 సునామీ సమయంలో గిరిజన వర్గాలు స్థానభ్రంశంచెందాయి,వారి పూర్వీకులకు భూములు తిరిగి రాలేకపోయాయి. ఈ ప్రాజెక్ట్ వారి జీవన విధానానికి ముప్పు కలిగిస్తుందని, వారి భూమిని మళ్లించడం వలన మరింత అణచివేతకు దారితీస్తుందని వారు ఇప్పుడు భయపడుతున్నారు' అని రాహుల్ బుధవారం నాటి లేఖలో పేర్కొన్నారు. 'గిరిజన మండలి, స్థానిక సమాజాలు లేవనెత్తిన ఆందోళనలను పరిశీలించాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఏదైనా అభివృద్ధి చర్యలు మన రాజ్యాంగ విలువలైన న్యాయం, సమానత్వం, మానవ గౌరవాన్ని గౌరవించడంలో ఆధారపడి ఉండాలి' అని ఆయన అన్నారు. ప్రభుత్వం చట్టం ప్రకారం సూచించబడిన తగిన ప్రక్రియకు కట్టుబడి ఉండేలా చూస్తుందని, ఎఫ్ఆర్ఎను దాని నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తుందని ఆశిస్తున్నానని గాంధీ అన్నారు. గత వారం, లోక్‌సభలో కాంగ్రెస్ విప్ మాణికం ఠాగూర్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ, రూ. 72,000 కోట్ల విలువైన గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్ ద్వారా ముప్పు పొంచి ఉన్న నికోబారీ తెగల రాజ్యాంగ, చట్టపరమైన హక్కులను కాపాడటానికి తక్షణ జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అండమాన్, నికోబార్ పరిపాలన ఎఫ్ఆర్ఎ హక్కులు సెటిల్‌అయ్యాయని, 13,075 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించడానికి అటవీ అనుమతులు మంజూరు చేయబడిందని తప్పుగా పేర్కొన్నారని ఠాగూర్ చెప్పారు.

## పాకిస్థాన్ క్వెట్టాలో బిఎన్‌పి ర్యాలీపై
# ఆత్మాహుతిదాడి : 15 మంది మృతి



**ఇస్లామాబాద్:** నైరుతీపాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రం క్వెట్టా నగరంలో బలూచిస్థాన్ నేషనల్ పార్టీ (బిఎన్‌పి) చేస్తున్న ర్యాలీపై ఆత్మాహుతి బాంబుదాడి జరిగింది. ఈ దాడిలో 15 మంది మరణించారు.మరో 30 మంది గాయపడ్డారు. క్వెట్టాలోని స్టేడియం నుండి వందల మంది బిఎన్‌పి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఒక పార్కింగ్ ప్రదేశంవద్ద జరిగిన ఈ దాడిలో మరణించినవారితోపాటు అనేకమంది గాయపడ్డారు. తామే ఈ ఆత్మాహుతి బాంబుదాడి చేసినట్లు ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ప్రకటించుకుంది. ఈ ర్యాలీ భద్రత నిమిత్తం 120 భద్రతా సిబ్బందిని ప్రభుత్వం మోహరించినాగానీ దాడి జరిగింది. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న పాకిస్థాన్ రాష్ట్రం బలూచిస్థాన్‌లో తరుచుగా ఇస్లామిక్‌స్టేట్ ఉగ్రవాదుల దాడులు జరుగుతున్నాయి. ప్రజలు కూడా ఈ ప్రాంతంలో ఉగ్రవాదంతో విసిగిపోయారు. అదేవిధంగా ఇరాన్‌తో ఉన్న సరిహద్దులవద్ద బలూచిస్థాన్‌లో జరిగిన మరో బాంబుదాడిలో ఐదురుగురు సైనికులు మరణించారు. గడచిన 11 సంవత్సరాలుగా చైనా నిర్మిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు ద్వారా అన్ని ప్రయోజనాలు బయటవారికే సమకూరుతున్నాయని బలూచిస్థాన్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. కాగా పాకిస్థాన్‌లో బుధవారం మొత్తం మూడుచోట్ల బాంబు దాడులు జరిగాయి. మొత్తం 25 మంది మరణించారు.

# 207 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్న యమున





sssssss**న్యూఢిల్లీ :** ఢిల్లీకి వరద ముప్పు క్రమంగా పెరుగుతోంది. నిరాశ్రయుల కోసం ఏర్పాటుచేసిన శిబిరాలే వరద నీటిలో చిక్కుకుపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా యమునా నది ఉప్పొంగింది. దాంతో మయూర్ విహార్ ఫేజ్–1 ప్రాంతం నీట మునిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీ పాత రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో యమునా నది గురువారం ఉదయం 7 గంటల సమయానికి 207.48 మీటర్ల మేర ప్రవహిస్తోంది. 5 గంటల సమయంలో ఇది 207.47గా ఉంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అలీపుర్ ప్రాంతంలో రోడ్డు పైనే లోతుగా గొయ్యి ఏర్పడింది. సివిల్ లైన్స్ ప్రాంతంలో కార్లు నీట మునిగాయి. బేలా రోడ్‌లోని భవనాల్లోకి వరద నీరు ప్రవేశించింది. కశ్మీర్ గేట్ పరిసరాల్లోనూ వర్షం నీరు నిలిచిపోయింది. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో యమునా నది పొంగిపొర్లుతోంది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాం తంలో బుధవారం మధ్యా హ్నం నుంచి భారీవర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల నీరు నిలవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. యమునాలో నీటి మట్టం పెరగడం రాజధాని వ్యాప్తం గా ప్రభావం చూపుతోంది. ప్రధానంగా తీర ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధులు, ఇళ్లు, ఆశ్రయం పొందుతున్న శిబిరాలు అనే తేడా లేకుండా వరద నీరు ముంచెత్తింది. యమునా బజార్, నజాఫ్‌గఢ్, జైత్పూర్‌లో ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు ఐదుగురిని రక్షించామని, 626 మందిని సురక్షిత ప్రాంతానికితరలించామనిఎన్‌డిఆర్ఎఫ్ పేర్కొం ది. 13 పశువులను కూడా రక్షించినట్లు ఎక్స్‌లో పోస్టుపెట్టింది. తాము 11 గంటల సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని నార్త్ ఈస్ట్ జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది.బోట్‌క్లబ్ బృందం సాయం తో ముగ్గురు వ్యక్తులు, ఆరు కుక్కలు, ఒక దూడను రక్షించినట్లు పేర్కొంది. కృష్ణమేనన్ మార్గ్, ఫిరోజ్ షా కోట్ల రోడ్ అర్జున్‌గఢ్ వంటి ప్రధాన ప్రాంతాలు కూడా నీట మునిగిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. గురువారంఉరుములతో కూడిన వర్షం పడొచ్చని భారత వాతావరణశాఖ హెచ్చరికజారీచేసింది.మరోవైపుపంజాబ్‌లోనూ వరద ఉద్ధృతి కొనసాగుతోంది. బుధవార ంనాటికిఆ రాష్ట్రంలో 37మరణాలు చోటు చేసుకున్నాయి. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. సహా య కార్యక్రమాల నిమిత్తం ఆప్ ప్రభు త్వం రూ.71 కోట్ల నిధులు కేటాయించిందని సిఎం భగవంత్‌మాన్ తెలిపారు.


SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS27C 2817 | Cheruku Bhavani | MARUTHI SWIFT DZIRE VDI | 2015 |
| 2 | TS06UB 9588 | Thurpati Prabhudeva | TATA ACE ZIP XL | 2017 |
| 3 | TS27E 3928 | Kattershila Harish | MARUTHI EECO 5STR AC BS6 PETROL | 2021 |
| 4 | TS03UB 0217 | Naresh Yedelli | CHEVORLET TAVERA NEO | 2015 |
| 5 | AP29W 0241 | Ramulu Oruganti | CHEVORLET TAVERA NEO | 2012 |

**AUCTION DATE:06-09-2025**

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

**SHRIRAM FINANCE LIMITED**

H.No.6-2-7/35-B, 3rd Floor, Hyderabad Raod, Jangaon. Cell - 9985217519 , 98499 11793



తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రా ఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

Gaz. No. 125/2025
సంఖ్య: G2/549/2025 తేది: 21.08.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**

**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలములోని పోతేపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 డిస్ట్రిబూటరి కెనాల్-82 యొక్క మేజర్ 24 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.0.19 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82 మేజర్ 24 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 0.19 గు.** భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 24 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: పోతేపల్లి మండలం: వెల్దండ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | [illegible] | పట్టా / ఇనాం etc., | [illegible] | [illegible] | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 192 | పట్టా | మెట్ట | 0.19 | ఇస్లావత్ భీమ్యా తండ్రి లక్ష్మి పతి (0.04) ఇస్లావత్ పంతులు తండ్రి జగ్న (0.15) యన్నం వీరేందర్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి ఇస్లావత్ శ్రీకాంత్ తండ్రి శంకర్ | 208 | 199 | 194 | 193 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | 0.19 | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 570/LA/PP/Advt/Pub/2025-26



**సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్**

(CIN: U93000TG2000PLC033883) ఇ-మెయిల్: accounts@99tv.co

రిజిస్టర్డ్ ఆఫీస్: 3-5-912, 3వ అంతస్తు, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500029

**నోటీసు**

సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్ (''ది కంపెనీ'') సభ్యుల 25వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) **సోమవారం, 29 సెప్టెంబర్, 2025న సాయంత్రం 05:00 గంటలకు,** 3-6-201, రాజ్ బహదూర్ గౌర్ హాల్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద AGM సమావేశ నోటీసులో పేర్కొన్న అంశాలపై నిర్వహించడానికి జరుగుతుందని ఇందుమూలంగా **నోటీసు** ఇవ్వబడుతోంది.

దయచేసి గమనించండి, కంపెనీ వార్షిక నివేదికను సెప్టెంబర్ 4, 2025న కొరియర్ ద్వారా వాటాదారులకు పంపారు.

**ఇ-ఓటింగ్:**

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు దాని కింద వర్తించే నియమాలకు అనుగుణంగా, ఆ నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై **CDSL ప్లాట్‌ఫామ్** ద్వారా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా (ఇ-ఓటింగ్) ఓటు వేసే సౌకర్యాన్ని సభ్యులకు అందిస్తుందని తెలియజేయడానికి కంపెనీ సంతోషిస్తుంది. చట్టప్రకారం మరియు న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో, ఓటింగ్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి కంపెనీ కార్యదర్శి శ్రీ ఎం. రమణారెడ్డిని స్క్రూటినైజర్‌గా బోర్డు నియమించింది. కంపెనీల చట్టం, 2013 అనుగుణంగా నియమ నిబంధనల ప్రకారం దీనికి సంబంధించిన వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

1. 2024-25 సంవత్సరానికి కంపెనీ యొక్క 25వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు మరియు వార్షిక నివేదికను ఆగస్టు 29, 2025 నాటికి వాటాలను కలిగి ఉన్న అందరు సభ్యులకు పంపబడింది మరియు AGM నోటీసు పంపిన తేదీ సెప్టెంబర్ 4, 2025. 2024-25 సంవత్సరానికి వార్షిక నివేదికతో పాటు నోటీసును అందరు సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు అనుమతించబడిన రీతిలో పంపబడింది.
2. ఇ-ఓటింగ్ వ్యవధి శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025న ఉదయం 09.00 గంటలకు ప్రారంభమై, ఆదివారం, 28 సెప్టెంబర్, 2025న సాయంత్రం 05.00 గంటలకు ముగుస్తుంది.
3. సోమవారం, 29 సెప్టెంబర్, 2025న జరగనున్న 25వ AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ ద్వారా సభ్యులు ఓటు వేయడానికి అర్హతను నిర్ణయించడానికి కంపెనీ సెప్టెంబర్ 22, 2025ని గడువు తేదీగా ('కటాఫ్ తేదీ') నిర్ణయించింది.
4. AGM నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న తర్వాత వాటాలను సంపాదించి కంపెనీ సభ్యుడిగా మారిన ఏ వ్యక్తి అయినా, వార్షిక నివేదికలో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇ-ఓటింగ్ సూచనలను చూడవచ్చు. అయితే, ఒక వ్యక్తి ఇప్పటికే ఇ-ఓటింగ్ కోసం CDSLలో నమోదు చేసుకున్నట్లయితే, ఓటు వేయడానికి ప్రస్తుత యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
5. సభ్యులు గమనించాల్సిన విషయం ఏమిటంటే -
   ఎ. ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్‌ను CDSL సెప్టెంబర్ 28, 2025 ఆదివారం సాయంత్రం 5.00 గంటల తర్వాత IST అనుమతించబడదు మరియు ఆ సౌకర్యం వెంటనే నిలిపివేయబడుతుంది.
   బి. సభ్యులు తీర్మానంపై ఓటింగ్ వేసిన తర్వాత, వారు దానిని మరల మార్చడానికి అనుమతించబడరు.
   సి. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులకు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసే సౌకర్యం AGMలో అందుబాటులో ఉంచబడుతుంది.
   డి. AGMకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా AGMకి హాజరు కావచ్చు, కానీ మరోసారి ఓటు వేయడానికి అర్హులు కారు.
6. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల కోసం, సభ్యులు www.evotingindia.comలో సహాయ విభాగం కింద అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQs") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ రాయవచ్చు. లేదా కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్‌లోని కంపెనీ CFO శ్రీ చెన్నకేశవ రావు వయ్యకంటిని 3-5-912, 3వ అంతస్తు హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద సంప్రదించవచ్చు. (కాంటాక్ట్: 9848019297, ఇ-మెయిల్: chennar@yahoo.com)

సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్

స్థలం: హైదరాబాద్
తేదీ: 04.09.2025

సం/-
నివేదిత సురవరం
డైరెక్టర్
DIN: 02231782

# పర్యావరణానికి పెనుప్రమాదం

లక్ష్యాలు ఏవైనా, యుద్ధ ప్రాతిపదికపై చర్యలు ఉండాలి. 2070 నాటికి 'సున్నా ఉద్ఘారాలు' సూత్రాన్ని ప్రతిపాదిస్తున్న భారత ప్రభుత్వం, ఆ దిశగా అడుగులు ప్రారంభించకపోగా, పర్యావరణ సమస్యలు పెంచే చర్యలకు పాల్పడుతున్నది. జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ ప్రాంతంలో చేపట్టిన నాలుగు హైడ్రోపవర్ ప్రాజెక్టులే ఇందుకు నిదర్శనం. రాబోయే ప్రమాదాలను అధికారిక నివేదికే పేర్కొవడాన్ని, హెచ్చరించడాన్ని గమనించాలి. ఈ ప్రాజెక్టుల సమీపంలో హిమనదీయ సరస్సులకు ఆకస్మిక వరదలు (జిఎల్‌ఒఎఫ్) సంభవిస్తే, ప్రాణ, ఆస్తి నష్టం తీవ్రంగా ఉంటాయన్నది నివేదిక సారాంశం. ప్రమాదాలను ప్రేరేపించే ఈ ప్రాజెక్టులతో జాగ్రత్తగా ఉండాలన్న సూచన నివేదికలో ఉంది. జమ్మూకశ్మీర్‌లో హైడ్రోపవర్ పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, ప్రాజెక్టులు నిర్మించడానికి వేగం గా అనుమతులు ఇస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టుల వల్ల ఏర్పడే పర్యావరణ మార్పుల ప్రభావాలతో హిమానీనదులకు వరద, భూకంపాలు వంటి సమస్యలు పొంచి ఉంటాయి. కానీ, ప్రమాదాలు నివారించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. నష్టాలపై స్పష్టత మృగ్యం. ఇలాంటి హైడ్రో ప్రాజెక్టులు విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడతాయి. అందులో అనుమానం లేదు. కానీ, అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. ప్రాజెక్టులను హడావుడిగా ఆమోదించడం కాదు.. రాబోయే పరిణామాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ప్రమాదాలపై సమగ్ర అంచనాలు సిద్ధం చేసుకోవాలి. అయితే, జమ్మూకశ్మీర్‌లో, సాధ్యమైనంత తక్కువ నష్టంతో ప్రాజెక్టులు అమలయ్యేలా చర్యలు లేనేలేవు. ఫలితంగా, ఆకస్మిక వరదలతో ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలు అతలాకుతలమవుతాయి. భూకంపాలు పెరుగుతాయి. భారీ నష్టాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.రకరకాల అంటు వ్యాధులు ప్రబలుతాయి. పరిమిత సాంకేతిక పరిజ్ఞానం ఈ సమస్యలకు ఆజ్యం పోస్తున్నది. ఆర్థికపరమైన కేటాయింపులు తగినంతగా లేకపోవడంతో ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరుగుతుంది. భారం తడిసి మోపెడవుతుంది. ఈ ప్రాజెక్టులకు అటు ప్రభుత్వాలు, ఇటు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారా? అన్నది ప్రశ్న. వీటి సాంకేతికత, ఆర్థిక లాభదాయకతలపై ఎన్నో అనుమానాలు. ప్రాజెక్టు పనులకు వరదలు, భూకంపాల వల్ల ఏర్పడే ఆటంకాలను ఏ విధంగా ఎదుర్కోవాలన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలో పర్యావరణం, జన జీవనంపై ప్రభావం తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న దాఖలాలు లేవు. అధికారిక నివేదికలోని అంశాలే ప్రమాద ఘంటికలు మోగిస్తుంటే, వాస్తవ పరిస్థితుల తీవ్రత అంతకు పదిరెట్లు ఉంటుంది. ప్రజలకు మేలు.. దేశానికి లాభం చేకూర్చకుండా, ఇష్టానుసారంగా ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ఏం లాభం? ఎవరికి ప్రయోజనం? పర్యావరణ పరిరక్షణకు, హైడ్రోపవర్ ప్రాజెక్టులకు మధ్య ఘర్షణ నిన్నమొన్నటిది కాదు. అయితే, రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్య సమస్యను, అధికమవుతున్న ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకుంటే, గతం కంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సిన అవసరం పెరిగింది. దేశాభివృద్ధికి ప్రాజెక్టులు అవసరం. కాదనడానికి వీల్లేదు. అదే సమయంలో, ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమం కూడా అవసరమే. ఈ రెంటినీ సమన్వయం చేసుకుంటూ, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. భూకంప తీవ్రతను, వరద ఉధృతి ప్రమాదాలను అంచనా వేసి, నివారణ చర్యలు చేపట్టాలి. స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు చేపట్టాలి. నివేదికలో పేర్కొన్న అంశాలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రమాదాలపై ఉదాసీనత వహించకుండా అధికార యంత్రాంగణం అధ్యయనాలు జరపాలి. సాధ్యమైనంత తక్కువ నష్టంతో ప్రాజెక్టుల అమలుకు రంగం సిద్ధం చేసుకోవాలి. పారదర్శకంగా, సమగ్ర పరీక్షలు నిర్వహించాలి. నిపుణుల కమిటీలతో అధ్యయనాలు పూర్తి చేయాలి. ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, దేశాభివృద్ధికి, ప్రజల పురోగతికి ఉపయోగపడేలా చూడాలి. పర్యావరణ పునరుద్ధరణ, స్థానిక సమాజ ప్రశాంతత, భూమి భద్రత వంటి అంశాలలో రక్షణాత్మక చర్యలు తీసుకోవటం ద్వారా మాత్రమే ప్రాజెక్టులు విజయవంతమవుతాయి. సురక్షితంగా ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడతాయి. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. లాభసాటి ప్రాజెక్టుల కోసం లోతైన చర్చలు.. పాలనాపరమైన చర్యలు అవసరం. ఇవేవీ లేకుండా , జాగ్రత్తలు తీసుకోకుండా చేపట్టే ప్రాజెక్టుల వల్ల నష్టమే తప్ప ప్రయోజనం ఉండదు.

ప్రజాపక్షం
05-09-2025, శుక్రవారం

# తెరపడని కెసిఆర్ అంతఃపుర యుద్ధం!



ఎస్.కె. జకీర్

కవిత సస్పెన్షన్‌తో కేసీఆర్ అంతఃపుర యుద్ధానికి తెరపడినట్టు కాదు. ఈ కథ ముగింపునకు చాలా సమయం ఉంది. అంతఃపురంలో జరుగుతున్న యుద్ధం అనేక మలుపులు తిరుగుతోంది. కవితను సస్పెండ్ చేస్తే ఆమె మౌనంగా ఉండదని కెసిఆర్, కెటిఆర్‌కు తెలుసు. కవిత 'అణుబాంబు' విసరాలనే వాళ్ళు కోరుకున్నారేమో? ఆ అణుబాంబు తమపైన కాకుండా 'వేరే వ్యక్తుల'పై విసరాలని కూడా భావించారేమో? అసలు బిఆర్ఎస్ నుంచి 'ఎవరికి' పొగ బెట్టాలనుకుంటున్నారు? 'ఎవరి'ని బయటకు పంపించాలని అనుకుంటున్నారు? మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను లక్ష్యంగా చేసుకొని కవిత ఎందుకు 'చెలరేగినట్లు'? ఆమె సొంత వ్యాఖ్యలా? లేక ఇంకెవరయినా 'స్క్రిప్ట్' రాసిచ్చారా? హరీశ్ రావు లండన్‌లో ఉన్నారు.

ఆయన, తనపై ఇలాంటి 'దాడి' జరుగుతుందని ఊహించలేని అమాయకుడు కాదు. దానికి విరుగుడు కూడా తెలిసిన వ్యక్తి. కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన వాదనా పటిమను ప్రశంసిస్తూ 'ఆరడుగుల బుల్లెట్టు' అంటూ బిఆర్ఎస్ పార్టీ కామెంట్ చేసింది. ఆరడుగుల బుల్లెట్టుపైనే కవిత బుల్లెట్లు కాల్చినప్పుడు ఆ పార్టీ తక్షణం స్పందించలేదు. 2018 ఎన్నికల సందర్భంగా 27 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు హరీశ్ రావు డబ్బు పంపించారని, కెటిఆర్ ను ఓడించేందుకు సిరిసిల్లలో ప్రత్యర్థులకు 60 లక్షలు పంపిణీ చేశారని కవిత చేసిన ఆరోపణలు తీవ్రమైనవి. వీటిపై పార్టీ స్పందించవలసి ఉన్నది. హరీశ్ రావుకు కెసిఆర్, కెటిఆర్ వెన్నుదన్నుగా నిలబడని పక్షంలో కవిత ఆరోపణల 'వెనుక' ఉన్న వారి పట్ల సందేహాలు వ్యక్తమవుతాయి. హరీశ్ రావు అనేక అవమానాల మధ్య కూడా దాదాపు పదేండ్లుగా కెసిఆర్ వెన్నంటే ఉన్నారు. పార్టీలో ఆయన 'పొటెన్షియల్' నాయకుడు. ఆయన వలన ఎప్పటికయినా తమ అధికార కేంద్రాలకు 'ముప్పు' అని తండ్రీ, కొడుకులలో ఒక భావన ఉన్నట్టు చాలా కాలంగా ప్రచారం ఉన్నది.

సరే, మొత్తం మీద ఇంటిగుట్టు రట్టయ్యింది. కెసిఆర్ పార్టీ పరువు బజారుకెక్కింది. ఈ పరిణామాలన్నీ కెసిఆర్ నాయకత్వ వైఫల్యానికి సూచన. పార్టీపై ఆయన పట్టు సడలుతున్నదనే అనుమానాలకు బలం చేకూర్చే ఘటనలివి. లేకుంటే గోటితో పోయే వ్యవహారాన్ని గొడ్డలి దాకా ఎందుకు తెచ్చుకుంటారు? కెటిఆర్‌కు అనుభవరాహిత్యం ఉండవచ్చు, కానీ కెసిఆర్ ఏమి చేస్తున్నట్టు? బిఆర్ఎస్ బిజెపి విలీనం కుట్ర గురించి కవిత ఆరోపించినపుడే కెసిఆర్ మీడియా ముందుకు ఎందుకు రాలేకపోయారు? ఆయన బలహీనత ఏమిటి? ఆయన నిస్సహాయత ఏమిటి?

"పార్టీ వ్యతిరేక కార్యకలాపాల పేరుతో నన్ను సస్పెండ్ చేశారు. పార్టీ కండువా కప్పుకుని పోరాటాలు చేస్తే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయి? బిసిల కోసం పోరాటం చేస్తే నాపై దుష్ప్రచారం చేశారు. హరీష్ రావు, సంతోష్ జోగినపల్లి నాపై విష ప్రచారం చేస్తున్నారు. హరీష్‌రావు, సంతోష్ ఇళ్లు బంగారమయం అయితే బంగారు తెలంగాణ కాదు. నాపై కుట్ర జరుగుతుందని చెప్పినా పట్టించుకోలేదు. 103 రోజులైనా వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అడగలేదు. మహిళా ఎమ్మెల్సీని బాధపెడితే కెటిఆర్ అడగరా?వ్యక్తిగత లబ్ధి కోరుకునేవారు నన్ను బయటకు పంపారు. పార్టీలో ఏం జరుగుతుందో మా నాన్న తెలుసుకోవాలి. నేను కూడా కెసిఆర్ లాగే ముక్కుసూటిగా మాట్లాడతా. రేపు కెసిఆర్, కెటిఆర్ పై కూడా కుట్ర జరగొచ్చు. పార్టీని సొంతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నారు. ఒకే విమానంలో రేవంత్‌తో కలిసి హరీష్ ప్రయాణించారు. రేవంత్‌కు హరీష్‌రావు సరెండర్ అయ్యారు. ఆ తర్వాతే నాపై కుట్రలు మొదలయ్యాయి. హరీష్‌రావు, రేవంత్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉంది. రామన్నా.. హరీష్, సంతోష్ ల నుంచి పార్టీకి ప్రమాదం ఉంది. వాళ్లను పక్కనపెడితేనే పార్టీ బతుకుతుంది. హరీష్ ట్రబుల్ షూటర్ కాదు. ట్రబుల్ క్రియేట్ చేసి ఆ ట్రబుల్ ను పరిష్కరించానని హరీష్ చెప్పుకుంటారు. కెసిఆర్ కు రాసిన నా లేఖను సంతోష్ రావు విడుదల చేయించాడు" అని తన సస్పెన్షన్ తర్వాత కెసిఆర్ కూతురు కవిత సెప్టెంబర్ 3 న మీడియా సమావేశంలో ఆరోపించారు.

"అధికారంలో ఉన్నప్పుడు కూడా కెసిఆర్ కు చాలాసార్లు వీళ్ళ అవినీతి గురించి చెప్పాను. చాలాసార్లు హరీష్, సంతోష్ ల అక్రమాలకు అడ్డుకట్ట కూడా వేశాను. ఇన్ని రోజులు ఈ రెండు గ్యాంగుల అరాచకాలపై ఇంటర్నల్ గా పోరాడాను, ఇప్పుడు బయటకు వచ్చి పోరాడుతా. నా దగ్గర చాలా సమాచారం ఉంది, ఒక్కొక్కటిగా బయటపెడతా. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై పల్ల రాజేశ్వర్ రెడ్డి నాకు సమాచారం ఇచ్చారు. జనగామ టికెట్ విషయంలో ఇద్దరు మధ్య గొడవ ఆ కారణంగానే. నాకు కొన్ని డాక్యుమెంట్స్ పంపించారు. నా దగ్గర ఉన్న విషయాలన్నీ బయట పెడితే బిఆర్ఎస్ నేతలంతా చాలా ఇబ్బంది పడతారు. ఫామ్ హౌస్‌లో జరుగుతున్న ప్రతి సమాచారం కాంగ్రెస్ నేతలకు వెళుతుంది. కెటిఆర్‌ను ఓడించేందుకు హరీష్ కుట్ర చేశారు. సిరిసిల్లకు రూ.60 లక్షలు పంపించారు. నాకు ఇప్పుడు ఆరడుగుల బుల్లెట్ గాయం చేసింది. తర్వాత మీకు కూడా ఆరడుగుల బుల్లెట్ తో ప్రమాదం ఉంది. గతంలో పార్టీకి వెన్నుపోటు పొడవాలని హరీష్ చూశారు. హరీష్ వల్లనే ఈటల, మైనంపల్లి, జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు పార్టీ వీడారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటమికి హరీష్ కారకుడు. సంతోష్‌రావుకు ధనదాహం చాలా ఎక్కువ. నేరెళ్ల దళితులను సంతోష్‌రావు ఇబ్బందిపెట్టారు. కాంగ్రెస్‌తో హరీష్, సంతోష్ గ్యాంగులు కుమ్మక్కయ్యాయి. హరీష్, సంతోష్ మేకవన్నెపులులు"అని ఆమె ఆరోపణలు గుప్పించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బిఆర్ఎస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. పార్టీ అధినేత కెసిఆర్ ఆసుపత్రిపాలు కావడం, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ఒక్క సీటు కూడా గెలవకపోవడం, ఇదే సమయంలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారడం వంటివి పార్టీని డైలమాలో పడేశాయి. ఇప్పుడు ఆ పార్టీకి కష్టాలు రోజురోజుకు మరింతగా పెరుగుతున్నాయి. వీటికితోడు పార్టీలోని కీలక నాయకుల మధ్య విభేదాలు బయటపడటం పార్టీకి మరింత తలనొప్పిగా మారింది. పార్టీలో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం కూడా పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో కెసిఆర్ నాయకత్వం తప్ప మరొకరు ఎవరూ లేరని, కెసిఆర్ స్థాయిలో ఇంకెవరూ లేరంటూ ఆమె పరోక్షంగా కెటిఆర్‌పై కామెంట్స్ చేశారు. కవిత, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య వాదోపవాదాలు వివాదాస్పదంగా మారాయి. ఒకరిపై ఒకరు పరోక్షంగా విమర్శలు చేసుకోవడం పార్టీలో అంతర్గత గొడవలు మరింతగా పెరిగాయని సూచిస్తోంది.

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం బిఆర్ఎస్‌కు రాజకీయంగా ఇబ్బందులు సృష్టిస్తోంది. పార్టీలోని కీలక నేతలు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని స్వయంగా కెసిఆరే గతంలో వ్యాఖ్యానించారు. కెసిఆర్ తో పాటుగా హరీష్ లాంటి నేతలు అరెస్ట్ అయితే మాత్రం పార్టీ ఇరకాటంలో పడే అవకాశం ఉంది. కాళేశ్వరం వంటి కీలక అంశాలపై చర్చ సమయంలోనూ కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవటం, నివేదికపై చర్చలో ఆయన పాల్గొని సమాధానం చెప్పకపోవడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి.

అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో పాటు, బిజెపి కూడా బిఆర్ఎస్ నాయకులను తమ పార్టీలోకి చేర్చుకుంటోంది. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు పార్టీని వీడుతుండటం బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బ. ఇప్పటికే గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరారు. మరికొంతమంది మాజీ ఎమ్మెల్యేలు కూడా కాషాయం పార్టీ గూటికి చేరేందుకు రెడీ అయిపోతున్నారని ప్రచారం కూడా సాగుతోంది. బిఆర్ఎస్ లోని కీలక నేతలపై ఆ పార్టీ ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోంది. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం కాబోతుందనే వార్తలను కూడా బిఆర్ఎస్ సమర్థవంతంగా తిప్పికొట్టడంలో విఫలమవుతున్నది. కవిత నుంచి ఎపి బిజెపి ఎంపి సిఎం రమేష్ వరకు 'విలీనం' అంటూ చేసిన వ్యాఖ్యలపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

కాగా కవిత ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావన రావడం మరొక హాట్ టాపిక్. రేవంత్ కు హరీశ్ లొంగిపోయారని ఆమె నేరుగా ఆరోపించారు. తనను కెసిఆర్ కుటుంబం గొడవల్లోకి లాగడాన్ని రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పిగొట్టారు. "చేసిన పాపాలు ఊరికే పోవు. చెత్తగాళ్ళ వెనుక నేను ఎందుకు ఉంటా. నేను నాయకుడిని ఉంటే ముందు ఉంటా. చేసిన పాపాలు ఊరికే పోవు. కచ్చితంగా పాపాలు వెంటాడుతూనే ఉంటాయి. అనుభవించి తీరాల్సిందే. ఆయన వెనుక ఈయన, ఈయన వెనుక ఆయన ఉన్నాడని అంటున్నారు. హరీష్ రావు, సంతోష్ వెనుక రేవంత్ రెడ్డి ఉన్నట్టు ఒకరు, కవిత వెనుక ఉన్నారని మరొకరు అంటున్నారు. మీకు మీరు పంపకాల్లో వచ్చిన పంచాయతీ మీరే పూడ్చుకోవాలి. జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. మీ వివాదంలోకి మీ కుటుంబ, కుల పంచాయతీలోకి మమ్మల్ని లాగకండి. మాకు ఎలాంటి ఆసక్తి లేదు. మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు. మీరు కాలంచెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వారు. బిఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ" అని సిఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో అన్నారు.

తెలంగాణలో ప్రతీ అంశం కెసిఆర్ చుట్టూనే గతంలో తిరుగుతుండేది. భారత్‌లోని ప్రాంతీయ పార్టీలన్నింటిలో సాధారణంగా అధ్యక్ష స్థానం ఒకే కుటుంబం చేతిలో ఉంటుంది. పార్టీలో నంబర్‌వన్ స్థానంలో ఆ కుటుంబం వారే ఉంటారు. కొన్ని సందర్భాల్లో నంబర్ టూ స్థానంలో కూడా కుటుంబ సభ్యులే ఉంటారు. ఆ తర్వాతి స్థానాల్లో ఇతర నేతలు ఉంటారు. అయితే ఈ విషయంలో బిఆర్‌ఎస్‌కు ఒక మినహాయింపు ఉంది. బిఆర్ఎస్‌లో నంబర్ వన్ మాత్రమే కాదు, టూ, త్రీ, ఫోర్, ఫైవ్ కూడా.. అంటే పార్టీలో మొదటి అయిదు స్థానాలూ కెసిఆర్ కుటుంబ సభ్యులవే. వేరే ఎవరూ ఆ స్థానాల్లోకి వెళ్లలేకపోయారు.

ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ పార్టీకి చరిత్ర ఒక అవకాశం ఇచ్చింది. ఆ పార్టీ ఆ అవకాశాన్ని వదులుకుంది. పోరాటం నుంచి వచ్చిన పార్టీ కాబట్టి మిగిలిన ప్రాంతీయ పార్టీల కంటే భిన్నంగా ఉంటుందని అనుకున్నారు. కానీ, అలా జరగలేదు. ఉద్యమకారులను అధికారంలో భాగస్వాములను చేయలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత అధికారమంతా కెసిఆర్ కుటుంబం చేతిలో కేంద్రీకృతమైన కారణంగానే ఈ సంక్షోభ పరిస్థితులు తలెత్తాయి. తెలంగాణ ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కృతి నుంచి వచ్చింది. కానీ, రాష్ట్రం వచ్చిన తర్వాత అధికారం అంతా ఒకే కుటుంబం దగ్గర ఉంది. ఏ శాఖ మంత్రి దగ్గరకు వెళ్లినా ముఖ్యమంత్రిని అడిగి చేస్తాననే చెబుతుండేవారు. వన్ మ్యాన్ షో గా వ్యవహారాలన్నీ సాగాయి. కెసిఆర్ పిల్లలు, బంధువులు తెలంగాణ ఉద్యమంలో పోరాడి, ఎన్నికల్లో గెలిచి పదవులు చేపట్టారని వాదించే కెసిఆర్ 'భజన మండలి' ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కెసిఆర్ ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ఆ కుటుంబానికి 'ఎటిఎం' గా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక కెసిఆర్ కుటుంబం అవినీతి మీద విచారణ చేపడతామంటూ ఎన్నికలకు ముందు ప్రకటించినట్టుగానే పిసిఘోష్ కమిషన్ ను నియమించి, ఆ రిపోర్టు ఆధారంగా కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం ముందు 'దోషులు'గా ఎస్టాబ్లిష్ చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయం సాధించారు. మిషన్ భగీరథ, ఔటర్ రింగ్ రోడ్ టోల్ కేటాయింపులు వంటి వాటిలోనూ అవినీతిపై ఆరోపణలున్నవి. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల మీద భూ ఆక్రమణ ఆరోపణలు వచ్చాయి. ధరణి వెబ్ సైట్ సవరణలను ఆధారం చేసుకుని వేల కోట్ల లావాదేవీలు తెలంగాణలో జరిగినట్లు కవిత ఆరోపణలే సాక్ష్యం. తెలంగాణ ఏర్పడ్డాక భూ ఆక్రమణలు పెరిగాయి. ఇసుక మాఫియా పెరిగింది. రియల్ ఎస్టేట్ వాళ్లే రాజకీయాలను శాసిస్తు వచ్చారు. తానొక్కడే తెలంగాణ కోసం కొట్లాడినట్టు కెసిఆర్ చెప్పుకుంటూ వచ్చారు. తనను ప్రశ్నించడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమే అని ప్రచారం చేశారు. ఇలా నిరంకుశ పాలనను తీసుకొచ్చి, దాని చాటున విచ్చలవిడిగా వనరులను దోచుకోవడానికి అధికారాన్ని వాడుకున్నారు. కుటుంబ ఆర్థిక బలం పెంచుకుని దాని ఆధారంగా రాజకీయ అధికారం చెలాయించారన్న అభియోగాలున్నవి.

## గురువుల ప్రాధాన్యతకు గుర్తింపు...

మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుల్లో గుణాత్మకమైన మార్పురావాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందుకుని నాణ్యతా ప్రమాణాల గల విద్యను భావితరాలకు అందించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. విజ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింప చేసి, అభివృద్ధికి ఆలంబనగా ఉండాలి. ఉపాధ్యాయులు నవ ప్రపంచ నిర్మాతలు. విద్యార్థులకు మార్గ నిర్దేశకులు. విశ్వానికి వెలుగు రేఖలు ఉపాధ్యాయులు.

ఉపాధ్యాయుల హక్కులను బాధ్యతలను గుర్తు చేస్తూ, వారిని గౌరవించే ప్రక్రియలో భాగంగా విద్యా రంగానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5 వ తేదీని జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అజ్ఞానమనే అంధకారం నుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింపచేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ప్రపంచ ప్రగతి సాధన ఉత్తమ విద్య ద్వారా మాత్రమే సాధ్యం. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పి, విద్యార్థుల్లో నైపుణ్యానికి ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలి. కంఠస్థం చేయడం వలన కంఠశోష తప్ప ప్రయోజనం శూన్యం. దురదృష్ట వశాత్తూ ఈనాటికీ చాలా మందికి విద్యావకాశాలు గగనకుసుమంలా మారాయి. కొంతమంది ఇంకా బాల కార్మికులుగా, వీధి బాలల్లా మిగిలి పోతున్నారు. ఒకవైపు ఇలాంటి పరిస్థితులు తాండవిస్తుంటే, మరొకవైపు నాణ్యతలేని విద్యల వలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. నైపుణ్యం లోపించిన చదువుల వలన ప్రగతి సాధ్యం కాదు. ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. నాణ్యమైన విద్య దేశంలో ప్రతీ ఒక్కరికీ అందాలి. సక్రమమైన విద్యల వలన విద్యావంతులు విభిన్న రంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి దేశాభివృద్ధిని శిఖరాగ్ర భాగంలో నిలబెట్టగలరు. ప్రపంచగతిని మార్చగలరు. విద్యార్థులంతా చక్కని విద్యా సాధనతో విలువలతో కూడిన నవ ప్రపంచాన్ని సృష్టించడమే ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం కావాలి. భావితరాల బంగారు భవిష్యత్తులో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించాలి.

(సెప్టెంబర్ 5,ఉపాధ్యాయ దినోత్సవం)

సుంకవల్లి సత్తిరాజు,
9704903463.

## గ్రహణం వీడని నక్కలగండి ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు

ఎస్ఎల్‌బిసి నక్కలగండి ప్రాజెక్టు కోసం 40 ఏళ్ల క్రితం మొదలైన ఉద్యమ ప్రస్థానం, దాని కోసం ఎన్నో ఉద్యమాలు, ఎన్నో సమరశీల పోరాటాలు, వందల కిలోమీటర్ల పాదయాత్రలు చేసి కృష్ణ జలాల కోసం ఎదురుచూసి వయసు మళ్ళిన, అమరులైన, అభాగ్యులైన బీద, పేద, బక్క రైతులు ఎందరో. నల్గొండ జిల్లా కరువు మండలాలుగా పేరుగాంచిన గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, ఆలేరు, నల్గొండ ప్రజల రైతుల బ్రతుకు లు అగమ్యగోచరం. వర్షాధార పంటలపై ఆధారపడి జీవించే ఈ ప్రాంత ప్రజ లు వర్షం ఉంటే పంటలు, లేకుంటే వలసలు వారి జీవన విధానం. అందుకే 2007వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ. రాజశేఖర్ రెడ్డి గారు నక్కలగండి వద్ద ప్రాజెక్టు కోసం శంకుస్థాపన చేశారు. ఆ ప్రాజెక్టులోకి 7.5 టిఎంసి కెపాసిటీ గల నీటిని నింపడానికి శ్రీశైల సొరంగ మార్గం ద్వారా నీటిని తీసుకొచ్చి నక్కలగండిని నింపి దానిద్వారా కరువు ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, నల్గొండ, ఆలేరు నియోజకవర్గాల ప్రజలకు రెండు లక్షల 50 వేల ఎకరాల సాగునీరు కోసం మరియు అక్కడి ప్రజల త్రాగునీరు అలాగే హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పడిన ప్రాజెక్టు నేటికీ 20 సంవత్సరాలైనా దానికి ముగింపు, ముక్తి కలగలేదు, గ్రహణం వీడలేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు మారినా, అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు మారిన ఆ ప్రాజెక్టు దశ మాత్రం మారలేదు. ఇప్పటికీ అనాథగానే మిగిలి ఉంది, అసంపూర్తిగానే ఉంది. సొరంగం పూర్తి కాలేదు. ప్రాజెక్టుకు అనుబంధ కాలువలు ఇంకా మొదలు పెట్టలేదు. ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అందని కుటుంబాలు ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నాయి. కేవలం ఐదు సంవత్సరాలలో పూర్తిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం పాలకులు, 20 సంవత్సరాలైనా నక్కలగండి ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు? ఇది ఆ ప్రాంత అధికార, రాజకీయ పార్టీల, నాయకుల చేతగానితనం, ప్రభుత్వాలను ప్రతిఘటించే తిరుగుబాటుతత్వంలేని నాయకులు అసమర్థతతో ప్రాజెక్టుకు విముక్తి కలగడం లేదు. ప్రాజెక్టుకోసం గత ప్రభుత్వం అరకొర నిధులు ఇవ్వడం, అవి అందులో పని చేసే ఉద్యోగుల జీతభత్యాల కోసం సరిపోయేవి. పది సంవత్సరాల కాలయాపన తర్వాత ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించినా ప్రాజెక్టు పని మాత్రం వేగవంతం కావడం లేదు. సొరంగం కంటే ముందుగా ప్రాజెక్టు కట్టను పూర్తిచేసి దానికి గేట్లు అమర్చి ప్రాజెక్టు గల అనుబంధ కాలువలను పూర్తి చేస్తే బాగుండేది. ఎందుకంటే దుందుభి (డిండి) నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు దుందుభినది సంవత్సరంలో వర్షాకాల సమయంలో కనీసం నెలరోజులు పొంగి ప్రవహించి ఆ నీరు మొత్తం వృధాగా నాగార్జునసాగర్ లోకి అటు నుండి సముద్రం పాలవుతుంది. వృధాగా పోయే ఈ నీటితో నక్కలగండి ప్రాజెక్టును నింపవచ్చును. ఆ ప్రాజెక్టును కొంతమేర నీటితో నింపితే అక్కడి ప్రజలకు బావులు, బోర్లు తేమతో ఉంటాయని వారి నమ్మకం. నాలుగు దశాబ్దాల కాలం నుండి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, వందల కిలోమీటర్ల పాదయాత్రలు, ఎడ్ల బండ్లతో ఊరేగింపులు చేసినా ఆ ప్రాంత మట్టి మనుషుల ఓపికను, సహనాన్ని, మంచితనాన్ని వారి మనోభావాలను పాలకులు అర్థం చేసుకుంటారని బడ్జెట్లో ఎస్ఎల్‌బిసి నక్కల గండి ప్రాజెక్టుకు ప్రత్యేక నిధులు కేటాయించి మీకు మిగిలిన మూడేళ్ల పరిపాలన కాలంలోనైనా గ్రహణం పట్టిన ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, ఆ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం ప్రతి గ్రామానికి కృష్ణమ్మ జల ప్రవాహం చేరాలని దానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, మరో ఉద్యమానికి నాంది పడే అవకాశాలు లేకుండా పాలకులు పరిశీలిస్తారని, ప్రాజెక్టును పూర్తి చేస్తారని ఆ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

యాసాని కరుణాకర్ రెడ్డి
STUTS రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
9866103202

చలో చండీఘడ్
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
25వ కాంగ్రెస్
21-25 సెప్టెంబర్, 2025
చండీఘడ్ (పంజాబ్)

## సిపిఐ మొదటి కాంగ్రెస్

### బొంబాయి, 1943



1943 మే 23 నుంచి జూన్ 1 వరకు బొంబాయిలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) మొదటి కాంగ్రెస్ (జాతీయ మహాసభ) జాతీయ జీవనంలో గొప్ప సంఘటన. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ముమ్మరంగా రాజకీయ పోరాటాల మధ్యలో ఆ మహాసభ జరిగింది. ప్రపంచ ఫాసిజం ప్రథమ శత్రువుగా పోరాటం చేయాలని అది నిర్ణయించింది.

పార్టీపై నిషేధం అంతకుముందే ఎత్తివేయబడింది. పార్టీ కాంగ్రెస్‌కు దేశం నలుమూలలనుంచీ 139 మంది ప్రతినిధులు హాజరైనారు. దేశ రక్షణకోసం నేషనల్ ఫ్రంట్ (జాతీయ సంఘటన), జాతీయ ప్రభుత్వం గూర్చి అది చర్చించింది. 'పీపుల్స్ వార్' (ప్రజాయుద్ధం) పిలుపు ఇచ్చింది. ఫాసిస్టు వ్యతిరేక సంఘటన ఏర్పాటు అందులో కీలకాంశం. ఆ సమయానికి పార్టీ సభ్యత్వం 5000 నుంచి 15,000లకు పెరిగింది.




1931 పార్టీ నిబంధనావళి స్థానంలో 1943 నిబంధనావళి ఆమోదించబడింది. అప్పటికి పార్టీ జాతీయశక్తిగా ఎదిగింది. పార్టీ పెద్ద ఎత్తున ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్టీ(మాస్ పార్టీ)గా రూపొందే బాటలో ఉంది. స్వాతంత్ర్య ప్రేమికులైన ప్రజలందరి జాతీయ ఐక్యసంఘటన నిర్మాణం కర్తవ్యంగా పార్టీ నిబంధనావళి నిర్దేశించింది.

సిపిఐ చిహ్నం ఐదు కోణాల ఎర్రని నక్షత్రం. దాని మధ్యలో అడ్డంగా సుత్తి–కొడవలి. దానిచుట్టూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అని ముద్ర.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి.సి.జోషి ఎన్నుకోబడ్డారు.

### భారతదేశ స్వాతంత్ర్యం : సిపిఐ

ఎన్నో పోరాటాలతో ఆగస్టు 15, 1947న సాధించుకున్న భారతదేశ స్వాతంత్ర్యాన్ని పిసి జోషి నాయకత్వంలో సిపిఐ హృదయపూర్వకంగా స్వాగతించింది. అనేక సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహించింది. సిపిఐ వారపత్రిక "పీపుల్స్ ఏజ్" 1947 ఆగస్టు 3న ఇలా రాసింది: "శతాబ్దాలపాటు యూనియన్ జాక్ (బ్రిటిష్‌రాజు పతాకం) ఎగిరిన చోట భారతదేశ జాతీయ పతాకం ఎగురుతుంది...భారత ప్రజల విముక్తి పోరాటంలో అది చారిత్రక మైలురాయిగా ఉంటుంది." స్వాతంత్ర్యంపై 'పీపుల్స్ ఏజ్' ప్రత్యేక సంచిక తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వేడుకల్లో సిపిఐ పాల్గొన్న సమాచారాన్ని ప్రచురించింది.

### ప్రధాన కార్యదర్శి పి.సి.జోషి

పూరణ్ చంద్ జోషి 1907 ఫిబ్రవరి 14న ఉత్తరప్రదేశ్ (ఇప్పుడు ఉత్తరాఖండ్)లోని అల్మోరాలో జన్మించారు. అలహాబాద్ యూనివర్శిటీనుంచి ఎం.ఎ. ఉత్తీర్ణులైనారు. ఆయన ఎంతో ప్రతిభావంతుడు. 22 ఏళ్ల వయస్సులోనే మీరట్ కుట్ర కేసు (1929–33) ఖైదీల లీగల్ వర్క్ అంతా చూశారు. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి అయిన కొద్దికాలానికే ఆయన్ను అరెస్టు చేశారు. 1928–29లో జవహర్‌లాల్ నెహ్రూ, యూసుఫ్ మెహెరల్లీతో కలిసి యూత్ లీగ్ ఉద్యమం నిర్మించారు. 1928 సెప్టెంబర్‌లో జరిగిన వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ మహాసభ ఆయనపై గాఢమైన ముద్రవేసింది. త్వరలోనే దాని ఉత్తరప్రదేశ్ యూనిట్‌కు కార్యదర్శి అయినారు. మీరట్ కుట్ర కేసులో దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 31మంది కమ్యూనిస్టులతోపాటు జోషిని 1929 మార్చిలో అలహాబాద్‌లోని హోల్లాండ్ హాలునుంచి అరెస్టు చేశారు. జోషి ఆ సమయంలో యంగ్ కామ్రేడ్స్ లీగ్ కార్యదర్శిగా ఉన్నారు.



1933లో జైలునుండి విడుదలైనాక, నవంబర్‌లో సిపిఐ తాత్కాలిక కేంద్ర కమిటీలోకి జోషిని తీసుకున్నారు. అజయ్‌ఘోష్, ఆర్‌డి భరద్వాజ్ తదితరులతో కలిసి పార్టీ పునర్నిర్మాణానికి, పార్టీ కేంద్రం పనిచేయటానికీ కృషి చేశారు. 1935లో పార్టీ ప్రత్యేక సమావేశంలో జోషి తమ 28వ ఏట సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1947 చివరి వరకు ఆయన పదవీకాలం పార్టీ చరిత్రలో అత్యంత ఫలప్రదమైన కాలం. ఆయన నాయకత్వ కాలంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్‌ను బలమైన వామపక్ష ప్రభావం కలిగిన విశాల సంఘటనగా పరివర్తన గావించారు. సిఎస్‌సి, డబ్ల్యుపిపిల ఏర్పాటు, వామపక్షవాదులను ఏకం చేయటం, సంయుక్త ప్రజాసంఘాల నిర్మాణం, సిపిఐ పరిధులకు మించి, చైతన్యవంతులైన ప్రజల్లోని అపారమైన విభాగాలను రాడికలైజ్ చేసింది.

పి.సి.జోషి కళలు, సంస్కృతికి సామూహిక ప్రజాస్వామిక, విప్లవాత్మక రూపం ఇచ్చారు. పాటలు, నాటకం, కవిత్వం, సాహిత్యం, రంగస్థలం, సినిమా వగైరా ప్రజలను చైతన్యపరిచే, రాడికలైజ్ చేసే వాహకం అయినాయి. 1943–44లో గాంధి – జోషి ఉత్తర ప్రత్యుత్తరాలు బహు ప్రసిద్ధమైనవి.

1943 సిపిఐ మొదటి మహాసభ రాజకీయ సభ మాత్రమేగాక సాంస్కృతిక సభ కూడా. అభ్యుదయ రచయితల సంఘం, ఇప్టా(ప్రజానాట్యమండలి) ఆ స్ఫూర్తినుంచే ఉద్భవించాయి.

1946సహా అనేక ఎన్నికల్లో జోషి పార్టీని నడిపించారు. కయ్యూరు, పున్నప్ప, ఆర్ఐఎన్ తిరుగుబాటు, తేభాగ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది ఆయన నాయకత్వం కాలంలోనే. అయితే పార్టీలోని కొందరు ఆయన్ను రాజీవాదిగా, వర్గ శత్రువుతో కుమ్మక్కువాదిగా ముద్రవేశారు. ఈ గ్రూపుకు బిటి రణదివె నాయకుడు. 1947లో ప్రధాన కార్యదర్శిగా జోషిని తొలగించి బిటిఆర్‌ను నియమించటం పార్టీకి వినాశకరంగా పరిణమించింది. 'రివిజనిస్టు' ముద్రవేయబడిన జోషీ జీవితంలో కూడా అది అత్యంత బాధాకరమైన, గడ్డుకాలం. 'అల్ట్రా విప్లవ పంథా'తో జోషిని అన్యాయమైన విమర్శకు గురిచేశారు. పార్టీ నిర్మాణం నుంచి దూరంపెట్టారు, అన్యాయమైన నిందలన్నీ మోపారు.

పార్టీ నిర్మాణంలోకి పి.సి.జోషి పునరాగమనం చాలా నెమ్మదిగా జరిగింది. పాల్ఘాట్ కాంగ్రెస్ (1956)లో ఆయన కేంద్ర కమిటీలోకి వచ్చారు. 1958లో 'న్యూ ఏజ్' ఎడిటర్ బాధ్యతలు అప్పగించారు. తన చివరి సంవత్సరాల్లో జోషి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో 'భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం'పై పురాపత్రాల విభాగం నిర్మించారు. 'పి.సి.జోషి ఆర్కైవ్స్' విభాగం ఇప్పటికీ ఉంది. 1978లో భటిండా కాంగ్రెస్ జోషికి అపూర్వ స్వాగతం పలికింది.

పి.సి.జోషి 1980 నవంబర్ 9న మృతి చెందారు.

# రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ పరికరాలు

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** రైతుల శ్రమను తగ్గించి ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడిపై పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. మండలంలోని రైతులు తైవాన్స్ ప్లేయర్లు , రోటవేటర్లు, ట్రాక్టర్ నాగండ్లు, పవర్ విడర్‌లు, గడ్డి కట్ చేసే యంత్రాలు, పవర్ టిల్లర్లు, వరిగడ్డి కట్టే యంత్రాలను తక్కువ ధరకే పొందవచ్చని , ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పరికరాల వాడకంతో శ్రమ వ్యయం తగ్గి దిగుబడులు పెరుగుతాయి అన్నారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామానికి చ ఎందిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కృష్ణకిశోర్‌కు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** భారతీయ జీవితబీమా సంస్థ 69వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ముగింపు వేడుకలలోభాగంగా కల్వకుర్తి ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో గురుదివస్ సందర్భంగా డెవలప్‌మెంట్ ఆఫీసర్ కృష్ణకిశోర్‌ని ఏజెంట్ల బృందం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానంచేశారు. వారితోపాటు బ్రాంచ్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, ఎడిఎం చంద్రశేఖర్, ఎబిఎం రాజబాబు, ఏజేంట్స్ దుగ్గిఅశోక్‌కుమార్, తిమ్మయ్య, కుమారస్వామి, సురేష్, వెంకటయ్య, బ్రాంచ్ స్టాఫ్ బృందం పాల్గొన్నారు.

# కారు ఢీ : ముగ్గురికి గాయాలు



**ప్రజాపక్షం/అచ్చంపేట :** అచ్చంపేటపరిధిలోని గట్టుతుమ్మెన్‌వద్ద కారు ఢీకొట్టడంతో అచ్చంపేటకు చెందిన ముగ్గురు కౌన్సిలర్లకు తీవ్రగాయాలైనట్లు బల్మూరు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు ఆకులవెంకటేష్, కటకం రఘురాం, గౌరీశంకర్‌తోపాటు మరో ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు నాగర్‌కర్నూల్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి గురువారం హాజరయ్యారు. అనంతరం తిరిగివస్తుండగా గట్టుతుమ్మెన్‌గేటువద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అందులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో నాగర్‌కర్నూల్‌లోని గాయత్రీ ఆస్పత్రికి తరలించారు.

**ఎమ్మెల్యే పరామర్శ :** గురువారం గట్టుతుమ్మెన్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎమ్మెల్యే వంశీకృష్ణ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి బాధితులకు సరైన వైద్యం అందించాలని సూచించారు. అవసరమైతే హైదరాబాద్‌కు తరలించాలని వైద్యాధికారులకు సూచించారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బల్మూర్ పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ జడ్చర్ల :** జడ్చర్ల జాతీయ రహదారిపై గత ఫ్లై ఓవర్ మీద కొడైకెనాల్ నుంచి హైదరాబాద్ వేళుతున్న కారు ఎదురుగా వెళ్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టడంతో రోహిత్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై జయప్రసాద్ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం అతివేగంగా వెళుతున్న కారు ముందుగా వెళ్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టడంతో ముందరి భాగంలో కూర్చున్న రోహిత్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలు కావడంతో హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. ప్రమాద సంఘటనలో కార్ పూర్తిగా ముందుభాగంతో మృతదేహాన్ని తీయడానికి ఇబ్బందిగా మారినట్లు అక్కడున్న వారి పేర్కొన్నారు. మృతదేహాన్ని తీయడానికి ఇబ్బందిగా మారినట్లు అక్కడున్న వారి పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బలే బలే తగిలించి కుటుంబ సభ్యులకి అప్పగిస్తామని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం

### ఎస్ఐ కె.శ్రీనివాస్

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** ర్యాగింగ్‌భూతాన్ని తరిమివేసి, సురక్షితమైన స్నేహపూర్వక విద్యావాతావరణాన్ని సృష్టించుకుందామని ఎస్ఐ కె.శ్రీనివాస్ అన్నారు. పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ర్యాగింగ్ అనేది మానవత్వవిలువల విరుద్ధమని, ఇది విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు. విద్యార్థులమధ్య స్నేహభావం కొరవడుతుందన్నారు. విద్యా వాతవరణాన్ని కలుషితం చేస్తుందన్నారు. ర్యాగింగ్ మానసికంగా కృంగదీసి ఆత్మహత్యలకుకూడా దారితీస్తుందన్నారు. ఈసమావేశంలో వైస్‌ప్రిన్సిపాల్ చరణ్‌తేజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పార్వతి, సంతోషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విమర్శించే స్థాయి మీదికాదు

### మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డిని విమర్శించే స్థాయి బిజినేపల్లి మండలనాయకులకులేదని బిజినేపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రైతన్నలకు యూరియాకొరత అనేమాట వినపడకుండా సకాలంలో రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. అంతేకాని ఇష్టం వచ్చినట్లుగా గల్లీ లీడర్లలాగా మాజీ ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగం జనార్దన్‌రెడ్డి మర్రిజనార్దన్‌రెడ్డి చేతిలో ఘోరంగా 50వేల ఓట్లతేడాతో ఓడిపోయిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. మర్రిజనార్దన్‌రెడ్డి గురించి మరోసారి మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీరైతు సమితి మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, పులేందర్ రెడ్డి, ఎంపిటిసిలు బాలస్వామి, మాజీసర్పంచ్ మహేష్, శేఖర్‌రావు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో అక్రమాలు అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలోని గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించగా వాటిపై రెండు రోజులుగా స్థానిక రైతు వేదికలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలలో 572 పనులు చేపట్టగా 4 కోట్ల 64 లక్షల 95వేల 98 రూపాయలు ఖర్చు చేశారు. కూలీలకు రూ. 4 కోట్ల 32 లక్షల 42వేల 189లు కూలీలకు ఇవ్వగా రూ.32లక్షల 52 వేల 909లు, సామాగ్రి కోసం ఖర్చు చేసినట్లు పంచాయతీరాజ్ పనులకు ఒక కోటీ 53 లక్షల 43వేల 658 ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వివిధ గ్రామాలలోని ఉపాధి పనులలో ఫీల్డ్ అసిసెంట్లు, మేట్లు కలిసి బినామీ పేర్లతో కూలి డబ్బులు, పనులకు రాని వారి పిల్లలు కూడా మాస్టర్‌లో చూపించారని , జరిగిన పని కంటే ఎక్కువ పని జరిగినట్లు మాస్టర్ లో రాసి డబ్బులు డ్రా చేసినట్లు అధికారులు గుర్తించగా వారి నుంచి పెనాల్టీ రూపేనా రూ.41,500లు, ఒక లక్షా తొమ్మిది వేల 148లు అలాంటి వారి నుంచి డబ్బులను రికవరీ చేయించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని , డిఆర్డీఓ ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, అంబుడ్స్మెన్ సత్యనారాయణ రెడ్డి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ గంగరాజు, క్వాలిటి కంట్రోల్ అధికారులు హరిత, ఆంజనేయులు, ఎపిఓ శేఖర్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శులు , ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు వేదిక ధ్వంసంపై దర్యాప్తు

**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం క్లస్టర్ గ్రామంలో ఉన్న రైతు వేదిక తలుపులు , కిటికిలను ధ్వంసం చేయడంపై ఫిర్యాదులు రావడంతో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ రెడ్డి విచారణ చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో ఎవరు మద్యం తీసుకోరాదని , ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులకు, యువకులకు శాంతి భద్రతల విషయంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యుగంధర్ రెడ్డితో పాటు, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేతావత్ కృష్ణ, ఏఈఓ ప్రశాంత్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# జడ్చర్లకు భద్రతా కవచం- ఆధునిక అగ్నిమాపక కేంద్రం

### జడ్చర్లలో సెట్విన్ శిక్షణా కేంద్రం తో కొత్త భవిష్యత్తు

### చాపలు, రొయ్యల పెంపకానికి

### రూ.122 కోట్ల భారీ కేటాయింపు : మంత్రి శ్రీహరి



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల మున్సిపాలిటీలోని జౌకినగర్‌లో నిర్మితమైన సెట్విన్ శిక్షణా కేంద్రం, రూ.47లక్షల వ్యయంతో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ సౌజన్యంతో సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించిన అగ్నిమాపక కేంద్రం నూతన భవనాలను రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడలు, యువజన సేవలు, మత్స్య వాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక విభాగానికి తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఆధునిక పరికరాలు, సిబ్బంది. ఈ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. జడ్చర్ల పరిసర ప్రాంతాలకు ఈ కేంద్రం భద్రతా పరంగా మేలైన తోడ్పాటు అందిస్తుందని మంత్రివర్యులు తెలిపారు. మండల స్థాయిలో కూడా అగ్నిమాపక కేంద్రాలు విస్తరించేందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ బాలాది సరిత,ఆర్.డి.ఓ.నవీన్, జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, హెటిరో ల్యాబ్స్ ప్రతినిధులు సుధాకర్, రవి కిరణ్, ఫణి, మున్సిపల్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, తహశీల్దార్ నర్సింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

**యువత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ**

నిరుద్యోగ యువతకు టెక్నికల్ నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడలు, యువజన సేవలు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. జడ్చర్లలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణా కేంద్రం వందలాది యువతకు ఆశాకిరణంగా నిలుస్తుందని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని, ఉపాధి మార్గలను సృష్టించుకోవచ్చు అని అన్నారు.

**ముదిరాజ్ వర్గ సంక్షేమం :** 75 ఏళ్ల చరిత్రలో ముదిరాజ్ సామాజిక వర్గానికి, మత్స్యశాఖకు నాకు మొదటి మంత్రిగా అవకాశం రావడం గర్వకారణం. నా మొదటి కేబినెట్ సమావేశంలోనే చాపల్ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. సిఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి 122 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ బాలా ది సరిత, ఆర్‌డిఓ. నవీన్, మున్సిపల్ కమిషనల్ లక్ష్మారెడ్డి, తహశీల్దార్ పాల్గొన్నారు.

# శానిటరి అధికారుల వేధింపులపై భగ్గుమన్న కార్మికులు

### సిహెచ్ఓ రామ్ నాయక్, ఎస్‌హెచ్ఓ నరేందర్ ని సస్పెండ్ చేయాలి : ఆసుపత్రి కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య , సెక్యూరిటీ , పేషెంట్ కేర్ సూపర్‌వైజర్ కార్మికుల పట్ల ఆసుపత్రి కొద్దిమంది సిహెచ్ఓ, ఎస్‌హెచ్ఓల వేధింపుల మాట్లాడడానికి వెళ్లిన మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఇతర కార్మికులపై ఎస్‌హెచ్ఓ నరేందర్, సిహెచ్ఓ రామ్ నాయక్‌లు పరుష పదజాలంతో దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా దాడికి యత్నించడంపై పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ కార్మికులు భగ్గుమన్నారు. నిమిషాల వ్యవధిలోనే కార్మికులు విధులు బహిష్కరించి ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డా.సునీల్ కార్మికుల వద్దకు చేరుకుని సూపరిండెంట్ డిఎంఇ సమావేశానికి వెళ్లారని, కార్మికుల ఇబ్బందులపై రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి సర్ది చెప్పడంతో కార్మికులు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్‌వైజర్ కాంట్రాక్టు కార్మికులను శానిటరీ అధికారులు మనుషులుగా కూడా చూడడం లేదని ధ్వజమెత్తారు. సిహెచ్ఓ రామ్ నాయక్, ఎస్‌హెచ్ఓ నరేందర్, ప్రవీణ్‌లు కార్మికుల పట్ల వ్యవహార తీరుపై, రాతపూర్వకంగా గతంలో మరియు ప్రస్తుత సూపరిండెంట్‌కి కూడా ఫిర్యాదులు చేయడం జరిగిందని అన్నారు. దీంతో మరింత వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే సిహెచ్ఓ ఎస్‌హెచ్ఓ లపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ యూనియన్ నాయకులు కార్మికులు, బి.చెన్నయ్య, మొగులయ్య, రంగన్న, జే.నరసింహ, బాలకోటి, రాఘవేందర్, యాదయ్య, భీమయ్య, మన్యం, మున్నా, గొండెలి యాదయ్య, మన్యం, యాదగిరి, తిరుపతి, శ్రీను, లోకేష్, పద్మమ్మ, సత్యమ్మ, లక్ష్మ మ్మ, వెంకటమ్మ, జమున, అలివేల, బాలమని, శిరీష, కవిత, చిట్టెమ్మ, లక్ష్మి , పద్మ, ఇందిరా, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లకు చదువే ఆధారం కలెక్టర్



**ప్రజాపక్షం/నారాయణపేట్ :** ఆడపిల్లలు చదివితే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మక్తల్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ రికార్డులు స్టాక్ రూమ్ వంటగది మరుగుదొడ్లు తదితర వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట గదిని, పరిసరాల పరిశుభ్రత నాణ్యమైన కూరగాయలు వాడాలన్నారు. అలాగే వంట సామాగ్రి స్టాక్ రూమ్ పరిశీలించి ప్రతి రోజు పరిశుభ్రమైన వంటను తయారుచేసి కమిటీ పరిశీలించాకే విద్యార్థినులకు వడ్డించాలన్నారు. మెనూ బోర్డును పరిశీలించారు. పాఠశాలలో బోధనా విషయంలో ఉపాధ్యాయులు సబ్జెక్టు వైస్ గా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల కంటే ఈసారి ఇంకా ఎక్కువ శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల చదువుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతి సదుపాయాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తహశీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాములు, పాఠశాలల ప్రత్యే అధికారి, అధికారులు ఉన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయులపాత్ర అపారం

### మంత్రి జూపల్లికృష్ణారావు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** విద్యకు తెలంగాణప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతోపాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపాత్ర అపారమని, ప్రతి విద్యార్థిలోదాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని రాష్ట్ర ఎక్సైజ్అండ్ ప్రొహిబిషన్, సాంస్కృతికశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణపరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వేన్షన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కలెక్టర్ బదావత్‌సంతోష్, స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డినారాయణరెడ్డిలుహాజరై జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాస్థాయికి ఎంపికైన 52మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమోంటో, శాలువా, పూలమాలతో సత్కరించారు. ఉపాధ్యాయవృత్తినుంచి వచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తారని అన్నారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో విద్యకీలకపాత్ర పోషిస్తుందని భావించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నామన్నారు. విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు తరగతిగదులు, ఫర్నిచర్, పాఠ్యపుస్తకాలు వంటి మౌలిక వనరుల సరఫరాతోపాటు , పోషకాహరంతోకూడిన మెరుగైన బోజన సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ రమణారావు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి, కిరణ్‌కుమార్, మండల విద్యాధికారులు, స్కూల్‌కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుంకాలపై సుప్రీంకోర్టుకెక్కిన ట్రంప్

### త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి

**వాషింగ్టన్ :** అమెరికాతో వాణిజ్యం చేసే దేశాలపై ఇష్టానుసారంగా భారీ సుంకాలు విధించే న్యాయపరమైన హక్కు ప్రభుత్వానికి లేదని అప్పీల్స్ కోర్టు తీర్పు చెప్పడంతో ట్రంప్ పాలనా యంత్రాంగం గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును యుద్ధప్రాతిపదికపై పరిష్కరించాలని, ఈ కేసు పెండింగ్‌లో ఉండిపోతే పన్నుల వసూళ్ళకు, ఉత్తర్వుల జారీ, అమలుకు తీవ్ర ఆటంకాలతోపాటు ఆదాయనష్టం జరుగుతుందని అమెరికా సుప్రీంకోర్టుకు ట్రంప్ యంత్రాంగం తెలియజేసింది. ఐతే ఇప్పటికే ఈ టారిఫ్‌లపై రెండుసార్లు కోర్టుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. ఒకసారి ఫెడరల్ కోర్టులో, రెండోసారి అప్పీల్స్ కోర్టులో 7–4 మెజారిటీ తీర్పుతో ట్రంప్‌కు వ్యతిరేకత ఎదురైంది. ఈ తప్పుల తడక టారిఫ్‌లవల్ల ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అల్లకల్లోలమవుతున్నాయి. ఆర్థికవృద్ధి నెమ్మళించింది. యూరోపియన్ యూనియన్, జపాన్, ఇతర దేశాలపై కూడా ఒప్పందాల సందర్భంగా ట్రంప్ భారీగానే సుంకాలు విధించారు. ఈ ఆగస్టు నెలలో ఈ టారిఫ్‌లవల్ల అమెరికా ఆదాయం 159 బిలియన్ డాలర్లను దాదాపు రెట్టింపు పెరిగింది. దేశాధ్యక్షుడు ట్రంప్‌కు ఫెడరల్ చట్టాల ప్రకారం సుంకాలు విధించే హక్కు ఉందని అందువల్ల వేగంగా ఈ కేసు విచారణ పూర్తిచేసి తీర్పు వెలువరించాలని ఆయన యంత్రాంగం కోరింది. నవంబరునెల నాటికి కేసు విచారణ, వాదనలను పూర్తి చేయాలని ఫెడరల్ కోర్టు న్యాయమూర్తులకు సొలిసిటర్ జనరల్ డి.జాన్ సాయర్ విజ్ఞప్తి చేశారు. విదేశీ ప్రతినిధులతో సంప్రదింపులు కొనసాగించడానికి కోర్టు తీర్పు పెద్ద ఆటంకంగా ఉందని తెలియజేశారు. ఈ పన్నులు అంత భారీగా భారంగా లేవని ఆయన కొట్టిపారేశారు. ఐతే లిబర్టీ జస్టిస్ సెంటర్‌లో ఉన్న వ్యాజ్యాల డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ స్క్వాబ్ స్పందిస్తూ, ఈ పన్నులు చిన్న వ్యాపారులకు అతిభారంగా మారాయని, దేశంలో ధరలు పెరిగి సమస్యలు వస్తాయని, దీని వల్ల అనిశ్చితి ఏర్పడిందని అన్నారు.

ఈ చట్టవిరుద్ధమైన టారిఫ్‌లు చిన్న వ్యాపారులకు చాలా తీవ్రమైన హాని చేస్తాయన్నారు. అప్పీల్స్ కోర్టు తనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును ట్రంప్ విదేశీ ప్రభుత్వాల ప్రోత్సాహంవల్ల దాఖలైన కేసులవల్లేనని విమర్శించారు. ట్రంప్ విధించిన పన్నులు చెల్లబోవంటూ పలు దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన అప్పీల్స్ కోర్టున్యాయమూర్తి, న్యాయపరంగా ట్రంప్‌కు పన్నులు విధించే హక్కులేదని తేల్చి చెప్పారు. ఈ తీర్పు నుండి ఉపశమనం పొందడానికి సుప్రీంకోర్టుకు వెళ్ళేందుకు కూడా ట్రంప్ యంత్రాంగానికి వెసులుబాటు ఇచ్చారు. ఐతే తాత్కాలికంగా అప్పీల్స్ కోర్టు టారిఫ్‌లను వదిలేసింది.

**ట్రంప్ టారిఫ్‌లు భారత్‌తో ప్రాణాధార సంబంధాలకు ముప్పు**

భారత్‌పై ట్రంప్ ఏకపక్షంగా విధించిన భారీ టారిఫ్‌లవల్ల ఆ దేశంతో అమెరికాకున్న ప్రాణాధార సమానమైన సంబంధాలకు ముప్పు కలుగుతుందని అమెరికా చట్టసభ సభ్యుడు గ్రెగరీ మీక్స్ విమర్శించారు. అమెరికా విదేవీ వ్యవహారాల హౌస్ కమిటీలో ర్యాకింగ్ మెంబర్‌గా ఉన్న మీక్స్ డెమోక్రటిక్‌పార్టీకి చెందినవారు.

భారత్–అమెరికా భాగస్వామ్యానికి కాంగ్రెస్ మద్దతు ఎంతో అవసరమైనదని ఆయన పదే పదే ఉద్ఘాటించారు. గడచిన పాతికేళ్ళుగా రెండు దేశాలమధ్యా సంబంధాలున్నాయని, క్వాడ్ ద్వారా కూడా ఈ సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఉక్రేన్‌లో శాంతికి మన ఆశలను పంచుకోవాలంటే భారత్‌తో అమెరికా కీలక సంబంధాలకు ఈ టారిఫ్‌లు పెద్ద బెడదగా మారాయన్నారు. ఈ మేరకు ఆయన సోషల మీడియాలో పోస్టింగ్ పెట్టారు. దీనిపై అమెరికాలో ఉన్న భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా స్పందిస్తూ, మీక్స్ ఇస్తున్న మద్దతు ఎంతో గొప్పదన్నారు. ఆయనకు రుణపడి ఉంటామన్నారు.

భారత్ ఆందోళనలో ఆయన భాగం పంచుకుంటున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్‌లో ఇంధన ఎగుమతుల కాకస్ ఛైర్మన్ కారో మిల్లర్‌ను కూడా క్వాత్రా కలుసుకుని టారిఫ్‌ల విషయంపై చర్చించారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత ఒక దౌత్యవేత్తగా అమెరికా చట్టసభ సభ్యులను ప్రతిరోజూ కలుస్తూ వారి మద్దతు కూడగడుతున్నారు.



# జర్నలిస్టులు మెగా హెల్త్‌క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** సమాజంకోసం అనునిత్యంపాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబసభ్యుల ఆరోగ్యపరిరక్షణకోసం యశోద ఆస్పత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్‌వర్కింగ్‌జర్నలిస్టు (ఐజెయు) ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించబోయే ఉచితమెగాహెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.విజయ్‌కుమార్, సురేష్‌కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలకు, ప్రజలకు వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్యజీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈమెగా హెల్త్‌క్యాంపును యూనియన్లకు అతీతంగా జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టియూడబ్ల్యూజె ఐజెయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లిమల్లేష్ సెల్‌నెం.9704575988 సంప్రదించాలని కోరారు. వారితోపాటు రాష్ట్రకౌన్సిల్ సభ్యులు శ్యామ్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు వెంకటస్వామి, తాలుకా అధ్యక్షుడు సందుయాదగిరి ఉన్నారు.



# జాతీయ స్థాయి క్రీడల్లో నాలుగో స్థానం

**ప్రజాపక్షం/మక్తల్ :** ఉట్కూర్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఆర్.కళ్యాణి, కావలి హేమలత 44వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికై, తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున గత నెల 20 నుండి 25 వరకు బీహార్ రాష్ట్ర బుద్ధ గయ నగరంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని నాలుగో స్థానం సంపాదించి ప్రశంసా పత్రాలు పొందిన, జాతీయస్థాయి క్రీడాకారిణులైన ఆర్.కళ్యాణి, కె.హేమలతలను తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం , జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు ఈనెల 4న గురుకుల పాఠశాలలో రాష్ట్ర, జాతీయ స్థాయి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ, మెదటిసారిగా మా విద్యార్థినులు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ద్వారా సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం, జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, పిఇటిలు లావణ్య, మంజుల, సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


**ప్రజాపక్షం/వనపర్తి :** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన కొత్త ప్రతాపరెడ్డి , టీచర్ సుధాకర్ రెడ్డి, తండ్రి కేశవరెడ్డి గత రెండు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేశవరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనే గ్రామానికి చెందిన పీరయ్య సతీమణి చంద్రమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం ఎమ్మెల్యే పరామర్శించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాసులు, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , రమేష్ , యాపర్ల రాంరెడ్డి, గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి, రాములు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరుసగా ఏడో ఏడాది కూడా ఐఐటి మద్రాస్‌కు టాప్ ర్యాంకింగ్

**న్యూఢిల్లీ :** ఐఐటి మద్రాస్‌కు వరుసగా ఏడో సంవత్సరంలో కూడా నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో అగ్రస్థానంలో నిలబడింది. అదేవిధంగా అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా బెంగళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ వరుసగా పదో సంవత్సరంలో టాప్ ర్యాంకింగ్‌ను నిలబెట్టుకుంది. గురువారంనాడు ఈ ర్యాంకింగ్‌లను ఎన్ఐఆర్ఎఫ్ విడుదల చేసింది. కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ పదోవిడత ర్యాకింగ్‌లను ప్రకటించారు. ఐఐఎస్‌సి బెంగళూరు ఓవరాల్ కేటగిరీలో రెండోస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆ తర్వాత ఐఐటి ముంబయ, ఐఐటి ఢిల్లీలు మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. విశ్వవిద్యాలయాల కేటగిరీలో ఐఐఎస్‌సి బెంగళూరు రెండోస్థానంలో ఉండగా, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ప్రథమస్థానాన్ని నిలబెట్టుకుంది. మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మూడోస్థానం దక్కించుకుంది. కర్ణాటకలో యూరివర్సిటీ కూడా మొదటి ప్రైవేటు సంస్థ విభాగంలో ఎన్ఐఆర్ఎఫ్ మూడోస్థానం పొందింది. జామియా మిల్లియా ఇస్లామియా గత ఏడాది మూడోస్థానంలో ఉండగా, ఈసారి నాలుగోస్థానానికి దిగజారింది. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హిందూ కాలేజీ, మిరాండా హౌస్‌లు కాలేజీ కేటగిరీలో మొదటి,రెండు స్థానాలను నిలబెట్టుకున్నాయి. హన్సరాజ్ కాలేజీ, కిరోరి మాల్ కాలేజీ,సెయింట్ స్టీఫెన్ కాలేజీలు తర్వాతి స్థానాలు పొందాయి. తొమ్మిది ఐఐటిలు ఇంజనీరింగ్‌లోని టాప్ టెన్‌లో ఉన్నాయి.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్య సేవల కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలను పొందాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. రెడ్డికాలనీలో రమా మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు వ్యాపార దృక్పదాన్ని వీడి సేవా దృక్పదంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్‌నాయక్, ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, వైద్యులు రమాదేవి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



## బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** మండలంలోని 15 గ్రామపంచాయతీలోనూ నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దారు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రేషన్ దుకాణాల్లోనూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం సంసిణీ చేసినట్లు వారు తెలిపారు. మండలంలోని 1401 రేషన్ కార్డులు మంజూరైనట్లు వారు తెలిపారు. అర్హత ఉన్న వారందరూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్డులు అందజేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెక్కం శ్రీకాంత్ అన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితుడికి 22 ఏళ్ళ జైలు

35వేల జరిమాన :ఏడిజె 2 కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో బాధితురాలు తల్లి 18 డిసెంబర్ 2016 ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన క్రైమ్ నెంబర్ 139/2016 ఎస్సీ ఫోక్సో నెంబర్ 214/2018 u/s 452 ,506376 (1) (ఎన్) ఐపిసి అండ్ సెక్షన్ 5(హెచ్) ఆర్/డ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012 ఆండ్ ఆఫ్ పిఎస్ చండూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా గురువారం ఎడిజె 2కమ్ ఎస్సీ,ఎస్టీ కోర్టు అండ్ అత్యాచారం మరియు ఫోక్సో కేసుల కోర్ట్ నిందితుడికి దోషిగా నిర్ధారించి 1) సెక్షన్ 376 ఐపిసి అండ్ ఫోక్సో చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 25వేల జరినామ విధించారు. 2) ఐపిసి సెక్షన్ 452 1 సంవత్సరం కారాగార శిక్ష మరియు 5వేల జరినామ విధించారు. 3) ఐపిసి సెక్షన్ 506 1 సంవత్సరపు కారాగార శిక్ష 35వేల జారీనామా విధించారు. బాధితురాలుకి 10లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వార అందించాలని తీర్పు వెలవడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యాదారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందుతుడికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ రమేష్ కుమార్ , ఎస్ఐ భాస్కర్‌రెడ్డి,ప్రాసెక్యూషన్ కు సహకరించిన కె.శివరాంరెడ్డి నల్లగొండ డిఎస్‌పి, ప్రస్తుతం చండూరు సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వెంకన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్ ,సిడిఓ రామాంజనేయులు , లైజన్ అధికారులు ,లీగల్ ఆఫీసర్ భరోసా సెంటర్ కె.కల్పన ,పి.నరేందర్ ,ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## జంతువుల నియంత్రణకు కృషి

అన్ని రకాల జంతువుల సంరక్షణకు కేంద్రం ఏర్పాటు
కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అన్ని రకాల జంతువుల సంరక్షణకు పట్టణ సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని అవంతీపురం వద్ద సుమారు రూ.60లక్షలతో రెండు ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఎబీసీ కేంద్రాన్ని ఆమె ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇటీవల కుక్కలు చిన్నారులను, ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకోని మిర్యాలగూడలో సైతం ఎన్‌జీవోతో ఒప్పందం కుదుర్చుకోని నల్లగొండ మోడల్‌గానే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని రకాల జంతువుల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో కుక్కులను ఇక్కడికి తీసుకొచ్చి స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజిక్షన్లు, స్టెరిలైజేషన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రంలో కుక్కలు, కోతులతోపాటు అన్ని రకాల జంతువుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని కోరారు. అనంతరం కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి రూ.20వేల ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకం తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుంచి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరూ మృతిచెందినా మరణ ధృవీకరణ పత్రం తోపాటు అవసరమైన పత్రాలను గతంలో పోలిస్తే లక్షన్నరకు పైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకోని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందని పెంచాలన్నారు.



## ప్రతి పల్లెనూ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం అని చుట్టుపక్కల ప్రాంతాలలో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం అవుతుందని, చందంపేట మండలంలోని పొగిళ్ళ గ్రామంలో రూ. 3.50కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలతో రైతులు బాదపడుతున్నారని, ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తియితే రైతులకు విద్యుత్ సమస్య నుండి విముక్తి కలుగుతుందని తెలిపారు. అనంతరం పొగిళ్ళ, పాత కంబాలపల్లి, ఉస్మాన్‌కుంట, బొల్లారం గ్రామాలలో రూ. 3.67 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించు నున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కంబాలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుజ్జి, మాజీ ఎంపిపిలు సర్వయ్య, రమాదేవి గోవింద్, మండల అధ్యక్షులు భద్య, రాంసింగ్, లాల్‌సింగ్, సాధిక్, మల్లారెడ్డి, చంద్రబాబు, ఎంపిడివో లక్ష్మి, ఏఈ రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు చేయించండి : కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో జిల్లాలో అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్ & బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యా, ఆరోగ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ వర్షానికి దెబ్బతిన్న డ్రైనేజీ, ప్రధాన రహదారులు, పాఠశాల భవనాలు, ఆసుపత్రి భవనాలు, మంచినీటి సరఫరా పైపు లైన్, అంగన్వాడి కేంద్రాలకు సంబదించిన మరమ్మతు పనులను పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన రహదారులు, గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయించాలన్నారు. తెగిపోయిన పైపులైన్ కనెక్షన్, డ్రైనేజీ పనులను కూడా మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, పల్లె దవాఖాన, ఎక్కడ అయిన పాత భవనాలు ఉండి అవి ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్నట్లు అయితే వాటిని గుర్తించి వెంటనే రిపేర్లు చేయాలని సూచించారు. పాత స్కూల్ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు కూడా వర్షాలకు దెబ్బతిన్న వాటిని కూడా వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య



**ప్రజాపక్షం/చండూరు :** ముడిపత్తి పై 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా గురువారం చండూరు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం రామలింగయ్య మాట్లాడుతూ ముడిపత్తి 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దుచేసి పత్తికి ఎం ఎస్ పి సి 2ప్లెస్ 50శాతంతో క్వింటాలుకు 10వేల 75రూపాయల చొప్పున ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి 25లక్షల చొప్పున నష్టపరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమానికి ,వ్యవసాయానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టిఎ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశీయ పత్తి ధరపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ధర తగ్గించడంతో పెట్టిన పెట్టుబడులు రాకపోవడం వల్ల రైతులు మరిన్ని కష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. పత్తి దిగుమతుల సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ప్రతి క్వాంటాలుకు 10,075 రూపాయల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏఐకెఎస్ రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది వెంకన్న , రైతు సంఘం నాయకులు తిప్పర్తి రాములు , జక్కలి పరమేష్ , సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, సంఘం నాయకులు దోటి వెంకన్న, సిహెచ్ ఊషయ్య , ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## బోధనాభ్యాసన మేళాతో బోధన సులభం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** బోధనాభ్యాసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోధించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో గల రాయినిగూడెం వద్ద వికాస్ కాలేజీలో ఏర్పాటు చేసిన సూర్యాపేట మండల స్థాయి బోదనాభ్యసన (టిఎంఎల్ఎన్) ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన 213 స్టాల్స్‌ను సందర్శించి ప్రతి స్టాల్‌లో ప్రదర్శించిన బోధన పరికరాలను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకొని, సంబంధించిన ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించి ఇవి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచి అభ్యాసన ఫలితాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ అభినందించి ప్రోత్సహించారు. ఈ అభ్యాసన ప్రదర్శనలో 8 ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, కోఆర్డినేటర్ జనార్థన్, ఎంఈఓలు సక్రునాయక్, రవి, లింగయ్య, షరీఫ్, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా అందించి రైతులు పడుతున్న అవస్థలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ బ్యాంకును సందర్శించిన సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు గత రెండు, మూడు రోజుల నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న మండలానికి సరిపడా యూరియా రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మహిళలు వృద్ధులు లైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కావాల్సిన సరిపడా యూరియాను తీసుకురావాలని, మండలంలోని అన్ని గ్రామాలలో వరి, పత్తి రైతులకు యూరియా లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పల శాంతికుమార్, సిపిఐ నాయకులు యాట రామచంద్రు, సైదులు , రైతులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా నిమజ్జనం



**ప్రజాపక్షం/హాలియా:** రేపు నిర్వహించబోయే గణేష్ నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం చెక్ పోస్ట్ వద్ద చేపట్టబోయే గణేష్ నిమజ్జనం ప్రాంతమైన ఎడమ కాలువ ప్రాంతాలను ఆమె గురువారం పరిశీలించారు. ఆమె వెంట జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కూడా నిమర్జనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మండల అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి స్క్రీన్ లో ఏర్పాటు గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వినాయకుల వెంట వచ్చే అల్లరి మూఖ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. నిమజ్జనం వద్ద చట్టాన్ని వ్యతిరేకించే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముందే హెచ్చరికలు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డిఎస్‌పి శివరాంరెడ్డి, సీఐ సతీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, ఎండిఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం... నిండు ప్రాణం బలి

శోక సముద్రంలో తల్లిదండ్రులు
స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్
నిర్లక్ష్యం వహించిన పాఠశాల యాజమాన్యం పై చర్యలు :డిఇఒ





**ప్రజాపక్షం/నల్లగొండ:** పట్టణంలోని దుప్పలపల్లి రోడ్డులో గల మాస్టర్ మైండ్ ప్రైవేట్ స్కూల్‌లో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. నల్లగొండ మండలంలోని తొరగల్ గ్రామానికి చెందిన చింతపల్లి రాధిక, సైదులు దంపతుల కూతురు జస్మిత(4)స్కూల్ బస్సులో స్కూల్లోకి చేరుకుంది. ఈ క్రమంలో బస్సు దిగి క్లాస్ రూమ్‌లోకి వెళుతుండగా బస్సు డ్రైవర్ ఆచిన్నారిని గమనించకపోవడంతో బస్సు తగిలి కిందపడి పోవడంతో ఇది గమనించిన స్థానికులు ఆచిన్నారిని రక్షించేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని చిన్నారి మృతదేహాన్ని నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరికి తరలించారు. ఈఘటనతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారి మృతితో తొరగల్లు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా డిఇఓ బిక్షపతి పోస్టుమార్టం మార్చరికి చేరుకొని చిన్నారి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి మృతి బాధాకరమని ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఘటనపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు మృతదేహాన్ని సందర్శించి చిన్నారి మృతికి కారకులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు.

## ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర

1500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు..
నిమజ్జన ప్రాంతాలలో భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లు : ఎస్పి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రోజు నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ కోరారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్ర, నిమరజ్జనం ప్రక్రియను జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటిలు నిమర్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా చెరువులు, కుంటలలో నిమర్జనం చేసుకోవడం మంచిదన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ఎత్తైన విగ్రహాలు తీసుకెళ్లే వారు మార్గం మధ్యలో విద్యుత్ తీగలు గమనించాలని సూచించారు. నిమజ్జన భద్రత కోసం అడిషనల్ ఎస్‌పీలు, ముగ్గుడు డిఎస్‌పిలు, 11 మంది సిఐలు, 60 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిసి మొత్తం జిల్లాలో 1500 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారని చెప్పారు.

## సిపిఐ నాయకులకు ధన్యవాదాలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, గాజులరామారంలో ఆగష్టు 20, 21, 22 తేదీలలో జరిగిన సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభలో తనను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయం ధర్మబిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టానన్నారు. కామ్రేడ్స్ తాళ్ళూరి భద్రయ్య, దొడ్డ నర్సయ్య, దొడ్డ నారాయణ రావు, గన్నా చంద్రశేఖర్‌ల స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితుడనై ప్రజానాట్యమండలి, విద్యార్థి, యువజన రంగాలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలు చేపట్టానని గుర్తు చేశారు. చురుకైన కార్యకర్తగా పనిచేసి 2001 నుండి 2012 వరకు చిలుకూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా, 2025 జూన్ 8న సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికైన నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. కేవలం కమ్యూనిస్టు పార్టీలో మాత్రమే సామాన్య అట్టడుగు వర్గాల వారు నీతి నిజాయితీ పట్టుదలతో ఉద్యమాల్లో పనిచేస్తే తప్పనిసరిగా పై నాయకత్వం గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని తన ఎన్నికే అందుకు నిదర్శనమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యత స్ఫూర్తితో మరింతగా రైతు, కార్మిక, పేద ప్రజలపక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను జిల్లా నాయకత్వంతో సమష్టిగా కృషి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న సీడ్స్ యజమానిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నల్లగొండ:** అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్‌లు తెలిపారు. నల్లగొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని,ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లి గూడెం కు చెందిన దాసరి బిక్షంలు బస్తా యూరియా రూ.266ల ఎంఆర్ పి ధరకు బదులుగా,రూ.350లకు కొనుగోలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు,మరికొంతమంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

### ఓటింగ్ యంత్రాల గోదాం తనిఖీ

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు.నిరంతరం నిర్వహించే తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అలాగే ఆయా పార్టీ ల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బందోబస్తు, భద్రత విషయాలను భద్రతా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే ఇవిఎం గోదాంలో ఈవీఎంలను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంకు సీల్ వేయించారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అశోక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బీఎస్పీ నుండి యాదగిరి, బిజెపి నుండి లింగస్వామి ,సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ నుండి అన్సారి,టిడిపి నుండి మల్లికార్జున్ హాజరు కాగా, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## చేయని పనుల పేర రూ.35 లక్షలు నిధులు స్వాహా

గ్రామ కార్యదర్శి పై అవినీతి ఫిర్యాదులపై విచారణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** చెరువుగట్టులో బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ బ్రహ్మోత్సవాల సమయంలో రోడ్ల మరమ్మతు పనులు చేయకుండా చేసినట్లుగా, ఇతర పనులకు సంబంధించి సుమారు రూ.35 లక్షలు స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై మాజీ ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ప్రజావాణి లో పిర్యాదు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెర్వుగట్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిఎల్ పిఓ కే. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ జరిపించారు. అనంతరం మీడియాతో డిఎల్ పిఓ మాట్లాడుతూ త్వరలో పూర్తి విచారణ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. ఈ విచారణలో పిఆర్ డిఈ ఆర్. మహేష్ కుమార్,ఏఈ ఐ.భరత్ చంద్ర, మాజీ ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,ఎంపీడీఓ ఉమేష్,ఎంపీవో సుధాకర్,మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, సెక్రెటరీలు రవీందర్ రెడ్డి,గీతాంజలి పాల్గొన్నారు.

# క్రీడ

## తొలిసారి సెమీఫైనల్లోకి యుకీ బాంబ్రీ!

భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ తన కలల ట్రోఫీకి మరింత చేరువయ్యాడు. గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ప్రతిసారి తడబడే అతడు ఆద్యంతం అదరగొడుతూ సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. యూఎస్ ఓపెన్‌లో సంచలన ఆటతో దర్జాగా సెమీస్‌లో అడుగుపెట్టాడు బాంబ్రీ. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో బాంబ్రీ – మైఖేల్ వీనస్ (న్యూజిలాండ్‌)ద ద్వయం పదకొండో సీడ్‌కు చెక్ పెట్టింది. తొలి సెట్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న ఈ జోడీ నికొలా మెక్టిక్ – రాజీవ్ రామ్ జంటను చిత్తు చేసింది. యూఎస్ ఓపెన్‌లో భారత డబుల్స్ ఆటగాడు యుకీ బాంబ్రీ జోడీ సంచలన విజయాలతో దూసుకుపోతోంది. హోరాహోరీగా జరిగిన క్వార్వర్ ఫైనల్లో బాంబ్రీ – వీనస్ ద్వయం అసమాన పోరాటం కనబరిచింది. నికొలా రజీవ్ జంట తొలి సెట్‌ను 6–3తో కైవసం చేసుకొని షాకిచ్చింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వలేదు బాంబ్రీ జంట. రెండో సెట్‌లో టాప్‌గేర్ ఆటతో ప్రత్యర్థికి షాకిస్తూ 7–6తో సెట్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ బాంబ్రీ – వీనస్ రెచ్చిపోయారు. పదకొండో సీడ్ జోడీని నిలువరిస్తూ 6–3తో విజయం సాధించారు. దాంతో.. తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు బాంబ్రీ. ఫైనల్ బెర్తు కోసం జరిగే పోరులో బ్రిట్స్ నీల్ స్కుప్‌స్కీ, జో సలిస్‌బరీ జోడీని బాంబ్రీ – వీనస్ జంట ఢీకొననుంది.



## బోణీ కొట్టిన తెలుగు టైటాన్స్...

ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్ (పికెఎల్) 2025 సీజన్‌లో తెలుగు టైటాన్స్ ఎట్టకేలకు బోణీ చేసింది. వరుసగా రెండు పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. గురువారం వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 37–32 తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. కెప్టెన్ విజయ్ మాలిక్(8), ఆల్‌రౌండర్ భరత్(8) అసాధారణ ప్రదర్శనతో తెలుగు టైటాన్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఇద్దరికి తోడుగా రైడర్ చేతన్ సాహు(5), డిఫెండర్ అజిత్ పవర్(5) రాణించాడు. జైపూర్ పింక్ పాంథర్స్ నితిన్ కుమార్ 13 పాయింట్స్‌తో రాణించిన ఫలితం లేకపోయింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో విజయ్ మాలిక్, భారత్ అసాధారణ ప్రదర్శనతో తెలుగు టైటాన్స్‌కు విజయాన్నందించారు. మ్యాచ్ ఆరంభం నుంచే తెలుగు టైటాన్స్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రైడింగ్, ట్యాక్లింగ్‌తో వరుస పాయింట్స్ సాధించింది. జైపూర్ పింక్ పాంథర్స్ ప్రతిఘటించినా.. తెలుగు టైటాన్స్ అవకాశం ఇవ్వలేదు. ప్రత్యర్థిని ఒకసారి ఆలౌట్ చేసిన తెలుగు టైటాన్స్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 16–9తో 7 పాయింట్ల ఆధిక్యం లో నిలిచింది. అయితే సెకండాఫ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ పుంజుకుంది. పోటాపోటిగా పాయింట్స్ రాబట్టడంతో తెలుగు టైటాన్స్ ఆధిక్యం తగ్గింది. రైడింగ్, ట్యాక్లింగ్‌లో ఆధిపత్యం చెలాయించిన జైపూర్ పింక్ పాంథర్స్.. తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ ముంగిట నిలిపింది. కానీ భరత్ సూపర్ రైడ్‌తో మూడు పాయింట్స్ రాబట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కానీ ఆ తర్వాత అతను కూడా ఔటవ్వడంతో తెలగుటైటాన్స్ ఆలౌటవ్వడం ఆగలేదు. చివరి ఐదు నిమిషాల్లో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భరత్, విజయ్ మాలిక్ అద్భుతంగా ఆడి తెలుగు టైటాన్స్ విజయాన్ని లాంఛనం చేశారు. ముఖ్యంగా విజయ్ మాలిక్ సూపర్ రైడ్ తెలుగు టైటాన్స్ విజయాన్ని ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ సమష్టిగా రాణించింది. రైడర్స్‌తో పాటు డిఫెండర్స్ కూడా సత్తా చాటారు. జైపూర్ రైడర్ అలీ సమాధి ట్యాకిల్ ఈ మ్యాచ్‌కే హైలైట్ గా నిలిచింది. మ్యాచ్ ఆరంభంలో తెలుగు టైటాన్స్‌కు అదృష్టం కూడా కలిసొచ్చింది. లాబీ లైన్ క్రాస్ చేసిన జైపూర్ ప్లేయర్స్ సెల్ఫ్ ఔట్ అయ్యారు.





## డబుల్ సెంచరీని తృటిలో చేజార్చుకున్న రుతురాజ్

దులీప్ ట్రోఫీలో భాగంగా వెస్ట్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య సెమీఫైనల్ పోరు జరుగుతోంది. వెస్ట్ జోను ప్రాతినిధ్యం వహిస్తున్న రుతురాజ్ గైక్వాడ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 206 బంతుల్లో 184 పరుగులు చేశాడు. 89.32 స్ట్రైక్‌రేట్‌తో రన్స్ రాబట్టిన రుతురాజ్ తృటిలో డబుల్ సెంచరీని చేజార్చుకున్నాడు. తొలుత టాస్ గెలిచి వెస్ట్ జోన్ బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసింది. ఓపెనర్లుగా వచ్చిన యశస్వి జైస్వాల్ (4), హార్విక్ దేశాయ్ (1) విఫలమయ్యారు. 10 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయిన వెస్ట్ జోన్‌ను.. నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్ ఆదుకున్నాడు. అయితే అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రేయస్ అయ్యర్ (25) నిరాశ పరిచాడు. తనకు లభించిన ఆరంభాన్ని పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. క్రీజులో తనుష్ కోటియన్ (65), శార్దూల్ ఠాకూర్ (24) ఉన్నారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, సరాన్ జైన్ తలో రెండు వికెట్లు, దీపక్ చాహర్, హర్ష్ దుబే చెరో వికెట్ తీసుకున్నారు. సౌత్‌జోను, నార్త్ జోన్‌కు మధ్య మరో సెమీఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత టాస్ గెలిచిన నార్త్ జోన్ బౌలింగ్ ఎంచుకుంది. ఆటముగిసే సమయానికి సౌత్ జోన్ 81 ఓవర్లకు గాను 3 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. ఓపెనర్ నారాయన్ జగదీశన్ 260 బంతుల్లో 148 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 99 బంతుల్లో 43 పరుగులు చేసి అవుటయ్యాడు. దేవ్ పడికల్ 71 బంతుల్లో 57 పరుగులు చేసి పెవిలియన్కు చేరాడు. నార్త్ జోన్ బౌలర్లలో నిశాంత్ సింధు 2, అంశుల్ కాంబోజ్ 1 వికెట్ తీసుకున్నాడు.

ఫోకస్

## హక్కులు తెలుసుకోవాలి..

శారీరక, మానసిక ఆటంకాలు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రత్యేక హక్కులు ఉన్నాయి. వాటిపై సరైన ప్రచారం జరగకపోవడంతో, అత్యధిక శాతం మందికి అవగాహన లేకుండాపోతున్నది. నిజానికి వారు తమ హక్కులను తప్పక తెలుసుకోవాలి. వాటి అమలు కోసం నినదించారు. దివ్యాంగుల హక్కులపై ఉన్న చట్టాల్లో 2016లో ప్రవేశపెట్టిన చట్టం అత్యంత కీలకమైనది. ఇందులో సంబంధించిన దివ్యాంగులకు వివక్ష రహిత పరిస్థితులు కల్పించడం, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు అందజేయడం లక్ష్యంగా ఉంటుంది. దివ్యాంగులకు వివిధ రకాల రక్షణలు, వారి అనుకూలమైన విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం మరియు సామాజిక సేవల అందుబాటు ఉంచడం... ప్రభుత్వ సంస్థలు, జనహక్కులు రక్షించే విధానాలలో దివ్యాంగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.... దివ్యాంగులపై వివక్ష చూపితే శిక్షలు, జరిమానాలు విధించడం... దివ్యాంగులకు ఊహించని ఆపద్భాంధవాలకు ప్రతిబంధకాలు తొలగించటం, సదుపాయాలు కల్పించడం వంటి హక్కులను కల్పించారు. అదే విధంగా చట్టం ద్వారా రక్షణలు కూడా ఉన్నాయి. విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు, అనుకూలమైన సదుపాయాలు కల్పించాలి. ఉద్యోగంలో 4 శాతం రిజర్వేషన్లు వర్తింప చేయాలి. ప్రజాస్థలాల్లో, రవాణా, భవనాలు దివ్యాంగులకు అనుకూలంగా రూపకల్పన చేయాలి. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో ప్రత్యేక సంస్థలు, బోర్డులు ఏర్పాటు చేయాలి. వాటి నిర్వహణను రాజకీయాలతో ముడిపెట్టకూడదు. దివ్యాంగులకే పూర్తి బాధ్యతలు అప్పగించాలి. దివ్యాంగులు సమాజంలో సమానులుగా నిలవాలంటే వారి హక్కుల రక్షణ కీలకం. వారి సామాజిక చైతన్యం, ఆర్థిక స్వావలంబన పెంచుకోవడం, మానసిక ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఉపకరణాలు అందించడం వంటి చర్యలు చేపట్టాలి. తద్వారా దివ్యాంగుల సాధికారత సాధ్యమవుతుంది. భవిష్యత్తులో సమాజం పట్ల అవగాహన పెంచి, వివక్షలకు స్థలం ఉండరాని విధంగా చర్యలు అవసరం. దివ్యాంగుల హక్కులు రాజ్యాంగం, చట్టాలు, ప్రభుత్వ విధానాలు ద్వారా హామీ అవుతున్నా, వాటి అమలులో పాటిస్తేనే వారు సమాజంలో పూర్తి స్థాయి భాగస్వామ్యాన్ని పొందగలుగుతారు. అందుకే హక్కులపై అవగాహన పెంచి, చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## పట్టుదల ఉండాలేగానీ..


పట్టుదలతో కృషి చేసి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకున్న వారు ఎంతో మంది ఉంటారు. కానీ, 50 సంవత్సరాలు పైబడిన ఓ మహిళ, ఒక కొత్త ప్రాజెక్టును చేపట్టి, విజయవంతం చేయడం చాలా అరుదు. అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత క్రిస్ జెన్నర్‌కు దక్కుతుంది. 2007లో, క్రిస్ జెన్నర్ వయసు 52 సంవత్సరాలు. చాలా మందికి ఆ వయసులో కొత్తగా ఏదైనా పనిని ప్రారంభించాలని అనిపించకపోవచ్చు. కాని క్రిస్‌కు తన లేటు వయసులో తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలన్న అభిప్రాయం ఏర్పడింది. మన కుటుంబ జీవితం, మన సరదాలు, మన కష్టం, మన బంధాలు వంటి భావోద్వేగాలను టివిలో చూపించాలన్న ఆలోచన రావడంతో, హాలీవుడ్ ప్రముఖ నిర్మాత ర్యాన్ సీక్రెస్ట్‌ను కలిసింది. తన ప్రాజెక్టును వివరించింది. ఆమె ఆలోచన నుంచి ఉద్భవించిన 'కీపింగ్ అప్ విత్ ది కర్దాషియన్స్' రియాలిటీ షోను ఆరంభంలో చాలా మంది తేలిగ్గా తీసుకున్నారు. కానీ, అందులోని కంటెంట్ అద్భుతంగా ఉండడంతో, క్రమంగా వీక్షకుల సంఖ్య పెరిగింది. కొద్ది కాలంలోనే ఘన విజయవైంది. ఈ విజయంతో క్రిస్ 'మామేజర్' (మామ్+మేనేజర్)గా మారింది. తన పిల్లల కెరీర్‌ను ఫ్యాషన్, బ్యూటీ, మీడియా రంగాల్లో ముందుకు నడిపింది. నేడు కార్దాషియన్‌జెన్నర్ కుటుంబం ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన వ్యాపార కుటుంబంగా స్థిరపడడానికి క్రిస్ కృషి ఎంతో ఉంది. ఈమె జీవితం మనకు స్ఫూర్తిదాయక సూత్రాన్ని అందిస్తుంది. చాలా మంది తరచు చెప్పే విధంగానే, వయస్సు కేవలం సంఖ్య మాత్రమే. 52 ఏళ్ల వయస్సులో కూడా క్రిస్ కొత్త కలల్ని కనడమే కాదు... వాటిని నిజం చేసుకోవడం కూడా సాధ్యమే. ఒక ఆలోచన ప్రపంచాన్ని మార్చగలదు. ఆమె మొదలెట్టిన చిన్న ఐడియానే ఈ రోజు బిలియన్ల విలువ కలిగిన బ్రాండ్స్, వ్యాపారాలకు పునాది వేసింది. కుటుంబానికి ఆమె ఒక శక్తి. ఆమె విజయం తనకే కాదు.. తన కుటుంబానికి కూడా మార్గదర్శకం చేసింది. మన ఆలోచనలమైన మనకు నమ్మకం ఉంటే, వయసుతో సంబంధం లేకుండా ఏదైనా కొత్త పనిని మొదలు పెట్టవచ్చు. ప్రపంచాన్ని ప్రభావితం చేయవచ్చు.

సీనియర్ సిటిజన్స్



## స్వీపర్లకు రూ.15,600, కార్మికులకు రూ.19,500 ఇవ్వాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, జిఒ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం రెబ్బెన ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ వాసుకు వినతిపత్రం అందజేశారు. బోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులు నాలుగు నుండి ఆరు నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో 34 రోజుల సమ్మె తర్వాత అప్పటి ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కార్మికులకు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని మెమో పంపించినప్పటికీ, అనేక జిల్లాల్లో నేటికీ అమలు కాలేదని తెలిపారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను యథావిధిగా అమలు చేయాలని, జిఒ నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, ఇతర కార్మికులకు రూ.19,500 వేతనం చెల్లించాలని వారు కోరారు. యూనియన్ అధ్యక్షుడు రాచకొండ రమేష్, కార్యదర్శి రత్నం దేవాజి, ఉపాధ్యక్షులు వెంకటేష్, శ్రీనివాస్, శంకర్, కార్మికులు సత్తయ్య, అన్నజీ, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం

### సిపిఐ నిర్మల్ కార్యదర్శి రమేష్ డిమాండ్




**ప్రజాపక్షం/నిర్మల్ :** గత పదిహేను రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిర్మల్ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. గురువారం నాడు నిర్మల్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జిల్లాలోని మొత్తం 18 మండలాల్లో మక్క,సోయా,వరి,పత్తి వంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.అనేక పొలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయం చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని,ప్రభుత్వ యంత్రాంగం వెంటనే నష్టాన్ని అంచనా వేసి,ఎకరానికి కనీసం రూ.50వేల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా బైంసా మండలం గుండెగావ్ పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారికి తక్షణమే న్యాయం చేయాలని రమేష్ కోరారు.ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా,వెంటనే రైతులకు సహాయం అందించే చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.ఎన్.రెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఒత్తిడికి తలొగ్గే సుంకం రద్దు : బాగం

- వ్యవసాయ రంగంపై మోదీ వివక్ష
- కేంద్ర వైఖరి వల్లే యూరియా కొరత






**ప్రజాపక్షం/ ఖమ్మం :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేశారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తిపై సుంకాన్ని తగ్గించడం వల్ల దేశ వ్యాప్తంగా పత్తి ధరలు తగ్గి పత్తి పండించే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో పత్తి ప్రధానమైన వాణిజ్య పంట అని దేశంలో 130 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారని తెలంగాణలో కూడా 20 లక్షల హెక్టార్లలో రైతులు పత్తిని సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన మోడీ 19న సుంకాన్ని రద్దు చేయడం శోచనీయమన్నారు. సుంకం రద్దు చేయడం వల్ల దేశంలో పత్తికి ధర తగ్గి కోట్లాది మంది పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనలో వ్యవసాయ రంగం పట్ల వివక్ష తప్ప సానుకూల స్పందన ఏనాడు కనపర్చలేదన్నారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ. 26 లక్షల కోట్లు మాఫీ చేశారు కానీ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఒక్క రూపాయి రద్దు చేసిన పాపన పోలేదన్నారు. దేశంలో సగటును రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం స్పందించే పరిస్థితిలో లేదని రోమ్ నగరం తగలబడుతుంటే న్యూరో చక్రవర్తి ఫిడెల్ వాయించిన చందంగా మోడీ వ్యవహరిస్తున్నారని బాగం హేమంతరావు తెలిపారు. కేంద్రం ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేసిందని 87339 కోట్ల రూపాయల సబ్సిడీలను తగ్గించిందని ఇదే సమయంలో ఉత్పత్తి ఖర్చు పెరగగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గాయని ఆయన తెలిపారు. యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ పుణ్యమేనని ఖరీఫ్‌లో 11 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తానన్నారని కానీ కేవలం 5.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు. సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రైతాంగ సమస్యలపై దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఆందోళన అనంతరం వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అందించారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ప్రగతిశీల రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్, వివిధ సంఘాల నేతలు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి రంజిత్, యంగళ ఆనంద రావు, పుచ్చకాయల సుధాకర్, అమరనేని వీరభద్రం, జంగాల ఉపేందర్, పి.వెంకటనర్సయ్య, శ్రీను, కృష్ణ, సత్యనారాయణ,శ్రీనాథ్‌రెడ్డి,చారి, దేరంగుల లక్ష్మయ్య, చింతల ఆదినారాయణ, వెంకయ్య, వెంకటేశ్వర్లు, దొండపాటి నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతి, ఎస్‌కె మీరా, సుదర్శన్‌రెడ్డి, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, ఎస్‌కె ఖాసీంసాహెబ్, మోహన్‌రావు పాల్గొన్నారు.

## కూనంనేని కృషి వల్ల 'భవన' కార్మికులకు బీమా

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కృషి వల్ల భవన నిర్మాణ కార్మికులకు భీమ సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం హర్షనీయమని ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు.గురువారం ఏఐటీయూసీ కార్మిక భవన్ శుభాష్ నగర్లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పని చేస్తూ కార్మికులు ఆక్సిడెంట్ గా మరణిస్తే10 లక్షలు, సహజ మరణం చెందుతే 2లక్షలుగా చెల్లిస్తామని ప్రభుత్వం జిఓను విడుదల చేయడం భవన నిర్మాణ కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వివాహం, డెలివరీలకు ఇచ్చే సొమ్మును పెంచేందుకు ప్రభుత్వానికి విజ్ఞాపన చేసేందుకు కార్మికులు ఎఐటియుసి ఆధ్వర్యంలో ముందు కు రావాలని అన్నారు.మెడికల్ టెస్ట్ ల పేరుతో సంక్షేమ బోర్డులో వున్న డబ్బులను వృధా చేయవద్దని కోరారు. ఆ టెస్ట్ రిపోర్ట్ లు తీసుకెళ్లితే మళ్ళీ చేస్తున్నారని వాటి ద్వారా కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఒక్కొక్కరిపై3,500 రూపాయలుఖర్చు చేయడం వృధా అన్నారు.55సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తూ అర్హులయిన కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడం కోసం లేబర్ ఆఫీసర్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కార్మికులందరికి కార్డు లు అందేలా చూడాలన్నారు. జిల్లాలో అన్ని రంగాల కార్మికులతో నెలలో ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను విని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, పండుగ పోచమల్లు, గుమ్మడవెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టం పరిరక్షణకు పోరాటం

### బికెయంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




**ప్రజాపక్షం/ జనగామ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మికులు సమైక్యంగా పోరాటాలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం జనగామలోని సంఘం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక మూడో మహాసభకు పిట్టల కుమారస్వామి అధ్యక్షత వహించగా తాటిపాముల వెంకట్రాములు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పోరాటాలో సాధించుకున్న హక్కుల్ని పాలకులు కాలరాస్తున్నారని, ఇండ్ల స్థలాల కోసం పక్కా, గృహాల కోసం సంక్షేమ పథకాల కోసం పోరాటాలు చేసినా పాలకులు స్పందించడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే సైతం అమలు చేయడం లేదని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12వేల ఇస్తామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు, వ్యవసాయ కార్మికులకు ఆరు వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 8న తమ డిమాండ్ల సాధనకై కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు నిర్వయించే పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మహిళా సమాఖ్య నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్వులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, దళిత సంఘం జిల్లా కార్యదర్శి పైసా రాములు , కుమార్ పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా బెజగం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల కుమార్ మరో 15 మందితో కమిటీ ఏక గ్రీవ ఎన్నికల జరిగింది.

## సమస్యల్లో 'గురుకులాలు'



ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, వాటికి ప్రభుత్వం స్థలాలు గుర్తించి నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాం నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, జిల్లాలో కూడే ఇదే సమస్య ఉన్నప్పటికీ ప్రభుత్వంనేటికి కూడా దృష్టి సారించకపోవడం అన్యాయం అన్నారు. సమస్యల వలయంగా మారిన గురుకులాలను అధికారులు ఎప్పటికప్పుడుపర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, గత పదేళ్ల కాలం నుండే ఇదే సమస్య తలెత్తుతోందని,కాంగ్రెస్‌ప్రభుత్వంలోనైనా సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిగుండాల సుజన్, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, జిల్లా సమితి సభ్యులు రాజుకమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో స్పీకర్ ప్రసాద్



**ప్రజాపక్షం/వికారాబాద్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ ల్లో ఏర్పాటు చేసిన వినాయక మంటపాలను స్పీకర్ ప్రసాద్‌కుమార్ సందర్శించి గణనాథుని పూజలు చేశారు. పండితులు ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృత భాషలో ఉపాధి అవకాశాలు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** సంస్కృత భాష ద్వారా ప్రాచీనత, ఆధునిక సమాజంలో దాని అవసరాలు సమగ్రంగా తెలుస్తాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత ఆచార్యులు, బిటిఎస్ చైర్మన్ ప్రొఫెసర్ విద్యానంద్ పేర్కొన్నారు. గురువారం నేరేడ్‌మెట్ వాజ్‌పాయినగర్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన సంస్కృత భాషా ప్రాధాన్యత, భవిష్యత్ ఉపాధి అవకాశాలు అన్న అంశంపై విద్యార్థులకు ఉపదేశించారు. పాచీన గ్రంథాలు అన్నీ సంస్కృత భాషలో రాసారని, ఈ భాషకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని ఆయన పేర్కొంటూ భవిష్యత్‌లో దీనికి సంబంధించి ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృత విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అహల్య సమన్వయం చేస్తూ సంస్కృత భాషపై ఆసక్తి, పెంపొందించుకొంటూ పట్టు పెంచుకోవాలని సూచించారు.


## క్రిస్టియన్ యువతులకు ఉచిత స్కూటర్, ఇ-ఆటో డ్రైవింగ్ శిక్షణ

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** స్వయం ఉపాధితో పాటు ఉద్యోగావకాశాల కోసం క్రిస్టియన్ మహిళలు, యువతులకు ఉచిత స్కూటర్, ఈఆటో డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయాధికారి జి.కాంతమ్మ పేర్కొన్నారు. కూకట్‌పల్లి సమీపంలోని ఆల్విన్ కాలనీలో మహిళా శిక్షకులచే నిర్వహించే ఈ శిక్షణ అనంతరం డ్రైవింగ్ లైసెన్స్, సాఫ్ట్‌వేర్ స్కిల్స్ మెలకువలు, ఉద్యోగాలు పొందేందుకు సహకారం లభిస్తుందన్నారు. 18 ఏళ్లు పూర్తయిన క్రిస్టియన్ మైనారిటీ మహిళా అభ్యర్థులు ఈ నెల 15లోగా ధరఖాస్తు చేసుకోవాలని, ఉదయం 9.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మరిన్ని వివరాల కోసం 900168256, 8978862299లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.



## గణేశ్ పూజలో సినీనటుడు మంచు మనోజ్ దంపతులు

**ప్రజాపక్షం/కాప్రా/మల్కాజిగిరి :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈసిఐఎల్ సమీపంలో భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సినీ నటుడు మంచు మనోజ్‌మౌనిక దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేసారు. వారితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచంద్రరావు, ఎమ్మెల్సీ కొమరయ్య, మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధనరెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ చంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరిలోని రాఘవేంద్ర



సినిమా హాల్ శివాజి పార్కు, బాల సరస్వతినగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ మండపాల్లో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. వినాయకనగర్ డివిజన్‌లోని సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంతో పాటు బండచెరువు, లాల్‌వాణినగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ఎంపి ఈటెల రాజేందర్, కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి , ఓంప్రకాష్, గోపాల్, మల్లేష్ యాదవ్, జగదీష్‌చారి, సంతోష్, సాయిరామ్, రాజేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ జిల్లాకు చెందిన విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ విజి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియామకపత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు లబ్ది పొందేలా కృషి చేస్తానన్నారు.



## బిటి రోడ్డు మరమ్మతు పనులకు నిధులు మంజూరుకు వినతి

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మున్సిపాలిటి పోతారం అనంతారం గ్రామాల మధ్య ఉన్న బిటి రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని ఆ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు మూడుచింతలపల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్‌గౌడ్ గురువారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం మూడుచింతలపల్లి బిజెపి అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ పోతారం నుంచి అనంతారం రోడ్డులో చాలమంది ప్రయాణిస్తారని వివిధ గ్రామాలకు వెళ్లడానికి ఈ రోడ్డును వాడుతారని అన్నారు. గత ప్రభుత్వం ఈ రోడ్లను పట్టించుకోలేదని విమర్శించారు, పోతారం రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఎంపి ఈటలను కోరగా సానుకూలంగా స్పందించారని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంగ రవీందర్‌రెడ్డి, సెక్రటరి శ్రీకాంత్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌టిపిల నిర్మాణం
# దసరాలోపు ప్రారంభం

### జలమండలి ఎండి. అశోక్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దసరా పండుగ లోపు కొత్తగా నిర్మించనున్న సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్‌టిపి)ల పనులు ప్రారంభించాలని జలమండలి ఎండి. అశోక్ రెడ్డి ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో గురువారం అమృత్ 2.0 పథకం కింద నిర్మించ తలపెట్టిన 39 ఎస్‌టిపిల నిర్మాణంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్ (ఒఆర్‌ఆర్) పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో రూ.3,849.10 కోట్ల వ్యయంతో ఈ మురుగు శుద్ధి కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సమావేశంలో రెండు ప్యాకేజీల కింద చేపట్టనున్న 39 ఎస్‌టిపిల పురోగతిని అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు లేని ప్రాంతాల్లో ఎస్‌టిపిల నిర్మాణ ప్లాన్‌లను వెంటనే ఖరారు చేయాలని ఎండి అశోక్ రెడ్డి సూచించారు. భూ వివాదాలు ఉన్న చోట్ల స్థానిక కలెక్టర్‌లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎస్టేట్ ఆఫీసర్‌కు ఆదేశాలు జారీ చేశారు. వివాదాస్పద స్థలాల బదులు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. స్థలాభావం ఉన్న చోట్ల తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం గల ఎస్‌టిపిల నిర్మాణానికి సంబంధించిన సాంకేతికతను అధ్యయనం చేయాలని కోరారు. పనులు ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యే వరకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన కాలపరిమితిని (టైమ్‌లైన్స్) నమోదుచేసి సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. మట్టి పరీక్షలను (సాయిల్ టెస్టులు) వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సిజిఎంలు పద్మజ, సుజాత, వాస సత్యనారాయణ, ఇఒ విజయకుమారి, జిఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



**ఎస్‌టిపి ప్రాజెక్టు వివరాలు..**
మొత్తం ఎస్‌టిపిల సంఖ్య : 39
మొత్తం సామర్థ్యం : 972 ఎంఎల్‌డిలు
మొత్తం వ్యయం : రూ.3,849.10 కోట్లు

**నిర్మాణ ప్రాంతాలు..**
అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉష్కేబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీగూడెం, పీర్జాదిగూడ, నాగారం, నార్సింగి (ఓఆర్‌ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాహ్‌కోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు ప్రాంతాల్లో ఈ ఎస్‌టిపిలను నిర్మించనున్నారు.

**ప్యాకేజీ–I**
ఎస్‌టిపిల సంఖ్య : 16
మొత్తం సామర్థ్యం : 493.50 ఎంఎల్‌డిలు
వ్యయం : రూ.1,878.55 కోట్లు

**ప్యాకేజీ–II**
ఎస్‌టిపిల సంఖ్య : 22
మొత్తం సామర్థ్యం : 471.50 ఎంఎల్‌డిలు
వ్యయం : రూ.1,906.44 కోట్లు
మరో ఎస్‌టిపి (పిపిపి మోడ్ పటేల్ చెరువు)
ఎస్‌టిపిల సంఖ్య : 1
సామర్థ్యం : 7 ఎంఎల్‌డిలు
వ్యయం : రూ.64.11 కోట్లు.



## శామీర్‌పేట సోసైటీ సేవలు ప్రశంసనీయం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన పలు ఐఎఎస్‌లు అధికారులు నంతకుమార్, యోగేష్‌కుమార్, బుద్దనాయుడు, నాబార్డ్ హైద్రాబాద్ ఎజిఎం విశాల్‌కుమార్‌లు అన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని వ్యవసాయ సహకార సంఘాన్ని పలు ఐఎఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ మధుకర్‌రెడ్డి వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందిస్తున్న పలు సేవలను వివరించారు. పంటలకు రుణాలు, దీర్ఘకాలిక రునాలు, డిపాజిట్లు, లాకర్లు, ఫార్మ్‌రైజ్‌వన్ ప్రాజెక్ట్, ఎరువులు, యూరియా నిల్వలు, లావాదేవిలను అధికారులకు వివరించారు. గతంలో సంఘం ఏ విదంగా ఉండే ప్రస్తుతం ఏ విదంగా అభివృద్ధి చెందిందనే అంశాలను అధికారులను వివరించారు.

అనంతరం సంఘాన్ని సందర్శించిన పలు ఐఎఎస్ అధికారులు మాట్లాడుతూ ఈ సంఘంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తమ రాష్ట్రాల్లోని సంఘాల్లో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి, సంఘం సిఇఒ రవీందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ డ్రైవ్‌ను వేగవంతం చేసిన జిహెచ్‌ఎంసి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గణేశ్ నిమజ్జనం సమీపిస్తున్న నేపథ్యంలో జిహెచ్‌ఎంసి రోడ్డు సేఫ్టీ డ్రైవ్‌ను మరింత వేగవంతం చేసింది. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, గుంతల పూడ్చివేత, రోడ్డు మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు వంటి పనులు రాత్రిపూట కూడా కొనసాగుతున్నాయి. జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మార్గదర్శనంలో, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.



సెప్టెంబర్ 4వ తేదీ వరకు నగరంలో మొత్తం 14,050 గుంతలను గుర్తించగా, వాటిలో 11,442 గుంతలను పూడ్చివేసినట్లు అధికారులు తెలిపారు. నిన్నటి వరకు 11,313 గుంతలను పూడ్చగా, ఈ ఒక్కరోజే 129 గుంతలకు మరమ్మతులు చేశారు. దీనితో పాటు, 574 క్యాచ్ పిట్‌లను, 328 కవర్లను, 12 సెంట్రల్ మీడియన్లను కూడా బాగు చేశారు. కమిషనర్ కర్ణన్ ఈ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గణేశ్ నిమజ్జన శోభాయాత్ర సాఫీగా జరిగేందుకు వీలుగా రోడ్డు మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం



### ఓవర్‌ఆల్ ఛాంపియన్‌గా నిలిచిన జడ్పిహెచ్‌ఎస్ తూంకుంట

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మున్సిపాలిటిలోని జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో నిర్వహించిన 69వ ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గత మూడు రోజులుగా జగ్గంగూడ జీనియస్ గ్రామర్ స్కూల్లో పాఠశాలలో నిర్వహించిన శామీర్‌పేట జోనల్ స్థాయి వాలీబాల్, ఖో ఖో, కబడ్డి క్రీడా పోటీలను ఎస్‌జిఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన జట్లకు శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, ఎంఇఒ కమలాకర్, ఎస్ఐ సోమిరెడ్డి, ఉద్దెమర్రి జడ్పి హైస్కూల్ హెచ్‌ఎం ప్రభాకర్‌లు విచ్చేసి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు సహకరించిన పీడిలు, పిఇటీలు, ఉపాధ్యాయులకు, జీనియస్ గ్రామర్ స్కూల్ పాఠశాల యజమాన్యానికి గుర్రం సత్తిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వెల్లడించారు. నేను చదువుకునే రోజుల్లో ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకుని కష్టపడి చదువుకుని పోలీస్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడిలు గోపాల్‌చారి, నాగలక్ష్మి , జ్యోతి, మదన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గెలుపొందిన విజేతలు వీరే..** వాలీబాల్ క్రీడా పోటీల్లో అండర్ 17 బాలుర విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రథమ స్థానంలో విజయం సాదించారు. ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్‌ఎస్ తుర్కపల్లి నిలిచారు. వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తుర్కపల్లి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. దిత్వీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచారు. వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో సరస్వతి విద్యానికేతన్ ప్రథమ స్థానంలో నిలువగా, ఎంజెపిటి శామీర్‌పేట స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రథమ స్థానం, జడ్‌పిహెచ్‌ఎస్ తుర్కపల్లి ద్వితీయ స్థానం, ఖో ఖో లో అండర్ 17 బాలుర విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం జడ్‌పిహెచ్‌ఎస్ అలియాబాద్ నిలిచింది. బాలికల విభాగంలో జడ్‌పిహెచ్ ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట ప్రథమ స్థానంలో నిలువగా, ఎంజెపిటి శామీర్‌పేట ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, జీనియస్ గ్రామర్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది.

కబడ్డి క్రీడా పోటీల్లో అండర్ 17 బాలుర విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, జడ్‌పిహెచ్‌ఎస్ దేవరయాంజాల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 17 బాలికల విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో శాంతినికేతన్ విద్యాలయ నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జీనియస్ గ్రామర్ స్కూల్ ప్రథమ స్థానం, శ్రీటిచైతన్య హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది.

బాలికల విభాగంలో జైన్ హెరిటేజ్ స్కూల్ ప్రథమ స్థానం, విజేత టెక్నో స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఓవర్ ఆల్ చాంపియన్‌గా జడ్‌పిహెచ్‌ఎస్ తూంకుంట పాఠశాల నిలిచింది. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యయ బృందం విద్యార్థులను అభినందించారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/దుండిగల్ :** విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలనీ జడ్పీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం డి.పోచంపల్లి పరిధీలోని 120 కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో సురేష్ ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డి, డిపోచంపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొంగులూరి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, కోటేశ్వర రావు, యాదగిరి,సదానంద్, సాకలి నగేష్, గడ్డమీద శ్రీను తదితరులు పాల్గొన్నారు





## బాలికల పాఠశాలను స్థానిక మండలానికి తరలించాలని స్పీకర్‌కు వినతి

**ప్రజాపక్షం/బంట్వారం:** బంట్వారం మండల సంబంధించిన తోలుకట్టలో కొనసాగుతున్నా, బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను బంట్వారం మండలానికి లేదా జిల్లా కేంద్రానికి తరలించాలంటూ మండల నాయకులు గురువారం తెంగాణ శాసన సభాపతి, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కూమార్‌కు వినతి పత్రం అందించారు. సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ బంట్వారం, కోట్‌పల్లి, పెద్దెముల్, మర్పల్లి తదతరుల మండలాల నుంచి విద్యార్థుల అక్కడ సీట్ రావడంతో అక్కడే చదువుకుంటున్నారు. గత వారంలో రోజుల క్రింతం చేవెళ్ల నుండి కోట్‌పల్లి మండల పరిధిలో ఉన్న బిరెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన కూతురిని ఇంటికి తీసుకురావడానికి ప్రమాదవశాత్తు తండ్రి కూతురు లారి కిందపడి అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. అందుచేత బంట్వారం గురుకులం చేవెళ్ల ప్రాంతంలో ఉన్న తోలుకట్ట ఎస్‌వి గ్రూప్ ఇన్‌స్టిట్యూట్‌లో 2016 నుంచి అక్కడే కొనసాగుతున్నా... బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను నూతన భవనం అలస్యమైతే వికారాబాద్ వీలయినంత తొందరగా గురుకులాన్ని స్థానికంగా ఏర్పాటు చేయాలని స్పీకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ యాదిరి, శాకం నర్సిములు, సీనియర్ నాయకులు రంగా రెడ్డి, మోమన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నర్సిములు, నాయకులు ఎల్లయ్య, క్రిష్ణ, శ్రీకాంత్, అంజిల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడాకారుల ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సివిల్ సర్వీసెస్ క్రీడాకారుల ఎంపికకోసం ఈ నెల 9,10 తేదీల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నామని జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, యోగా, బాస్కెట్ బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, రెజ్లింగ్, టెన్నిస్ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 7లోగా ముందుగా జిల్లా స్థాయి ఎంపికలకు గాను కలెక్టరేట్ ప్రాంగణంలోని తమ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.





## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని శామీర్‌పేట ఎస్ఐ దశరథ అన్నారు. గురువారం శామీర్‌పేటలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దశరథ మాట్లాడుతూ సైబర్ నేరాలు చాల పెరిగిపోతున్నాయని వాటిపై అవగాహన పెంచుకుని సైబర్ నేరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు కేసులతో వివరించారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ సుధామాధూరి మాట్లాడుతు ముఖ్యంగా సెల్‌ఫోన్‌లతో మీ వ్యక్తిగత డేటాను సేకరించి డబ్బులను దొంగిలిస్తున్నారని, కొత్తగా ఎవరైనా ఫోన్‌లు చేసి మీ వివరాలు చెప్పాలని అడిగితే ఎట్టి పరిస్థితిల్లో చెప్పకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, కళాశాల అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ శ్రవంతి, పెట్రోలింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట ఎంపిడిఒగా సంపత్‌కుమార్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండల పరిషత్ ఎంపిడివొగా సంపత్‌కుమార్ నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా పరిషత్‌లో సూపరింటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్ శామీర్‌పేట ఎఫ్ఎసి ఎంపిడివొగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శామీర్‌పేట మండల పరిషత్‌లో ఎంపిడివొగా విధులు నిర్వహించిన మమత బాయి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి ఇటీవల బదీలి అయ్యారు.



ఈ సందర్భంగా నూతనంగా విచ్చేసిన ఎంపిడిఒ సంపత్‌కుమార్‌కు పలువురు నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎంపిడిఒ సంపత్‌కుమార్ తెలిపారు.

## కొడంగల్ మెడికల్ కాలేజ్‌కి గ్రీన్ సిగ్నల్

### ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం /కొడంగల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చోరవతో రాష్ట్రంలో మరో 75 ఎంబిబిఎస్ సీట్లు మంజురు కావడం ఎంతో హర్షనీయమని పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్ర 6 గంటలకు కొడంగల్ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిద్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) అనుమతులు రావడం జరిగిందన్నారు. అందుకు ఈ ఏడాది నుంచే 50 సీట్లతో కళాశాలలో ప్రవేశాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హైద్రాబాద్‌లోని సనత్‌నగర్‌లో ఈఎస్ఐ వైద్య కళాశాలకు 25 కొత్త ఎంబీబీఎస్ సీట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే వైద్య కళాశాలలోని వైద్యులకు ఇతర సిబ్బంది కొసం పట్టణంలోని భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. నర్సింగ్ కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వైద్యంపై ఆరా తీశారు. నూతన భవనం పూర్తి అయ్యే వరకు మాత్రమే తాండూర్‌లో తాత్కాలికంగా కొనసాగుతుందని అన్నారు. అందుకు వైద్య సిబ్బంది గాని, ఇతర సిబ్బంది గాని కొడంగల్ లోనే మకాం చేస్తారని అన్నారు. అందుకు తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వీరితో పాటు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తదితరులున్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## అంతర్గతరోడ్ల నిర్మాణానికి జిహెచ్ఎంసి నిధులు



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** వనస్థలిపురం డివిజన్‌లోని గణేష్ టెంపుల్ నుంచి ఎఫ్‌సిఐ కాలనీ, జిఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి జిహెచ్ఎంసి నుంచి నిధులు మంజూరు అయినట్లు వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి అంతర్గత రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. వర్షపు నీరుతో కొన్ని కాలనీలకు ఈ రోడ్ల ద్వారా విముక్తి లభిస్తుందని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు హరేందర్‌రెడి, సాయ కిరణ్ గౌడ్, మోహన్‌రెడ్డి, నవీన్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ కార్డు ఉపయెగించుకోవాలి



**ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్ :** అసంఘటిత కార్మికులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినా ఈశ్రమ్ కార్డులను ప్రతి ఒక్క కార్మికుడు తీసుకోవాలని అబ్దులాపూర్‌మెట్ సిపిఐ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్‌నాయక్ అన్నారు. బాటాసింగారం పండ్ల మర్కేంట్‌లో గురువారం బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..కార్మికులకు సామాజిక భద్రత కొరకు ఉపాయోగపడుతుదన్నారు. ఈ పథకంతో కార్మికులకు జరుగుతున్నా మంచిపై అవగాహన అవసరం అన్నారు. పండ్ల మార్కెట్‌లో ప్రతి హమాలీ కార్మికులు కార్డులు తీసుకునేలా కృషి చేయాలన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం పండ్ల మార్కెట్‌లో సమస్యలను పరిష్కరం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ్మా,లేబర్ శాఖ అధికారి ప్రమీల, రాములు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు షరిప్, ఉపాధ్యక్షులు శంకర్, కోశాధికారి పోషయ్య తదితరులున్నారు.

## గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా చైతన్యం కావాలి

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా చైతన్యం కావాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సూచించారు. గురువారం రంగారెడ్డి మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామంలో జరిగిన తీజ్ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గిరిజనుల కుల గురువైన శ్రీసేవాలాల్ మాహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ పండుగను జరుపుకోవటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చీరాల రమేష్, బద్రునాయక్, జెర్కోని రాజు, భరత్ కుమార్, గిరిజనులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ

కొందుర్గు ఎస్ఐ రవీందర్‌నాయక్



**ప్రజాపక్షం/కొందుర్గు:** సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని కొందుర్గు ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల కృషితోనే సిసి కెమెరాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను గుర్తించడంతోపాటు సైబర్ నేరగాళ్ళను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అదనపు జిల్లా కలెక్టర్ కానూరి శ్రీనివాస్



**ప్రజాపక్షం/గండిపేట:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అదనపు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కానూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మహిళా సంఘాల స్వయం ఉత్పత్తుల ప్రదర్శనను, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను అదనపు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డిచంద్రశేఖర్‌రెడ్డి, ఆర్వో కె.శివకుమార్, టిపిఎస్.రాకేష్, పిఎం సిఎస్ శ్రీలత, మున్సిపల్ అధికారులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** ఒడిశా కళాకారుల నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకొన్నాయి. గురువారం హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా ఒడిశా డ్యాన్స్ అకాడమీ భువనేశ్వర్ వారి ఆధ్వర్యంలో 'రసభైవా' శీర్షిక పేరిట భరతనాట్యం, ఒడిసీ నృత్య ప్రదర్శనలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని సికా డాక్టర్ చక్రవర్తి, జి.అన్నారావు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. భరతనాట్యం గురు పద్మశ్రీ డాక్టర్ ఆనంద్ శంకర్ జయంత్ నృత్య దర్శకత్వంలో మార్షల్ ఆర్ట్స్, థ్రిల్లింగ్ ఫైట్ సన్నివేశాలతో కలిపి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తిని 23మంది కళాకారుల ప్రదర్శనతో చాటిచెప్పారు. ఒడిశా డ్యాన్స్ అకాడమీ భువనేశ్వర్ నుంచి వచ్చిన పద్మశ్రీ డాక్టర్ అరుణ మొహంతి దర్శకత్వంలో గీత మహత్యం నృత్యం ప్రదర్శించారు. మనచరిత్ర, వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని ఈ నృత్యప్రద్శనల ద్వారా సందేశమిచ్చారు. కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

### జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుంటే
# రాజ్యాంగ, పౌరహక్కులకు రక్షణ


ఇ.టి.నరసింహ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** భారత రాజ్యాంగం, పౌర సమాజం హక్కులు రక్షించబడాలంటే ప్రతిపక్షాల కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ..టి.నరసింహ పార్లమెంట్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆయనను గెలిపించుకొంటే నిరంకుశ, నియంతృత్వ పాలన నుంచి విముక్తి కలుగుతుందన్నారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సిపిఐ హైదరాబాద్ సమితి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశానికి ఇ.టి.నరసింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. రాజ్యాంగం, న్యాయవ్యవస్థ పట్ల గొప్ప అనుభవం ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి తగిన అర్హుడన్నారు. ఆయన న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ప్రజల హక్కులను కాపాడేందుకు తీర్పులిచ్చారని గుర్తుచేశారు. గతంలో సల్వాజుడం రద్దు చేయాలని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆయనను అర్బన్ నక్సలైట్‌గా పేర్కొనడం, అలా తీర్పు ఇవ్వకపోతే ఈపాటికి నక్సలిజం అంతమైపోయేదని చెప్పడం దుర్మార్గమన్నారు. సల్వాజుడం అనధికార పోలీస్ వ్యవస్థ నెలకొల్పిన హింసాత్మక సంస్థ అని అమిత్ షాకు తెలియదా? అని ప్రశ్నించారు. అత్యంత విశిష్ఠమైన, ప్రగతిశీల న్యాయ నిపుణులలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఒకరని కొనియాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం రక్షించడంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ విజయవంతానికి, దేశ స్వయంప్రతిపత్తి సంస్థలను కాపాడేందుకు పార్లమెంట్ సభ్యులందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్‌గౌడ్, పడాల నలిని, నెర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, షేక్ శంషుద్దీన్, మామిడిచెట్ల వెంకటస్వామి, మహమ్మద్ సలీం, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఇటి.నరసింహ జన్మదిన వేడుకలు

సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నరసింహ జన్మదిన వేడుకలు సిపిఐ హైదరాబాద్ సమితి ఆద్వర్యాన గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ.టినరసింహకు పార్టీ నేతలు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి, గజమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్‌గౌడ్, పడాల నలిని, నెర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, షేక్ శంషుద్దీన్, మామిడిచెట్ల వెంకటస్వామి, మహమ్మద్ సలీం, ధర్మేంద్ర పార్టీ నేతుల, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎం సభకు ఏర్పాట్లలో లోటుపాట్లు రానివ్వొద్దు

రాష్ట్ర రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్ కుమార్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం గచ్చిబౌలిలోని హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గతంలో విఆర్ఓలుగా పని చేసిన వారికి గ్రామ పాలన అధికారులు(జిపిఒ)లుగా నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు వారు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, మాదాపూర్ డిసిపి వినిత్, సిసిఎల్ఏ కమిషనర్ మకరందం, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించండి

ఆర్‌టిసి మేనేజర్‌కు వినతి



**ప్రజాపక్షం/కొందుర్గు:** ఇటీవల కురిసిన భారీవర్షాలకు కొందుర్గు మండలం వెంకిర్యాల, తాత్కాలిక బ్రిడ్జి పూర్తిగా తెగిపోవడం వల్ల ఆర్‌టిసి బస్సు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని బిజెపి మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీ కాంత్‌రెడ్డి వివరించారు. గురువారం షాద్‌నగర్ ఆర్‌టిసి డిపో మేనేజర్ ఉషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిట్టెం లక్ష్మీ కాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలకు బస్సులు రాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కార్యక్రమంలో గుండేటి శివారెడ్డి, ఎర్ర రవి, ప్రకాష్‌లు ఉన్నారు.

## గుంట భూమి సంపాదించలేదు

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి గుంట భూమి సంపాధించలేదని..అలా సంపాధించినట్లు అయితే ఏ ప్రభుత్వ సంస్థతోనైనా విచారణకు తాను సిద్దంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్పంచ్ కాకముందు ఎంత ఆస్తి ఉంది..నేడు ఎంత ఆస్తి ఉందో విచారణ చేద్దామని ప్రశ్నించారు. నా ఆస్తుల మీద విచారణ నేను సిద్దంగా ఉన్నాను..నీ ఆస్తులపై విచారణకు నీవు సిద్ధమా అని ప్రశ్నించారు. తన తండ్రి వంద ఎకరాల భూస్వామి అని, తన వృత్తి వ్యవసాయం, తాను ఎలాంటి పంచాయతీలు చేయలేదని, తన జీవితంలో ఎవరి నుండి కూడా లంచం తీసుకోలేదని వివరించారు. తన పేరుపై 13ఎకరాల భూమి ఉందని, వ్యవసాయం చేస్తూ ఉన్నాదన్నారు. నా కుమారులు అధికార దుర్వినియోగం చేస్తే వాటిని సాక్షాలతో సహా నిరూపించాలని సవాల్ చేశారు. సమావేశంలోలక్ష్మణ్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, వి.నారాయణరెడ్డి, పద్మారెడ్డితోపాటు శ్రేణులు ఉన్నారు.

## కొందుర్గు మండల అభివృద్ధికి సహకారం

రూ.5.60కోట్ల నిధులతో

హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/కొందుర్గు:** ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని బైరంపల్లి, ఉత్తరాస్‌పల్లి, గంగన్న గూడెం, తంగేడిపల్లి గ్రామాల్లో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.36లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడి భవనాలకు సైతం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కొందుర్గు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, అంజిరెడ్డి, ఫైల్వాను నర్సింహ్మారెడ్డి, మల్లేష్, సిద్ధు కుమార్, వెంకటయ్య, దామోదర్‌రెడ్డి, విక్రంరెడ్డి, సత్యంరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

పరారీలో ప్రధాన నిందితుడు వర్షిత్

**ప్రజాపక్షం/శంకర్ పల్లి:** అక్రమ గంజాయి కేసులో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను, గంజాయి సేవించిన ఎనిమిది మంది విద్యార్థులను మోకిల పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ వీరబాబు గౌడ్ మాట్లాడుతూ శంకర్‌పల్లి మండల పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు, మహారాజ్ పేట్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా 300 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా రాజేంద్రనగర్ ఎస్‌ఓటి, మోకిల పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రధాన నిందితుడు వర్షిత్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ కేసులో ఎనిమిది మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా వారు గంజాయి సేవించినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సిఐ వీరబాబు గౌడ్ మాట్లాడుతూ యువత భవిష్యత్తు చెడగొట్టేలా మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. గంజాయిని ఎవరైనా తరలిస్తే వారిని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ వీరబాబు గౌడ్ కోరారు.

### సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్
## డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయాలి

బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

జలమండలి కార్యాలయంలో వంటావార్పు

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ నుంచి హరిహరాపురం వరకు భూగర్భ డ్రైనేజీ సమస్య వెంటాడుతున్న జలమండలి అధికారుల నిర్లక్ష్యం విడనాడి సమస్యను పరిష్కారం చూసే వరకు జలమండలి కార్యాలయం నుంచే వెళ్లే ప్రశక్తి లేదని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగార్జునసాగర్ జాతీయ రహదారిలో ఉన్న జలమండలి కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పనులకు కోసం జలమండలి డైరెక్టర్ శ్రీధర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఇఇ రమేష్‌బాబు, కార్పొరేటర్ లచ్చిరెడ్డితో కలిసి ఫారెస్టు నుంచే వేళ్లే డ్రైనేజీ పనులను వారు పరిశీలించారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కారం చూపిస్తామని అధికారులు తెలిపినట్లు కార్పొరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, జలమండలి జిజిఎం నాగేందర్, వనస్థలిపురం సిఐ మహేష్ కుమార్, ఎస్ఐ జె.రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



### బిఎన్‌రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్
## వరద నీటి సమస్యకు పరిష్కారం



జిహెచ్ఎంసి నుంచి రూ. 1.06కోట్లు మంజూరు చేయించిన మధుయాష్కీ గౌడ్

పనులు పరిశీలించిన కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ వద్ద తలెత్తిన డ్రైనేజీ, వరద నీటి సమస్యకు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ చొరవతో శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమమైంది. మధుయాష్కీగౌడ్ జలమండలి అధికారులు, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, ఫారెస్టు అధికారులతో మాట్లాడి డ్రైనేజీ, వరద నీటి నాలా నిర్మించాలని సూచించారు. వరద కాలువ కోసం జిహెచ్ఎంసి నుంచి రూ.1.06 కోట్ల నిధులను మంజూరు చేయించారు. సాగర్ కాంప్లెక్స్‌పై నుంచి కాలనీలకు చెందిన డ్రైనేజీ, వరద నీరు ఫారెస్ట్ నుంచి కిందకు వస్తుండడం.. ఫారెస్ట్ అధికారులు అడ్డుకట్ట వేయడంతో సాగర్ కాంప్లెక్స్‌పై కాలనీలు మునిగిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో మధుయాష్కీ విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి,జలమండలి, ఫారెస్ట్ అధికారులు కాంగ్రెస్ కార్పొరేటర్‌లతో కలిసి పరిశీలించారు. సమస్య పరిష్కారంపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీ వరద నీటి సమ స్య తీరేందుకు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌తో మాట్లాడిన మధుయాష్కీ వరద నీటి నాలా నిర్మించేందుకు రూ.1.06కోట్ల నిధులను మంజూరు చేయగా, డ్రైనేజీ కోసం 40లక్షలతో డ్రైనేజీ పనులు పైప్‌లైన్ వేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, కాలనీ వాసులు ఉన్నారు.

# రీల్




## 'కూలీ' సెప్టెంబర్ 11 నుంచి ప్రైమ్‌లో ప్రసారం

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కూలీ చిత్రం సెప్టెంబర్ 11 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది. లోకేష్ కనగరాజ్ రచించి, దర్శకత్వం వహించి, అనిరుద్ రవిచందర్ స్వర పరచిన ఈ చిత్రంలో నాగార్జున, సౌబిన్, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్, అమీర్ ఖాన్, రచిత రామ్, పూజ హెగ్డే వంటి అగ్ర తారాగణం ముఖ్యపాత్రలలో నటించారు. కూలీ సెప్టెంబరు 11 నుండి తమిళంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతుంది, ఇది తెలుగు, మలయాళం కన్నడ భాషలలోకి డబ్ చేయబడింది.




## 'ఘాటీ' ట్రైలర్‌ను ప్రశంసించిన ప్రభాస్

అనుష్క శెట్టి రోల్ లో నటిస్తున్న 'ఘాటీ' సినిమాకు బెస్ట్ విషెస్ అందించారు రెబెల్ స్టార్ ప్రభాస్. 'ఘాటీ' సినిమా ట్రైలర్ ఆకట్టుకుందని, ఇంటెన్స్ గా ఉండి ఆసక్తి కలిగించింది అని ఆయన ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ చేశారు. ఈ సినిమా టీమ్ అందరికీ మంచి సక్సెస్ రావాలని ఆయన విషెస్ తెలిపారు. ఇలాంటి పవర్ ఫుల్ రోల్ లో అనుష్కను స్క్రీన్ మీద చూసేందుకు వెయిట్ చేస్తున్నానని ప్రభాస్ తన పోస్ట్ లో పేర్కొన్నారు. అనుష్క శెట్టితో పాటు విక్రమ్ ప్రభు కీ రోల్ లో నటిస్తున్న 'ఘాటీ' చిత్రాన్ని యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఈ నెల 5న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. 'ఘాటీ' సినిమాపై మూవీ లవర్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి.

## ఉత్తర అమెరికాలో రికార్డులు బద్దలు కొట్టిన ఓజీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ' ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. ప్రీమియర్ ప్రీసేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను దాటింది, ఈ సంచలనాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కళ్యాణ్ తన అసాధారణ క్రేజ్‌తో ఎన్నో రికార్డులను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ' తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు.



## ఎంటర్ టైనర్ మూవీ 'లిటిల్ హార్ట్స్'

'90s మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ మౌళి తనుజ్, 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ 'లిటిల్ హార్ట్స్'. ఈ సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూ లో హీరో మౌళి తనుజ్ మాట్లాడారు. నేను రైటర్, డైరెక్టర్ అవుదామని ఇండస్ట్రీకి వచ్చాను. చదువుకునే రోజుల్లో ఎడిటింగ్ నేర్చుకున్నా. బీటెక్ చదువుతూనే షార్ట్ ఫిలింస్ చేసేవాణ్ని. ఆ తర్వాత సోషల్ మీడియా కంటెంట్ చేస్తూ మా షార్ట్ ఫిలింస్‌ను ప్రమోట్ చేసుకున్నాం. ఈ ప్రాసెస్‌లో స్క్రిప్ట్ మీద అవగాహన తెచ్చుకున్నాను. ఇండస్ట్రీకి వచ్చాక నటుడిగా అవకాశం వచ్చింది. అలా '90s మిడిల్ క్లాస్ బయోపిక్‌తో మీ అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా. 'లిటిల్ హార్ట్స్' కథ విన్నప్పుడే ఇది థియేట్రికల్ గా బాగుంటుందని నిర్ణయించుకున్నాం. ఈటీవీ విన్ వాళ్లు కూడా మా నిర్ణయాన్ని సపోర్ట్ చేశారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ గారు జాయిన్ కావడంతో మా మూవీకి గ్రాండ్ రిలీజ్ దొరికింది. ఆరేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా 'లిటిల్ హార్ట్స్' ఉంటుంది. ఒక్క యూత్ కోసమే చేసిన సినిమా కాదు. థియేటర్స్ లో సినిమా సక్సెస్ అవ్వాలంటే యూత్‌తో పాటు మిగతా అందరు ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఉండాలి. 'లిటిల్ హార్ట్స్'లో అలాంటి కంటెంట్ ఉంది. 'లిటిల్ హార్ట్స్' సినిమా స్క్రిప్ట్ వరకు నా ఇన్వాల్వ్ మెంట్ లేదు. శివానీ నాగరంతో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. సింజిత్ యెర్రమల్లి తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశాడు. తన మ్యూజిక్ సినిమాకు వన్ ఆఫ్ ది హైలైట్ అవుతుంది. 'లిటిల్ హార్ట్స్' హిలేరియస్ రోమ్ కామ్ మూవీ. థియేటర్స్‌లో చూడండి. నిన్న వేసిన ప్రీమియర్స్ నుంచి మంచి టాక్ వచ్చింది. ఆ టాక్ తో మా కాన్ఫిడెంట్ మరింత పెరిగింది. నా నెక్ట్స్ మూవీ స్క్రిప్ట్స్ వింటున్నా. త్వరలో అనౌన్స్ చేస్తా.


మౌళి తనుజ్

## అల్లరి నరేష్ 'ఆల్కహాల్' టీజర్ విడుదల



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న 'ఆల్కహాల్' టీజర్ విడుదలైంది. ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు తాగిన తరువాత అతని ప్రవర్తన, దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో ఆయన సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నారని చెప్పవచ్చు. దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రాహకుడిగా జిజు సన్నీ, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. రుహాని శర్మ, నిహారిక ఎన్.ఎం., సత్య, గిరీష్ కులకర్ణి, హర్షవర్ధన్, చైతన్య కృష్ణ, వెంకటేష్ కాకుమాను, కిరీటి వంటి ఆకట్టుకునే తారాగణం నటించడం ఈ చిత్ర ప్రధాన బలాలలో ఒకటని చెప్పవచ్చు. అదే విషయం టీజర్‌లో స్పష్టమైంది. ఈ చిత్రం జనవరి 1, 2026న విడుదల కానుంది.

## 'కొత్త లోక' విజయోత్సవ వేడుక

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన మలయాళ చిత్రం 'కొత్త లోక చాప్టర్ 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదల చేశారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. భారీ వసూళ్ళను రాబడుతూ మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



## తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4'లో గెస్ట్‌గా జెనీలియా

తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్ 4 ఎపిసోడ్ లో తాజాగా హాసినీగా తెలుగు ఆడియెన్స్ కు గుర్తుండిపోయిన హీరోయిన్ జెనీలియా అతిథిగా పాల్గొన్నారు. జెనీలియా అతిథిగా సందడి చేయడం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు ఒక హైలైట్ గా నిలుస్తోంది. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్ గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్ గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటలకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 ప్రసారమవుతోంది.




# గిరిజన బాలికలకు సిపిఐ అండ

### వేలాది మందితో నారాయణ్‌పూర్‌లో మహా ధర్నా, కలెక్టరేట్ ఘెరావ్



**రాయ్‌పూర్:** చత్తీస్‌గఢ్‌లో వీహెచ్‌పీబజరంగ్ దళ్ రెచ్చిపోవడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండించింది. నెల రోజుల కిందట దుర్గ్ రైల్వే స్టేషన్ వద్ద ఇద్దరు నన్స్, ముగ్గురు గిరిజన బాలికలపై దాడిని ఆక్షేపించింది. దుండగులపై నేటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడానికి నిరసిస్తూ నారాయణ్‌పూర్ లో వేలాది మందితో మహా ధర్నా, కలెక్టరేట్ ఘెరా వ్ నిర్వహించింది. అనంతరం సిపిఐ ఎంపి పి.సందోశ్ కుమార్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం గవర్నర్‌కు వినతిపత్రం అందజేసింది. తక్షణమే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని, దోషులను శిక్షించాలని కోరింది. గిరిజన బాధితులకు సిపిఐ మొదటి నుంచి అండగా నిలిచింది. వాటి పక్షానా పోరాటాలను క్రియాశీలం చేసింది. న్యా యపరంగానే కాకుండా సామాజికంగా సహాయ సహకారాలు అందిస్తోంది. బాధితుల గొంతు నొక్కేందుకు వీల్లేకుండా వారికి వెన్నుదన్నుగా నిలిచింది. ఇద్దరు నన్స్‌కు భారీగా మద్దతు లభించినప్పటికీ గిరిజన బాలికలు మాత్రం న్యాయ పోరాటంలో ఒంటరి కాగా వారికి సిపిఐ రక్షణ కవచం గా నిలిచింది. న్యాయం, సమానత్వం కోసం పో రాటం, గిరిజనులకు గౌరవం, లౌకికవాదం కోసం గళం వినిపించింది. ఈ పోరాటాలను అణచివేసే వీల్లేకుండా ప్రజలతో భుజం భుజం కలిపి సిపిఐ ఎంపి సందోశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.సాజి, జిల్లా కార్యదర్శి ఫూల్ సింగ్ కచ్లం తదితర నాయకులు పోరాటాన్ని సాగిస్తున్నారు.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

### సింగరేణి సిఎండి ఎన్.బలరామ్‌కు అందజేసిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

### చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని సిఎండి ఎన్.బలరామ్ పిలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు 'ఫైవ్ స్టార్ రేటింగ్'ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. ముంబయిలో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్‌కు 'ఫైవ్ స్టార్ రేటింగ్'ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అందజేశారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం3 ఏరియాకు చెందిన ఆర్‌జిఓసి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకు చెందిన జెకె5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్‌కె6 గని, ఆర్‌కె న్యూటెక్ గనులు ఉన్నాయి. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగ్‌ను అందుకోవటం విశేషమన్నారు. మొత్తం 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషమన్నారు. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్‌లో కూడా లభించగా ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషమన్నారు.




# విపత్తులు (మొదటి పేజీ తరువాయి)

అనుమతించింది. సెంట్రల్ ఏజెన్సీకి నోటీసు, పిటషన్ కాపీ అందించడానికి సమ్మతించింది. విచారణ సందర్భంగా మరొక కేసులో హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి ధర్మాసన ం మాట్లాడుతూ ఈ దారుణమైన పరిస్థితిని గమనించి పరిష్కర చర్యలు తీసుకోవాలని కోరింది.'దయచేసి దీనిని గమనించండి. చెక్క, దుంగలు పడిపోతున్నట్లు కనిపిస్తోంది. అక్రమంగా చెట్ల నరికివేత జరిగినట్లు కనిపిస్తోంది. పంజాబ్‌లో దృశ్యాలు గమనిస్తే మొత్తం పొలాలు, పంటలు నీటమునిగాయి.అభివృద్ధిని తగ్గించే చర్యలతో సమతుల్యం చేయాలి' అని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ అన్నారు. ఇలాంటి పరిస్థితులను అనుమతించలేమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. రెండు వారాల తర్వాత సమస్య తీవ్రతను గమనించి ఈ విషయాన్ని పోస్ట్ చేశాను అని సిజెఐ అన్నారు. 'ఆకాష్ వశిష్ఠ ద్వారా దాఖలు చేసిన పిటిషన్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడానికి గల కారణాలపై కార్యాచరణ ప్రణాళిక, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణను పిటిషనర్ కోరారు.అలాంటి విపత్తులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విపత్తు అధికారులను కలిగిఉన్నప్పటికీ ఈ విపత్తుల కారణంగా నష్టాలను నివారించే ఎలాంటి ప్రణాళికను అమలు చేయలేకపోయారు.ఈ జాప్యం వల్లే ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నాయి' అని పిటిషన్ పేర్కొంది.బాధిత ప్రజలకు ఎమర్జెన్సీ రిలీఫ్, సహాయక చర్యలు, భద్రత, ఫస్ట్ ఎయిడ్ వంటి విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు మార్గదర్శకాలు జారీచేయాలని కూడా పిటిషన్ కోరింది.

# క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5,705 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించారు. 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుండి 643 మంది మంత్రుల స్వీయ ప్రమాణ స్వీకార అఫిడవిట్లను ఎడిఆర్ పరిశీలించింది. 302 మంది మంత్రుపై (47 శాతం మంది) క్రిమినల్ కేసులు ఉన్నాయని తేలింది. వీరిలో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది. ఎడిఆర్ విశ్లేషించిన ప్రకారం.. 336 మంది బిజెపి మంత్రులలో 136 మంది (40 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించగా, 88 మంది (26 శాతం) మంది తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు 45 మంది (74 శాతం) ఉండగా, వీరు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. వీరిలో 18 మంది (30 శాతం) మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. 31 మంది డిఎంకె మంత్రులలో 27 మంది దాదాపు 87 శాతం క్రిమినల్ ఆరోపణలు, 14 మంది (45 శాతం) మంది తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్ కూడా తమ 40 మంది మంత్రులలో 13 మంది (33 శాతం) మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో 8 మంది (20 శాతం) మందిపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. పార్టీల పరంగా చూస్తే తెలుగు దేశం పార్టీకి చెందిన మంత్రులలో అత్యధికంగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. 23 మంది మంత్రులలో 22 మంది (96 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు ప్రకటించగా, వారిలో 13 మంది (57 శాతం) మందిపై తీవ్రమైన నేరాలు నమోదయ్యాయి. ఆప్‌కు చెందిన 16 మంది మంత్రుల్లో 11 మంది (69 శాతం) మంది క్రిమినల్ కేసులు, ఐదుగురు (31 శాతం) తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో 72 మంది కేంద్ర మంత్రులలో 29 మంది (40 శాతం) తమ అఫిడవిట్లలో క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బిహార్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పుదుచ్చేరి వంటి 11 రాష్ట్రాల అసెంబ్లీలలో 60 శాతం కంటే ఎక్కువ మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల మంత్రులు తమపై ఎటువంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

### మంత్రుల సగటు ఆస్తులు రూ. 37.21 కోట్లు

ఇదిలా ఉండగా, ఎడిఆర్ తన నివేదికలో మంత్రుల ఆర్థిక ఆస్తులను కూడా వెల్లడించింది. ఆ వివరాల ప్రకారం... మంత్రుల సగటు ఆస్తులు రూ. 37.21 కోట్లుగా ఉన్నాయి. మొత్తం 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు అని తెలిపింది. 30 అసెంబ్లీలలో 11 మంది మంత్రులు బిలియనీర్‌గా ఉన్నారు. కర్ణాటకలో అత్యధికంగా ఎనిమిది మంది బిలియనీర్ మంత్రులు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఆరుగురు, మహారాష్ట్రలో నలుగురు ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా తెలంగాణలలో ఇద్దరు చొప్పున ఉండగా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో ఒక్కొక్కరు బిలియనీర్ మంత్రులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మండలి మంత్రులలో ఆరుగురు (ఎనిమిది శాతం) బిలియనీర్లు అని ఎడిఆర్ నివేదిక పేర్కొంది. పార్టీల వారీగా చూస్తే, బిజెపికి అత్యధికంగా 14 మంది బిలియనీర్ మంత్రులు ఉండగా, పార్టీకి చెందిమ మంత్రుల్లో ఇది కేవలం 4 శాతం మాత్రమే. కాంగ్రెస్ రెండవ స్థానంలో ఉంది. పార్టీకి చెందిన 61 మంది మంత్రులలో 11 మంది (18 శాతం) బిలియనీర్లు కాగా, టిడిపికి చెందిన 23 మంది మంత్రులలో (26 శాతం) 6 మంది బిలియనీర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, జనసేన పార్టీ, జెడి(ఎస్), ఎన్‌సిపి, శివసేనలలో కూడా బిలియనీర్ మంత్రులు ఉన్నారు. దేశంలోని అత్యంత ధనవంతుడైన మంత్రి టిడిపికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రూ.5,705 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించారు. తరువాత స్థానంలో కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ రూ.1,413 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. టిడిపికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు రూ.931 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు. టాప్ 10లో ఉన్న ఇతర ధనవంతులైన మంత్రులలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నారాయణ పొంగూరు, నారా లోకేష్, తెలంగాణకు చెందిన గడ్డం వివేకానంద్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కర్ణాటకకు చెందిన సురేశ్ బిఎస్, మహారాష్ట్రకు చెందిన మంగళ్ ప్రభాత్ లోధా, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. కాగా, కొందరు మంత్రులు చాలా నిరాడంబరమైన సంపదను కలిగి ఉన్నారు. ఇండిజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపురకు చెందిన సుక్లా చరణ్ నోటియా కేవలం రూ. 2 లక్షల విలువైన ఆస్తులను ప్రకటించగా, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పశ్చిమ బెంగాల్ మంత్రి బిర్బా హన్సాదకు రూ. 3 లక్షల కంటే కొంచెం ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. 2020– 2025 మధ్య ఎన్నికల సమయంలో దాఖలు చేసినప్పటి నుండి అఫిడవిట్‌లలో పేర్కొన్న క్రిమినల్ కేసులను ఎడిఆర్ విశ్లేషించగా, ప్రస్తుతం ఆ స్థితి మారే అవకాశముంది.

# త్రైపాక్షిక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించారు. ఈ నిబంధనల ప్రకారం మణిపూర్‌లో శాంతి, స్థిరత్వం సాధించేందుకు సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుగొనేందుకు అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఘర్షణలకు నిలయంగా ఉన్న అతిసున్నితమైన ప్రదేశాల నుండి నిర్దేశిత మిలిటెంట్ శిబిరాలను చాలా దూరంగా తరలించేందుకు, శిబిరాలసంఖ్య తగ్గించుకునేందుకు కెఎన్ఓ, యుపిఎఫ్ గ్రూపులు అంగీకరించాయి. ఈ రెండు వర్గాల ఉమ్మడి గ్రూపూ ఇకమీదట ఈ ఒప్పందాన్ని ఎవరూ ఉల్లంఘించకుండా సన్నిహితంగా కనిపెట్టుకుని ఉంటుంది. ఉల్లంఘనలు జరిగితే చాలా కఠినంగా వ్యవహరిస్తారు. ఎస్ఓఓ ఒప్పందాన్ని పునఃపరిశీలన కూడా చేస్తారు. ఒప్పందం ప్రకారం కెఎన్ఓ, యుపిఎఫ్‌లు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోకూడదు. మరణాలు, గాయాలు తలిగేవిధంగా లేదా ఆస్తులకు నష్టం కలిగేవిధంగా లేదా కిడ్నాపులు చేయడం, దోపిడీలకు పాల్పడటం, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం వంటి పనులు చేయకూడదు. రెండు గ్రూపుల కార్యకలాపాలన్నీ రద్దయ్యేవిధంగా (సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ అగ్రిమెంట్) ఎస్ఓఓ ఒప్పందంపై కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ (కెఎన్ఓ), యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్ (యుపిఎఫ్) నాయ కులు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన క్షణం నుండీ ఏడాదిపాటు ఒప్పందం అమలులో ఉంటుంది. పునఃసమీక్షించుకోవడానికి వీలుగా ఈ ఒప్పందాన్ని రూపొందించారు. అదేవిధంగా సరుకు రవాణా, ప్రజల రాకపోకల కార్యకలాపాలు స్వేచ్ఛగా కొనసాగేందుకు వీలుగా నేషనల్ హైవే –02ను తెరిచేందుకు కుకి–జో కౌన్సిల్ (కెజెడ్‌సి) విడిగా ఒక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ప్రకారం, మణిపూర్‌లో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ప్రజల రాకపోకలన్నీ ఇకమీదట సజావుగా సాగిపోవడానికి ఈ జాతీయరహదారి–02 ఎంతగానో దోహదం చేస్తుంది. అదే విధంగా ఈ హైవేపై రాకపోకలు సజావుగా సాగేందుకు కెజెడ్‌సి భద్రతాదళాలకు సహకరిస్తుంది, సమన్వయంతో వ్యవహరిస్తుంది. కేంద్ర హోంవ్యవహారాలశాఖాధికారులు, మణిపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, కెఎన్ఓ, యుపిఎఫ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఎస్ఓఓ ఒప్పందం మొదటిసారి 2008లో జరిగింది. ఎప్పటికప్పుడు ఈ ఒప్పందాన్ని పునఃసమీక్షిస్తున్నారు. కానీ 2024 ఫిబ్రవరి తర్వాత ఈశాన్యరాష్ట్రాలలో జాతుల ఘర్షణలవల్ల ఈ ఒప్పందాన్ని సమీక్షించలేదు. కాలానుగుణంగా భారత రాజ్యాంగానికి కట్టుబడి ఎస్ఓఓ ఒప్పందాన్ని త్రైపాక్షిక సంభాషణల ద్వారా సమీక్షించుకుంటారు. కేంద్ర హోంవ్యవహారాల మంత్రిత్వశాఖాధికారులకు, కుకీ గ్రూపులకు మధ్య గడచిన కొద్దిరోజులుగా న్యూఢిల్లీలో అనేకసార్లు సమావేశాలు జరిగిన తర్వాత ఈ ముందడుగు పడింది. ఈ ఒప్పందంవల్ల మణిపూర్‌లో జరిపే శాంతి యత్నాలపై ఒక సానుకూల ప్రభావం పడుతుందని అధికారులు చెప్పారు. సమావేశంలో మణిపూర్ ప్రభుత్వంతో కుకీ–జో తెగల గ్రూపుల నాయకులు సంతకాలుచేసి అంగీకారం తెలియజేశారు. మణిపూర్‌లో యుపిఎఫ్‌కు ఏడు అను బంధ విభాగాల భాగస్వాములు, కెఎన్ఓకు 16 అనుబంధ భాగ స్వాములు ఉన్నారు. మణిపూర్‌లో శాంతి,స్థిరత్వాలను కాపాడేందుకు మిలిటెంట్ల శిబిరాలను ప్రజాప్రదేశాలకు ఆటంకం లేకుండా దూరంగా తరలిస్తారు. మిలిటెంట్లు తమ ఆయుధాలను సమీపంలో ఉన్న సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ శిబిరాలవద్ద స్వాధీనం చేయడం, ఈ శిబిరాలలో ఎలాంటి దేశవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశాలు లేవని నిర్ధారించేందుకు భద్రతా దళాల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే వారం మణిపూర్‌లో పర్యటిస్తారని వార్తలు వెలువడుతున్న తరుణంలో ఈ ఒప్పందం కుదిరింది. మైతీలు,కుకీ తెగలమధ్య 2023 మే నెలారంభం మూడో తేదీన మణిపూర్‌లో దారుణహింసాకాండకు తెరలేచింది. తమకు షెడ్యూల్డ్ తెగల ప్రతిపత్తి కావాలని మెజారిటీ మైతీ వర్గం డిమాండ్ చేయడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కుకీ తెగలవారు మే మూడో తేదీన పర్వత జిల్లాలలో గిరిజన సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత హింసాకాండ ప్రారంభమైంది. ఇక అప్పటినుండీ జరిగిన గృహదహనాలు, ప్రపంచం సిగ్గుపడేవిధంగా స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, హత్యలు, హింసాకాండ చర్యల్లో మైతీలు, కుకీ రెండు వర్గాలకూ చెందిన 290 మందికిపైగా మరణించారు. భద్రతాదళాల సిబ్బంది కూడా మృతుల్లో ఉన్నారు. ఐతే రాష్ట్రపతి పాలన తర్వాత గత కొద్ది నెలలుగా సానుకూలమైన శాంతి వాతావరణం మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతోంది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com